ఆదివారం
నవ సాహిత్యానికి వేదిక

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
6-2-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 6, పేజీలు : 12 వెల : 6.50

**232 చైనా యాప్‌లపై కేంద్రం వేటు** 5లో

**కేంద్ర ఉద్యోగులకు కరవు భత్యం పెంపు**


ఆదివారం వెలుగొండ ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, మంత్రి సురేష్ తదితరులు

# ముందుకు వెళ్తున్న వెలుగొండ ప్రాజెక్టు

## టిడిపి హయాంలో ఎక్కడిగొంగళి అక్కడే

### గత నాలుగేళ్లలో చాలా పురోగతి: వైవి

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం వెనుకబడిపోయిందని, వైకాపా ప్రభుత్వ పాలనలోనే వెలుగొండప్రాజెక్టు నిర్మాణంచాలా పురోగతి సాధించినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించుటలో భాగంగా ఆదివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిలతో కలసి పెద్దదోర్నాల మండలంలో పర్యటించి వెలుగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం ఏ విధంగా జరిగింది. మా వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లలో ప్రాజెక్టు పనులు ఏ విధంగా పురోగతి సాధించింది? ఎప్పుడు పూర్తవుతాయి? అనే అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా టీడీపీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో వెలుగొండ ప్రాజెక్టుమొదటి, రెండు సొరంగాలలో ఒక్క సొరంగాన్ని కూడా పూర్తి చేయలేకపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ నాలుగేళ్ల పాలనలో వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులలో చాలా పురోగతి సాధించామని ఘనంగా చెప్పుకుంటున్నామని ఆయన తెలిపారు. మొదటి సొరంగం పూర్తి చేసుకుని సిద్ధం చేశామన్నారు. అయితే దురదృష్టవశాత్తు ప్రపంచ వ్యాప్తంగా కరోనా మహమ్మారి దాపురించడం వలన వెలుగొండ ప్రాజెక్టు పనులు ఒకటిన్నర సంవత్సరం పూర్తిగా ఆగిపోయిన విషయం మనందరికి తెలిసిందే. తరువాత పనులు ప్రారంభించినప్పుడు ప్రస్తుతం వెలుగొండ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో మొదటి సొరంగం పనులు నిర్మాణం పూర్తి చేసుకుని ఏ నిమిషానైనా నీరు విడుదల చేయుటకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఇక రెండో టన్నెల్ పూర్తి చేసుకున్నాక మొదటి, రెండు టన్నెల్ రెండింటిని కలిపి నీటిని రిజార్వాయర్‌కు పంపించడం జరుగుతుందని రెండో టన్నెల్ ≫2

# ఆస్పత్రులు నిర్మిస్తే భూమి

**విజయవాడ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని హెల్త్ హబ్‌లో 100పడకల ఆస్పత్రులు నిర్మించే వారికి ఉచితంగా 5 ఎకరాల భూమి ఉచితంగా అందిస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అత్యాధునీక వైద్య సేవలు అందుబాటులోకి రావాలన్న ఉద్దేశంతో రాష్ట్రంలో 16 హెల్త్‌హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కనీసం రూ.100కోట్లు పెట్టుబడితో 100 పడకల మల్టీ/సూపర్ స్పెషాలిటి ఆస్పత్రిని 3 యేళ్ళలో పూర్తి చేసే విధంగా ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చే వారికి ప్రభుత్వ సహకారం ఉంటుం దన్నారు. ప్రభుత్వం తరపున మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 5 ఎకరాలు వరకు భూమిని ఉచితంగా మార్గదర్శక పద్దతిలో కేటాయిస్తామన్నారు. వైద్యఆరోగ్యరంగంపై సీఎం జగన్ అధికారుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో గ్రామీణ స్థాయిలో తీసుకుని వచ్చిన వైద్యసేవలతో పాటు అన్ని నగరాల్లో అందుబాటులోకి హెల్త్ క్లబ్బుల ఏర్పాటుకు సంబంధించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంలో సీఎం జగన్ ఇకపై ఆధునీక వైద్యం, సూపర్ స్పెషాలిటీ సేవల కోసం ఇక జిల్లా, రాష్ట్రం దాటి పోనవసరంలేదన్నారు. క్యాన్సర్, గుండె సంబంధిత చికిత్సలు, నెఫ్రాలాజీ, యురాలజీ, ఆర్థోపెడిక్ చికిత్సలతో సహా అన్ని ఇతర వ్యాధులకు సూపార్ స్పెషాలిటీ వైద్య చికిత్సలు మన రాష్ట్రంలోనే అందుబాటులోకి వస్తాయన్నారు. ఆరోగ్యశ్రీకార్డుదారులకు 50శాతం బెడ్లు కేటాయించడంద్వారా అంకాలజీ, కార్డియాలజీ, న్యూరాలాజీ వంటి ప్రత్యేక వైద్య సేవలు ఇంటి దగ్గరల్లో లభ్యమగుతాయన్నారు.. అవినీతి నిరో ధానికి తీసుకున్న చర్యలపై 14400 కాల్‌సెంటర్, కేబినెట్ సబ్‌కమిటీ నివేదిక, ఐఐఎమ్ అహ్మదాబాద్ నివేదిక, రివర్స్‌టెండరింగ్, జ్యుడీషియల్ ప్రివ్యూతదతర అంశాలపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. అవినీతికి సంబంధించిన అంశాలపై గత ఏడాది నవంబర్‌లో 14400 కాల్‌సెంటర్‌ను ప్రారంభించగా ఇప్పటివరకు 44,999 కాల్స్‌వచ్చాయని ముఖ్యమంత్రి జగన్‌కు ఏసీబీ అధికారులు వివరించారు. ఇందులో అవినీతికి సంబంధించిన అంశాలు 2000వరకు ఉండగా వీటిలో 1900లకుపైగా అంశాలను పరిష్కరించామన్నారు. 200 కాల్స్ విషయంలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. 35కాల్స్ పెండింగ్‌లో ఉన్నాయని ఏసీబీ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 1902 నెంబర్‌ను ఏసీబీతో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుండి అవినీతిపై వచ్చే ఫిర్యాదులను కూడా స్వీకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను మానిటరింగ్ చేసే వ్యవస్థ బలంగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్ అన్నారు, 1902కువచ్చే కాల్స్‌పై బలోపేతమైన అమలు విభాగం ఉండాలన్నారు. దీనికి కలెక్టర్ కార్యాలయాలను కూడా అనుసంధానం చేయాలని సూచించారు. టౌన్‌ప్లానింగ్, సబ్‌రిజిస్ట్రార్, ఎమ్మార్వో, ఎమ్‌డివో, టౌన్‌ప్లానింగ్ కార్యాలయాల్లో అవినీతి మూలాలు ఉండకూడదని, దీనిపై ఫోకస్‌గా ముందుకువెళ్ళాలని ముఖ్యమంత్రి సూచించారు. అవినీతి అంటే భయపడే స్థాయికు రావాలన్నారు. 14400 నెంబర్‌పై మరింత ప్రచారం నిర్వహించాలని, పర్మినెంట్ హోర్డింగ్స్ పెట్టాల న్నారు. రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన కేసుల్లో చర్యలు ≫2



హెల్త్‌హబ్‌లలో 100పడకల ఆస్పత్రులు నిర్మించే వారికి ఐదెకరాల భూమి ఉచితం: సిఎం జగన్

అన్ని ప్రధాన నగరాల్లో హెల్త్‌హబ్‌లు

ఆధునిక వైద్యసేవలతో ఆస్పత్రులు

అంకాలజీ, కార్డియాలజీ, న్యూరాలజీ ఆస్పత్రుల ఏర్పాటుకు సహకారం

# కేంద్రం చేతుల్లోకి జెన్‌కోలు?

**హైదరాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** దేశం లో వచ్చే కొద్ది రోజుల్లో విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో పెరుగుతుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ అంచనా వేస్తోంది. ఈ వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ దాదాపు 225 గిగావాట్లకు చేరుతుందని లెక్క కట్టింది. వేసవి రాకముందే ఈ ఏడాది జనవరి నెలలోనే విద్యుత్ వినియోగం 13శాతం వృద్ధితో 126.16 బిలియన్ యూనిట్లకు చేరింది. ఇక ఎండలు తీవ్రతరం అయితే విద్యుత్‌కు మరింత డిమాండ్ పెరిగి బొగ్గు అత్యవసరం కాబోతోంది. ఈ నేపథ్యంలో ఇందుకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తిని పెంచడం, విదేశాల నుండి 6 శాతం దిగుమతి చేసుకోవడం వంటి వాటి ప్రత్యమ్నాయ చర్యలు చేపట్టింది. దేశంలో కేవలం దిగుమతి చేసుకున్న బొగ్గుద్వారానే 17600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు కరెంటు ఉత్పత్తి చేయాలని ఇటీవల ఆదేశించింది. అనివార్య కారణాల వల్ల ఏదేని పరిస్థితుల్లో విద్యుత్ సంక్షోభం తలెత్తితే అవసరమైతే విద్యుత్ చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం చర్యలు చేపట్టాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఆ శాఖ అధికారవర్గాల ద్వారానతెలిసింది. ఈ సెక్షను అమల్లోకి తీసుకువచ్చినట్లయితే దేశంలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు (జెన్‌కోలు) నియంత్రణ మొత్తం కేంద్ర విద్యుత్ మంత్రత్వ శాఖ చేతుల్లోకి వెళుతుంది. విద్యుత్ ఉత్పత్త నుండి సరఫరా వరకూ అన్నీ కేంద్రం ఆదేశాల మేరకే జరుగుతాయి. కాగా వేసవిలో విద్యుత్ డిమాండ్ 225గిగావాట్లకు చేరుకునే వీలుండటంతో, దీన్ని దృష్టిలో ఉంచుకుని పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు బొగ్గు దిగుమతికి, బ్లెండింగ్‌కు కేంద్రం సిద్ధమైంది. కాగా 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో బొగ్గు నిల్వల్లో 24 మిలియన్ టన్నుల వరకూ లోటు ఉంటుందని అంచనా. వీటన్నింటి దృష్ట్యా దేశీయ బొగ్గుతో పాటు, దిగుమతి చేసుకున్న వాటితో సహా బొగ్గు ఆధారిత (ఐసిబి) పవర్ ప్లాంట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటికే ఈ ఏడాది విద్యుత్ సంక్షోభాన్ని నివారించే ప్రయత్నంలో భాగంగా సెప్టెంబరు నెల వరకూ దిగుమతి చేసుకున్న బొగ్గును 6 శాతం వరకూ కలపాలని దేశంలోని అన్ని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు (జెన్‌కోలు)నుమంత్రిత్వ శాఖ ఇప్పటికే ఆదేశించింది. అన్ని దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్లు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు వాటి పూర్తిసామర్థ్యంతో పనిచేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని నిర్దేశించింది. ఇందుకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో బొగ్గు మంత్రిత్వశాఖ వాణిజ్య 141 బొగ్గు బ్లాక్‌లను వేలం వేసేందుకు చర్యలు చేపట్టింది. మరోపక్క బొగ్గు ఉత్పత్తిలో 12.94 శాతం పెరుగుదల నమోదైంది. జనవరి నెలాఖరు వరకూ దేశంలోని వివిధ సంస్థల ద్వారా 89.96 మిలియన్ టన్నులకు బొగ్గు ఉత్పత్తి చేరుకుందని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది జనవరిలో కోల్ ఇండియా 11.44 శాతం వృద్ధిని నమోదు చేయగా, సింగరేణి, క్యాప్టివ్ మైన్స్ 13.93 శాతం, ఇతర సంస్థలు 22.89 శాతం వృద్ధిని నమోదు చేశాయి. దేశంలోని 37 బొగ్గు ఉత్పత్తి చేసే గనులల్లో 28 గనులు 100 శాతం కంటే ఎక్కువ ఉత్పత్తి చేశాయి. జనవరిలో ప్రారంభించిన మరో మూడు గనుల ఉత్పత్తి 80 నుండి 100 శాతం మధ్యలో బొగ్గు ఉత్పత్తి ఉంది. కాగా అదే సమయంలో బొగ్గు పంపిణీ 8.54 శాతం పెరిగి 75.47 మిలియన్ టన్నుల నుండి 81.91 మిలియన్ టన్నులకు పెరిగింది. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే బొగ్గు పంపిణీ ≫2



ఆదేశాల మేరకే ఉత్పత్తి, సరఫరా

రికార్డు స్థాయికి విద్యుత్ డిమాండ్

పూర్తి సామర్థ్యంతో బొగ్గు ఆధారిత పవర్

# రాజధాని కేసులు త్వరగా విచారించండి

## 'సుప్రీం'కు ఎపి అభ్యర్థన

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని కేసులు త్వరగా విచారణకు రావడానికి వీలుగా మెన్షనింగ్ జాబితాలో చేర్చాలని అభ్యర్థిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీం కోర్టు రిజిస్ట్రార్‌కు లేఖ రాసింది. ప్రభుత్వం తరపున అడ్వేకేట్ ఆన్ రికార్డు మహాఫూజ్ నజ్కీ ఈ లేఖ రాసారు. రాజధానిని నిర్ణయించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఏపీ హైకోర్టు గత ఏడాది మార్చి 3న ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆశ్రయించింది. హైకోర్టు తీర్పునకు అనుకూలరీతిలో పలువురు రైతులు సుప్రీం కోర్టులో పిటిషన్లు వేసారు. వీటిపై గత ఏడాది నవంబరు 28న సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. కేసును జనవరి31 వాయిదా వేసారు. అయితే కేసు విచారణరకు రాలేదు. ఈ కేసులను ఈ నెల 7న విచారిస్తారని సమాచారం వెలువడింది. ఈ నేపథ్యంలో కేసును అత్యవసరంగా విచారించాలని మహాఫూజ్ నజ్కీ సుప్రీం కోర్టు రిజిస్ట్రార్ సుప్రీం కోర్టుకు లేఖ రాసారు. సోమవారం నాటి మెన్షనిర్గ్ జాబితాలో ఈ కేసును చేర్చాలని కోరారు. లబించిన సమాచారాన్ని అనుసరించి ఈ కేసు ముందుగా వెల్లడైన 7వ తేదిన విచారణ జరిగే అవకాశం ఉంది.

# గన్‌మెన్‌ను సర్కార్‌కే గిఫ్టుగా ఇచ్చేశా..

## నా గొంతు ఇంకా పెరుగుతుంది: కోటంరెడ్డి

**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని, ఈ పరిస్థితుల్లో అదనపు భద్రత కల్పించాల్సింది పోయి ఉన్న గన్‌మెన్‌లను తొలగిస్తారా అని వైకాపా తిరుగుబాటు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తీవ్రంగా ప్రశ్నించారు. ఎవరి ఆదేశాలతో ఈ పని చేశారోకానీ ప్రభుత్వ పెద్దలు చెప్పనిదే ఇలా జరగదని, మిగిలిన ఇద్దరు గన్‌మెన్‌లనూ మీకే గిఫ్టుగా ఇచ్చేస్తున్నాను మీరే తీసుకోవాలని ≫2





పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు

# ముషార్రఫ్ కన్నుమూత

## దుబాయిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస

**దుబాయి, ఫిబ్రవరి 5:** పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్‌ముషారఫ్(79) కన్నుమూసారు. దుబాయ్‌లోని అమెరికన్ ఆసుపత్రిలోచికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గడచిన కొంతకాలంగా అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నారు. ముషారఫ్ మృతితో పాకిస్థాన్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతికి పలువురు సంతాపాలు ప్రకటించారు. ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతినివ్యక్తంచేసారు. 1943 ఆగస్టు 11వతేదీ ముషారఫ్ దేశ విభజనకు ముందు ఢిల్లీలోనే పుట్టారు. దేశ విభజన తర్వాత ముషారఫ్ కుటుంబం పాకిస్తాన్‌కు వెళ్లిపోయి అక్కడ స్థిరపడింది. 2001 నుంచి 2008 వరకూ పాకిస్తాన్ అధ్యక్షుడిగా ముషారఫ్ పనిచేసారు. సైన్యంలో చేరిన ముషారఫ్ అక్కడ అంచలంచెలుగా ఎదిగి పాక్ సైనికదళాల ప్రధాన అధిపతిగా పనిచేసారు. 1999లో ఆర్మీచీఫ్‌గా ఉన్న సమయంలో అప్పటి ≫2

# అప్పర్ భద్రతో సీమకు నష్టం

కేంద్రం తీరు ఆక్షేపణీయం

ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు


ఆదివారం సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కాలువ శ్రీనివాసులు

**అనంతపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త బ్యూరో:** ఎటువంటి అనుమతులు లేకుండా కర్ణాటక చేపట్టిన అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా, గుర్తింపు నిచ్చి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించడం అక్షేపణీయమని, ఇది రాయలసీమ ప్రాంతానికి తీరని నష్టం చేకూర్చడమేనని వక్తలు పేర్కొన్నారు. తక్ష ణం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఐక్య పోరాటానికి సన్న ద్ధమవ్వాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. 'అప్పర్ భద్ర నిర్మాణం, జిల్లా నీటి వనరులకు ప్రమాదం' అన్న అంశంపై ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక ప్రెస్ క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వైసిపి, బిజెపిమినహా టిడిపి, సిపిఎం, సిపిఐ, సిపిఎంఎల్, న్యూడెమోక్రసి, కాంగ్రెస్‌పార్టీల నాయకులతోపాటు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ, అప్పర్‌భద్ర ప్రాజెక్టు వలన రాయలసీమ జిల్లాలకు తీరని నష్టం చేకూరుతుందన్నారు. ఈ ప్రాజెక్టుకు అనుమతిలివ్వడానికి బచావత్ ట్రిబ్యూనల్ ఆనాడే వ్యతిరేకించిందని గుర్తు చేశారు. నదీ జలాల మల్లింపు ద్వారా వచ్చే మిగులు పేరుతో ఇప్పుడు బ్రిజెష్‌కుమార్ ట్రిబ్యూనల్ ముందు పెట్టినా ఇంకా అది న్యాయస్థానంలోనే ఉందన్నారు. అక్కడ అడిగింది కూడా 9 టిఎంసి లేనని, అయితే కర్ణాటకలో చేపడుతున్న ప్రాజెక్టు వలన సుమారు 40 టిఎంసిల వరకు ఎగువ భాగంలోనే నీటిని తోడేసుకునే అవకాశముందన్నారు. దీని వలన తుంగభద్ర డ్యామ్‌కు నీరు చేరడంలో ఆలస్యమయ్యే వకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. దీని వలన హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సికి వచ్చే నీటి వాటాల్లో కోతలు పడనున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దీని వలన రాయలసీమ ప్రాంతానికి తీరని నష్టం చేకూరే అవకాశాలున్నాయన్నారు. కావున ఈ ప్రాంతానికి చెందిన అందరు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగాపోరాడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. సిపిఎంజిల్లా కార్యదర్శి వి.రాం భూపాల్ మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా కర్ణాటకలో జరగబోయే ≫2

# నిజామాబాద్‌లో భూ ప్రకంపనలు 2లో


ఆదివారం యువతతో ఇష్టాగోష్టిలో మాట్లాడుతున్న నారా లోకేష్

# పేదరికంలేని రాష్ట్రం టిడిపి లక్ష్యం

## జగన్ హయాంలోనే యువత ఆత్మహత్యలు: పాదయాత్రలో లోకేష్

**తవణంపల్లె, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** సీఎం జగన్ హయాంలో నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్ర 10వ రోజు చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలం నుండి ప్రారంభమై ఉత్తర బ్రాహ్మణపల్లె, దిగువ మారేడుపల్లె, ఎగువ మారేడుపల్లె, ద్వాంకాపురం, పుణ్యసముద్రం, కాణిపాకం, అగరంపల్లె, ఐరాల క్రాస్, పైపల్లె, కె.పట్నం మీదుగా తెల్లగుండ్లపల్లె వరకు సాగింది. ఈసందర్భంగా ఐరాల క్రాస్‌లోని సీడీఎం కళ్యాణమండపంలో యువతతో ముఖాముఃి కార్యక్రమం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో జిల్లాకు ఎన్నో పరిశ్రమలు వచ్చాయని, అయితే జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఈకంపెనీలన్నీ ఇతర రాష్ట్రాలకు వెళ్ళితోతున్నాయని తెలిపారు. దీనితో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక వందలాది మంది ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని తెలిపారు. రాష్ట్రంలో పరిపాలన ఒక్కచోట వుండాలని, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్నదే తమ పార్టీ లక్ష్యమని నారా లోకేష్ తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే టీడీపా ధ్యేయమన్నారు. అలాగే పేదరికం లేని అంధ్ర రాష్ట్రం టీడీపీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రస్తుతం వున్న ≫2



ఆదివారం హైదరాబాద్‌లో విశ్వనాథ్ కుటుంబసభ్యులను పరామర్శించిన చంద్రబాబు

# పేదరికంలేని రాష్ట్రం టిడిపి లక్ష్యం

≫ నీరింగ్ సిలబస్ మార్పులు చేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈమేరకు ఇంజనీరింగ్ సిలబస్‌లో మారు ్పలు తీసుకు వచ్చేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కెజీ నుండి పీజీ వరకు సిలబస్‌లో మార్పులు తీసుకువస్తామని హామీ తెలిపారు. తద్వారా రాష్ట్రంలోకి అంతర్జాతీయస్థాయి కంపెనీలు వచ్చే అవకాశాలు వుంటాయని,అలాగే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. దీనితో పాటు రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం వుందని తెలిపారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈమేరకు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలనను ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నారా లోకేష్ చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉదో ్యగ అవకాశాలు కల్పించడానికి భారీ పరిశ్రమలతో పాటు చిన్న మధ్య తరహా పరిశ్రమలను తీసుకువచ్చేం దుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో హంద్రీ-నీవా, పోలవరం ప్రారంభించింది తామే, పూర్తి చేసేది కూడా తామేనని అన్నారు. చంద్రబాబు సీఎంగా వున్న హయాంలో ఆంధ్రప్రదేశ్ జీబ్ క్యాపిటల్‌గా వుండేదని, జగన్ ప్రభుత్వ హయాంలో డ్రగ్ క్యాపిటల్‌గా మారిందని ఎద్దేవా చేశారు. ఇదీ చంద్రబాబుకు, జగన్‌కు వున్న తేడా అని తెలిపారు. అలాగే జగన్ యువతను అడుగడుగునా మోసం చేశారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 2.30 ఉద్యోగాల భర్తీ చేస్తామని ఒక్కపోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు. ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తామని, జాబ్లఉ లేని క్యాలెండర్‌లను విడుదల చేశారని ఎద్దేవా చేశారు. అలాగే రాష్ట్రంలో 6,500 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ త చేస్తామని చెప్ప ్ప ఇంత వరకు ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు. అలాగే స్వయం ఉపాధి కోసం ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదన్నారు. చంద్రబాబు సీఎంగా రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువస్తే జగన్ సీఎంగా నకిలీ మద్యం బ్రాండ్లను తీసుకువచ్చారని విమర్శించారు. సైకో పాలన పోవాలంటే సైకిల్ పాలన రావాలని, రాష్ట్రంలో యువతకు జాబ్‌లు రావాలంటే బాబు రావాలని నారా లోకేష్ అన్నారు. ఈసందర్భంగా యువత మాట్లాడుతూ జగన్ హయాంలో రాష్ట్రం నుండి వెళ్ళిపోయిన కంపెనీలను టీడీపీ అధికారం లోకి వచ్చిన వెంటనే వెనక్కు తీసుకురావాలని కోరారు. అలాగే ప్రభుత్వం పిల్లలకు ప్రాథమిక విద్య అందుబాటులో లేకుండా పోయిందని దీనిపై తగు చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే ప్రస్తుతం విద్యార్థినిలు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పలువురు లోకేష్ దృష్టికి తీసుకువ చ్చారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి అమర్‌నాథరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, నియోజకవర్గ పరిధిలోని నాయకులు, యువత పాల్గొన్నారు.

# కేంద్రం చేతుల్లోకి జెన్‌కోలు?

≫ 8.01 శాతం పెరిగి 67.72 మిలియన్ టన్నులకు పెరిగింది. కాగా బొగ్గుఆధారిత విద్యుత్ ఉత్పత్తి గత నెలలో 17.79 శాతం వృద్ధిని సాధించింది. గత ఏడాది జనవరిలో ఉత్పత్తి చేయబడిన విద్యుత్ కంటే ఈ ఏడాది జనవరిలో మొత్తంవిద్యుత్ ఉత్పత్తి 18.33 శాతం ఎక్కువగా ఉంది. అదే విధంగా మొత్తం విద్యుత్ ఉత్పత్తి గత ఏడాది డిసెంబరు నెలలో 128 మిలియన్ యూనిట్ల నుండి ఈ ఏడాది జనవరి నెలాఖరు వరకు 8.56 శాతం వృద్ధిని నమోదు చేసింది.

# ఆస్పత్రులు నిర్మిస్తే భూమి

≫ తీసుకోవడానికి సంవత్సరాల కాలం పట్ట కూడదన్నారు. అవినీతికి పాల్పడుతూ, లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ కేసుల్లో కూడా దిశ చట్టం మాదిరిగానే నిర్ధిష్ట సమయంలో చర్యలు తీసుకునేలా ఉండాన్నారు. కొన్ని అవినీతి కేసుల విచారణ 25 ఏళ్ళుగా కొనసాగుతుందంటే అవినీతి నిరోధకత విషయంలో సీరియస్‌గా లేమనే సంకేతాలు ప్రజల్లోకి వెడుతున్నాయన్నారు. రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన తర్వాత వెంటనే చర్యలు తీసుకునేలా విధానాలు ఉండాలన్నారు. దీనికోసం అసెంబ్లీలో చట్టం తీసుకువచ్చేలా బిల్లును రూపొందించాలని ముఖ్య మంత్రి జగన్ ఆదేశించారు. పైస్థాయిలో ఉన్న 50% అవినీతిని నిర్మూలించామన్నారు. మిగిలిన 50% అవినీతిని కూడా నిర్మూలిం చాలన్నారు. విద్యవ్యవస్థలో విద్యార్థుల గోరుముద్ద, కంటి వెలుగు, చిరునవ్వు కార్యక్రమాలను వారి క్షేమం కోసం ఏర్పాటు చేసామన్నారు. .ఆరోగ్య శ్రీ కార్యక్ర మంలోకి క్యాన్సర్ వ్యాధిని తీసుకుని వచ్చి పరిమితి లేకుండా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. మూత్రపిండాల వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేకాస్పత్రిని ఉత్తరాంధ్రలో తీసుకుని వచ్చామన్నారు.ప్రతి జిల్లా. పార్లమెంటు కేంద్రంలో వైద్యకళాశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.గీత,నేత,మత ్యకార్మికుల కోసం అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు.వాహన మిత్ర తదితర పథకాలను అందుబాటులోకి తెచ్చామన్నారు.బలహీన వర్గాల కోసం చెదోడు కార్యక్రమాన్ని తీసుకుని వచ్చామన్నారు.ప్రజల మధ్యకు వెళ్ళి,వారి సమస్యలను నేరుగా గమనిం చినందు వలనే అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశలో ప్రభుత్వం ద్వారా సంక్షేమ కార్య కలపాలు అమలులోకి వచ్చాయన్నారు.64లక్షల మందికి ఇంటిదగ్గరే పెన్షన్‌లు అందించగలుగు తున్నా మన్నారు.పార్టీ కార్యకర్తలు ప్రజల్లోనే ఉండి గమనిస్తే వారి సమస్యలు అనేకంగా గుర్తించగలుగు తామన్నారు.వాటిని పరిష్కరించడానికి వీలు కుదురుతుందన్నారు.గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వం ఇంటిముంగిటే పాలనను తీసుకుని వచ్చిందన్నారు.రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులకు అపార సేవలు,విలేజ్ క్లినిక్కుల ద్వారా గ్రామాల్లో వైద్యసేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు.ప్రభుత్వం గ్రామీణ వాతావం ణంలో ప్రశాంతత,సంఘటితను ఆశిస్తుందన్నారు. ప్రభుత్వం గుండెల నిండా జనం అజెండాగా పనిచేస్తుందన్నారు. గోరుముద్దలో గుడ్లుతో పాటు వారానికి నాలుగుసార్లు రాగి మాల్ట్ ఇవ్వాలన్నారు., జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా అందజేయాలి. కాబట్టి హాస్టళ్ళలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. పిల్లలకు ఏమి కావాలిఏమి ఇస్తే బాగుంటుంది వారికి ఏవిధంగా మంచి పౌష్టికాహారం ఇవ్వాలి? అనేదానిపై ఆలోచన చేయాలన్నారు. దీనిపై మనం ఏది చెప్పినా తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. వీటన్నింటిపై పక్కాగా ప్రణాళిక రూపొందించి వీలైనంత త్వరగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలి..ప్రభుత్వ కార్యాలయా ల్లో అవినీతి కారణంగా అలసత్వం,రెడ్‌టెపిజం పెరిగితే తీవ్రస్థాయిలో చర్యలుంటాయన్నారు.ఒక నిర్దిష్ట కాల వ్యవధిలో అవినీతి కేసులను పరి ష్కరించాలన్నారు. ఇందుకు దిశ వంటి చట్టాన్ని అమలులోకి తీసుకుని రావాల్సివుందన్నారు.

# ముందుకు వెళ్తున్న వెలుగొండ ప్రాజెక్టు

≫ పనులకు సంబంధించి కూడా చర్చించడం జరిగిందని వివరించారు. రెండో టన్నెల్ కేవలం 2.6 కిలోమీటర్ల తవ్వకం మాత్రమే మిగిలి ఉందని, ఈ పనులు కూడా రాబోయే నాలుగైదు నెలలో పూర్తి చేస్తామని ఇంజనీరింగ అధికారులు తెలిపారని దీంతో మేము కూడా దృఢ సంకల్పంతో ఉన్నామని తెలిపారు. నీళ్లు విడుల చేస్తే ఏ పనులు చేయడం కుదరదని, హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం మిగులు మిగతా పనులు జూన్, జూలైలో పూర్తి చేసుకుంటాయని తెలిపారు. దీంతో రెండో టన్నెల్ పూర్తయినా కాకపోయినా మొదటి సొరంగం ద్వారా నీరు విడుదల చేస్తామని, రెండో సొరంగం నిర్మాణం కూడా ఈ ఏడాది సెప్టెంబరు అక్టోబరు నాటికి పూర్తి చేసుకుంటాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న పుడు ఇచ్చిన హామీల మేరకు అధికారంలోకి వచ్చాక వెలుగొండ ప్రాజెక్టుకు సమృద్ధిగా నిధులు ఇవ్వడం జరి గిందని, దురదృష్టవశాత్తు కరోనా ప్రభావం వలన రెండు సంవత్సరాలు ప్రాజెక్టు నిర్మాణ పనులకు ఆటంకం కలిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ ఏడాది ప్రాజెక్టు పనులు పూర్తి రైతులకు సాగునీరు తాగు నీరు అందించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే ఆర్అండ్ఆర్ ప్యాకేజీ విషయంలోను, నిర్వా సితులకు కూడా న్యాయం చేసే దానికి కట్టుబడి ఉన్నామని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి వివరించారు.

# తెలంగాణలో నేటి నుంచి 'హాత్ సే హాత్'
## జోడో యాత్రకు రేవంత్ సిద్ధం



ఆదివారం రాష్ట్రపతిభవన్‌లోని అమృత్ ఉద్యాన్‌ను సందర్శించిన సిజెఐ చంద్రచూడ్, న్యాయమూర్తులు

# అప్పర్ భద్రతో సీమకు నష్టం

≫ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అప్పర్ భద్రకు జాతీయ హోదాను కల్పించడమేకాకుండా రూ.5300 కోట్లు నిధులు కేటాయించిం దన్నారు. రాష్ట్ర విభజన హామీల్లో ఒకటిగా ఉన్న పోలవరం ప్రాజెక్టుకు మాత్రం 2011 నాటి ధరలతోనే నిధులు కేటాయిస్తామని చెబుతూ, కర్ణాటకలో అప్పర్ భద్రకు మాత్రం కొత్త ధరలకు అనుగుణంగా నిధులు కేటాయించడం ఆ పార్టీ ద్వంద వైఖరికి అద్దం పడుతోందని విమర్శిం చారు. పక్క రాష్ట్రాల అభ్యంతరాలను సైతం పట్టించుకోకుండా ఈ ప్రాజెక్టు నిధులు కేటా యించడం అన్యాయమన్నారు. దీనికి వ్యతిరే కంగా ప్రజా ఉద్యమాన్ని రూపొందించాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ, రాయలసీమ ప్రాంతానికి నష్టం చేకూర్చు విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరు ఉందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమా లను చేపట్టాల్సి ఉందన్నారు. రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్రంలోని బిజెపి సర్కార్ కర్ణాటకలో అనుమతుల్లేని ప్రాజెక్టుకు నిధులు కేటాయించిందని, సిపిఐ, ఎంఎల్, న్యూ డెమోక్రసి నాయకులు ఇండ్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. మనావహక్కుల వేదిక నాయకులు ఎస్.ఎం.బాషా మాట్లాడుతూ, ఎటువంటి అనుమతుల్లేకుండా అక్రమ ప్రాజక్టుకు నిధులుకేటాయించి జాతీయ హోదాను కేటాయిం చడం ఇది అప్రజాస్వామికమైన చర్య అన్నారు. ఇది కేవలం రాయలసీమ ప్రాంతానికి జరిగిన అన్యాయంగానే చూడలేమని, ఇది ప్రజా స్వామిక విలువలకు విరుద్ధమైన దుర్మార్గమైన చర్య అని ఖండించారు. జలసాధనసమితి నాయకులు గంగిరెడ్డి మాట్లాడుతూ, ఈ సమస్యపై ప్రజా ప్రతినిధులపై తీవ్రఒత్తిడి తీసుకురవాల్సిన అవసరముం దన్నారు. క్షేత్రస్థాయి నుండి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి పెద్ద పోరాటాన్ని రూపొందించడం ద్వారానే ఈ ప్రాతానికి జరిగే అన్యాయాన్ని ఆప గలమని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాదా గాంధీ, ఎపి రైతు సంఘం (సిపిఐ) జిల్లా కార్యదర్శి చెన్నప్ప, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, అనంత హక్కుల వేదిక నాయకులు రసూల్, ఐద్వా రాష్ట్ర నాయకులు సావిత్రి, డివైఎఫ్ఐ నాయకులు నరసింహారెడ్డి, సిఐటియు నాయకులు రామాంజినేయులు, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గన్‌మెన్‌ను సర్కార్‌కే గిఫ్ట్‌గా ఇచ్చేశా..

≫ ఆదివారం ఉదయం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను మానసికంగా హింసించేదుకే గన్‌మెన్‌లను తొలగించారని కోటంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నాకు ప్రభుత్వం 2 + 2 గన్‌మెన్‌లను ఇచ్చింది. శనివారం ఇద్దరిని వాపసు తీసుకోవాలని ఆదేశించారు. నాకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నాకు అదనపు భద్రత కల్పించాలి. రక్షణ ఇవ్వాల్సింది పోయి ఉన్న వాళ్లను తొలగిస్తారా?.. ఇకపై ఎక్కడైనా ఒంటరిగా తిరుగుతా... ఏం భయపడను.. గన్‌మెన్‌లు చాలా బాధతో వెనక్కు వెళ్లారు. వారికి అండగా ఉ ంటూ మానసికంగా బలహీనపడను. రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళ్తా, నా గొంతు ఇంకా పెరుగు తుందన్నారు. తగ్గేదేలే నా భద్రత పర్యవేక్షించే పోలీసులు అబద్దాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఎంపీ రఘురామకృష్ణరాజు కంటే పదింతల వేధింపులు నాకుంటాయి. నా ఖర్మ ఎలా ఉంటే అలాగే జరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

# నిజామాబాద్‌లో భూ ప్రకంపనలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** నిజామాబాద్‌లో భూ ప్రకంపనలు ప్రజలను బెంబేలెత్తించాయి. నిజామాబాద్ పరిసర ప్రాంతాల. భూమి కదలడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 3.1గా నమోదైంది. నిజామాబాద్‌కు 120 కిలోమీటర్ల దూరంలో, 5 కిలోమీటర్ల లోతులో మహారాష్ట్రలోని నాందేడ్‌కు సమీపంలో భూకంపం కేంద్రీకృతమైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ అధికారులు గుర్తించారు. ఆదివారం ఉదయం 8.12 గంటల ప్రాంతంలో భూకంపం వచ్చినట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. అయితే ఆదివారం సంభవించిన భూ ప్రకంపనలతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఇళ్ల నుండి బయటకు వచ్చి పరుగులు తీశారు. ఈ భూకంపనం వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగ లేదని అధికారులు ప్రకటించారు. స్వల్పంగానే భూమి కంపించడంతో ప్రమాదం తప్పిందని అంటున్నారు. ఎటువంటి నష్టాలు జరుగకపోవడంతో అటు స్థానికులు, ఇటు అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. కాగా నిజామాబాద్ పరిసర ప్రాంతాల్లో భూకంపం సంభవించడం ఇది తొలిసారికాదు.గతంలోనూ అనేకమార్లు భూమి కనిపించింది. అలాగే గత ఏడాది డిసెంబరు 6వ తేదీన జహీరాబాద్ మండలం బిలాపూర్‌లో భూమి కంపించింది. ఇక 2021 అక్టోబరు 21వ తేదీన మంచిర్యాల,కరీంనగర్,రామగుండంలో భూప్రకంపనలు సంభవించగా, రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 4.0 డిగ్రీలుగా నమోదైంది. అంతేకాకుండా గతఏడాది అక్టోబరు15వతేదీన ఆదిలాబాద్ జిల్లాలో, 2021నవంబరు నెల 1వ తేదీన ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో భూమి కంపించింది.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:05/02/23

| DAY - SINGAM SERIES Dr No:172 | DAY - KUIL SERIES Dr No:172 |
| --- | --- |
| 1st Prize Rs.100000/- 534253 | 1st Prize Rs.100000/- 692587 |
| 2nd Prize Rs.7000/- 33576 | 2nd Prize Rs.7000/- 84807 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16348 18766 32057 33529 40458 | 38714 46472 48330 48729 54506 |
| 55491 58660 70422 78926 98696 | 69247 69872 80686 90485 97640 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3310 4490 4610 5945 6680 6962 7225 | 0131 3182 3497 5744 7622 7662 7734 |
| 8044 8553 9705 | 7945 8339 9126 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0725 1301 4042 6683 7007 7272 7469 | 0390 1023 2586 3107 4797 5835 6165 |
| 7485 8128 8867 | 7247 7586 8883 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0309 1921 3557 5250 6554 8018 9075 | 0000 1605 3541 4597 5874 7506 9114 |
| 0324 2012 3881 5327 6593 8040 9085 | 0138 1609 3655 4703 5952 7597 9248 |
| 0348 2098 3890 5406 6607 8367 9099 | 0165 1774 3727 4825 6002 7825 9267 |
| 0388 2109 3892 5505 6648 8508 9104 | 0315 1889 3904 4890 6078 7864 9286 |
| 0667 2198 3953 5567 6742 8521 9265 | 0440 1966 3919 4926 6130 7871 9452 |
| 0810 2236 3983 5613 6818 8604 9487 | 0676 2047 4137 4956 6436 7927 9669 |
| 1037 2462 4169 5805 6864 8628 9594 | 1016 2175 4139 5016 6512 8022 9799 |
| 1054 2641 4233 5826 6889 8630 9620 | 1148 2184 4148 5134 6708 8055 9864 |
| 1218 2723 4592 5848 6950 8702 9651 | 1182 2248 4342 5205 6761 8063 9904 |
| 1326 2757 4606 6032 6975 8843 9730 | 1209 2809 4373 5276 6823 8207 9998 |
| 1370 2858 4650 6084 7089 8879 | 1341 2847 4444 5427 6884 8281 |
| 1400 2912 4760 6144 7314 9016 | 1398 3265 4445 5507 6944 8443 |
| 1422 3102 4839 6194 7429 9027 | 1499 3316 4522 5609 7116 8447 |
| 1448 3388 5107 6233 7740 9045 | 1529 3327 4539 5666 7128 8756 |
| 1627 3496 5147 6451 7784 9058 | 1576 3416 4556 5798 7464 8893 |

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:05/02/23

| DAY - ROSA SERIES Dr No:172 | DAY - DEAR SERIES Dr No:172 |
| --- | --- |
| 1st Prize Rs.100000/- 952746 | 1st Prize Rs.100000/- 384269 |
| 2nd Prize Rs.7000/- 50467 | 2nd Prize Rs.7000/- 90670 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02308 42055 45584 49132 57153 | 01512 10050 16738 18656 27864 |
| 71588 73283 77341 86435 98403 | 32104 34505 49202 66298 79723 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0483 1213 1416 2089 3920 5122 5559 | 1430 2229 3505 4210 5202 7771 7995 |
| 6019 8267 8774 | 8094 8603 8916 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0244 1827 3629 3969 5086 7841 7872 | 1827 2457 2902 6099 7160 7431 7492 |
| 7951 8363 9474 | 8971 9686 9750 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0010 2202 3576 4822 6024 7348 8868 | 0016 1632 3155 4849 6297 7823 9114 |
| 0262 2322 3630 4953 6238 7393 8926 | 0017 1657 3230 4905 6321 7862 9243 |
| 0283 2402 3682 4970 6282 7423 9300 | 0167 1731 3502 4970 6450 7867 9299 |
| 0340 2488 3793 5012 6345 7564 9487 | 0239 1743 3643 4981 6583 7896 9304 |
| 0498 2543 3829 5080 6503 7774 9627 | 0256 1989 3680 4989 6727 7920 9512 |
| 0499 2749 3860 5123 6567 7936 9735 | 0306 2139 3838 5013 6895 7942 9735 |
| 0527 2751 3922 5234 6633 8072 9834 | 0318 2217 4114 5195 7012 7983 9856 |
| 0601 2882 3939 5369 6670 8085 9856 | 0320 2316 4387 5306 7232 8137 9905 |
| 0931 3121 4115 5419 6671 8160 9866 | 0377 2340 4397 5467 7299 8517 9966 |
| 0942 3153 4276 5472 6887 8206 9905 | 0533 2366 4489 5705 7507 8664 9995 |
| 1038 3182 4356 5505 7059 8373 | 0804 2418 4587 5813 7682 8691 |
| 1709 3242 4371 5578 7119 8375 | 0815 2588 4651 6026 7706 8711 |
| 1851 3394 4565 5696 7195 8377 | 1243 2692 4783 6173 7777 8851 |
| 1904 3404 4669 5832 7212 8454 | 1250 2745 4809 6194 7797 9025 |
| 2008 3535 4809 5953 7305 8754 | 1619 3147 4829 6251 7815 9079 |

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:05/02/23

| DAY - THANGAM SERIES Dr No:172 | DAY - VAIRAM SERIES Dr No:31 |
| --- | --- |
| 1st Prize Rs.100000/- 479125 | 1st Prize Rs.50000/- 217354 |
| 2nd Prize Rs.7000/- 61126 | 2nd Prize Rs.7000/- 33701 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00031 00429 02867 30211 49849 | 18280 25598 41538 42339 42505 |
| 54692 80387 92093 95620 99365 | 43131 49754 68826 71953 93471 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1626 2510 3162 3715 3903 4037 4458 | 0006 0239 2079 2289 3018 3192 4157 |
| 5307 6022 9267 | 4630 7428 9380 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0616 1072 1768 1825 3212 3378 3536 | 1016 1404 1667 2877 3688 4112 4616 |
| 4103 6329 9033 | 4837 8988 8992 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0290 1940 3553 5790 6671 7467 9131 | 0181 1336 3674 4891 5975 7526 8547 |
| 0304 1958 3609 5913 6707 7598 9224 | 0327 1429 3760 5104 5979 7712 8651 |
| 0331 1962 4021 5958 6782 7843 9334 | 0415 1481 3776 5110 5989 7794 8666 |
| 0343 2112 4146 5966 6810 7979 9504 | 0657 1635 3829 5128 6013 7824 8848 |
| 0405 2130 4718 6006 6825 7988 9584 | 0746 1780 3925 5148 6257 7835 8996 |
| 0610 2216 4724 6088 6848 7995 9664 | 0845 1974 4222 5184 6505 7911 9531 |
| 0909 2751 5028 6158 6866 8033 9683 | 0915 1998 4284 5370 7053 7988 9596 |
| 0916 2789 5034 6184 6891 8234 9716 | 0953 2676 4302 5475 7058 8001 9650 |
| 0996 3002 5145 6187 7007 8398 9798 | 1054 2950 4375 5542 7236 8091 9658 |
| 1066 3105 5177 6250 7010 8504 9982 | 1104 2998 4448 5564 7239 8190 9957 |
| 1122 3279 5323 6343 7030 8524 | 1190 3005 4472 5657 7300 8251 |
| 1250 3399 5500 6506 7058 8787 | 1205 3206 4676 5668 7321 8358 |
| 1507 3424 5673 6511 7320 8886 | 1235 3491 4681 5696 7344 8367 |
| 1612 3449 5680 6525 7439 9054 | 1267 3548 4754 5735 7427 8414 |
| 1837 3480 5693 6669 7449 9075 | 1315 3584 4794 5920 7493 8483 |

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:05/02/23

| DAY - NALLANERAM SERIES Dr No:172 | DAY - MANI SERIES Dr No:31 |
| --- | --- |
| 1st Prize Rs.50000/- 715368 | 1st Prize Rs.50000/- 751283 |
| 2nd Prize Rs.7000/- 77027 | 2nd Prize Rs.7000/- 36245 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15468 18848 38364 39806 51888 | 06391 14027 15325 17374 23072 |
| 62627 70531 72922 75622 79502 | 29350 30842 85368 92414 99617 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1168 1381 2300 3644 4808 4980 7955 | 0687 0723 2719 4573 5542 6528 7149 |
| 8871 9591 9751 | 8823 9143 9954 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1960 2010 3069 3673 4412 5821 6819 | 1105 3094 3137 3566 6188 6417 6809 |
| 7002 7820 7845 | 7967 9512 9997 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0343 1822 3567 4876 6946 8134 9249 | 0003 2203 3577 5389 6372 8131 9221 |
| 0344 1929 3690 4996 7241 8219 9313 | 0013 2307 3612 5393 6415 8251 9240 |
| 0474 1992 3738 5053 7264 8336 9322 | 0211 2416 3991 5543 6639 8277 9390 |
| 0584 2086 3849 5141 7267 8556 9456 | 0271 2462 4026 5646 6682 8287 9411 |
| 0706 2146 3923 5201 7392 8854 9461 | 0565 2551 4045 5647 6753 8347 9578 |
| 0907 2179 4059 5207 7396 8918 9511 | 0667 2633 4051 5677 6873 8435 9686 |
| 1018 2184 4076 5232 7465 8942 9541 | 0693 2659 4179 5681 6965 8467 9912 |
| 1280 2234 4122 5309 7499 9013 9603 | 0744 2692 4191 5694 7142 8511 9918 |
| 1295 2268 4221 5805 7660 9045 9716 | 0837 2704 4231 5793 7459 8602 9963 |
| 1332 2624 4296 5900 7871 9065 9743 | 1233 2798 4241 5800 7475 8653 9976 |
| 1449 2741 4478 6081 7904 9079 | 1423 3010 4367 5835 7611 8668 |
| 1470 3133 4490 6465 7987 9096 | 1455 3124 4383 5889 7637 8685 |
| 1554 3146 4527 6555 7989 9167 | 1718 3467 5090 5951 7872 8747 |
| 1589 3298 4558 6618 8029 9218 | 1781 3474 5183 6026 7945 8755 |
| 1821 3478 4614 6919 8031 9225 | 2137 3561 5327 6199 7969 8890 |

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:05/02/23

| DAY - KUMARAN SERIES Dr No:172 | DAY - VISHNU SERIES Dr No:172 |
| --- | --- |
| 1st Prize Rs.50000/- 132323 | 1st Prize Rs.50000/- 546347 |
| 2nd Prize Rs.7000/- 66731 | 2nd Prize Rs.7000/- 63738 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14120 18525 18904 26831 28937 | 18148 23024 27314 27822 30572 |
| 32925 36567 37154 75164 79942 | 32157 33339 35945 38162 70262 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0710 2815 3418 4757 4854 6524 6754 | 0585 2318 2461 2950 4669 4888 5055 |
| 7101 9036 9714 | 7221 7248 9819 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2274 2986 4053 4879 5127 5273 9131 | 0693 3460 3603 3980 4826 4981 5841 |
| 9373 9724 9896 | 8536 8612 8978 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0158 2288 3689 4974 6621 7876 9261 | 0302 2203 4037 5404 6916 7969 9155 |
| 0447 2434 4024 4979 6657 7941 9357 | 0414 2228 4202 5405 6990 8187 9193 |
| 0837 2548 4199 5160 6675 7960 9445 | 0764 2283 4204 5658 7049 8230 9329 |
| 0915 2679 4293 5194 6745 8527 9542 | 0807 2439 4220 5862 7261 8262 9330 |
| 0972 2849 4394 5328 6851 8767 9601 | 0812 2678 4375 5970 7288 8263 9340 |
| 1241 2880 4572 5496 6914 8772 9650 | 0818 2695 4384 6067 7411 8386 9359 |
| 1650 3096 4610 5610 6918 8866 9824 | 0896 2810 4595 6236 7535 8734 9790 |
| 1919 3288 4655 5942 7007 8894 9830 | 0908 2814 4689 6348 7569 8773 9807 |
| 1990 3340 4668 5973 7014 8942 9887 | 0999 2856 4737 6357 7608 8779 9852 |
| 1994 3377 4693 6032 7015 9005 9895 | 1083 2897 4741 6378 7641 8816 9920 |
| 2028 3522 4696 6084 7160 9037 | 1282 3018 4856 6379 7780 8936 |
| 2046 3552 4715 6133 7298 9056 | 1417 3064 4863 6636 7790 8998 |
| 2058 3569 4801 6140 7553 9117 | 1792 3834 4875 6715 7894 9078 |
| 2261 3665 4947 6227 7682 9184 | 1938 3925 5172 6845 7901 9084 |
| 2275 3674 4970 6397 7830 9218 | 1967 3943 5336 6846 7936 9104 |

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:05/02/23

| SWARNALAXMI SERIES Dr No:172 | DAY - LION SERIES Dr No:31 |
| --- | --- |
| 1st Prize Rs.50000/- 831436 | 1st Prize Rs.50000/- 241232 |
| 2nd Prize Rs.7000/- 42642 | 2nd Prize Rs.7000/- 74282 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18908 29436 31239 31768 42238 | 17508 28477 39129 39836 41739 |
| 53624 64426 75523 86415 97629 | 52119 63440 74666 85331 96351 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0161 2229 3097 3834 4358 5434 7277 | 0021 1192 2557 4516 5326 5752 6178 |
| 7617 8107 9052 | 6557 6733 7911 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0651 2422 2731 4431 5543 6217 6299 | 0038 0648 1813 4458 5154 5155 6003 |
| 6389 6819 6832 | 6881 8384 8629 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0018 1669 3238 4422 5327 7391 9234 | 0010 1166 2685 4002 5510 7233 8922 |
| 0103 1739 3339 4470 5346 7685 9304 | 0092 1514 2696 4078 5525 7295 9165 |
| 0284 2003 3392 4572 5471 7806 9328 | 0115 1617 2721 4206 5572 7408 9167 |
| 0289 2153 3428 4736 5474 7904 9382 | 0268 1699 2924 4388 5720 7444 9250 |
| 0364 2249 3453 4764 5537 7949 9502 | 0395 1777 3006 4398 5919 7547 9299 |
| 0387 2265 3602 4814 5540 7977 9573 | 0476 1790 3007 4547 6009 7669 9344 |
| 0494 2324 3865 4854 5731 8036 9691 | 0539 1876 3070 4999 6076 7689 9472 |
| 0868 2344 3942 4898 6000 8110 9749 | 0750 2058 3109 5034 6130 7832 9808 |
| 1067 2397 3953 4918 6288 8345 9812 | 0783 2106 3394 5038 6383 7840 9948 |
| 1093 2404 3987 5033 6292 8610 9956 | 0787 2277 3398 5204 6768 8005 9974 |
| 1165 2411 4192 5034 6388 8623 | 0794 2390 3529 5255 6921 8011 |
| 1216 2438 4284 5083 6727 8691 | 0906 2473 3618 5259 6944 8163 |
| 1315 2530 4314 5094 6730 8696 | 0939 2529 3686 5299 6960 8251 |
| 1431 2923 4379 5111 7238 8828 | 0969 2560 3746 5362 7052 8704 |
| 1487 2987 4411 5211 7330 9041 | 1078 2621 3892 5441 7217 8887 |

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాత్ సే హాథ్ జోడో అభియాన్ పాదయాత్రలు సోమవారం నుంచి ప్రారంభం అవుతున్నాయని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ మాణిక్‌రావు ఠాక్రే తెలిపారు. ఆదివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మేడారంలో టిపిసిసి అధ్యక్షులు అక్కడ ముఖ్య నాయకులు పాదయాత్రలో పాల్గొంటారన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన ప్రధాన ప్రసంగాలను బిజెపి ఎనిమిదేళ్లలో దేశంలో చేసిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను చార్జ్‌షీట్ రూపంలో జనంలోకి తీసుకుని వెళ్తామన్నారు. ఇక్కడ కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన, అవినీతి, అక్రమాలు, ప్రజావ్యతిరేక పనులపై చార్జ్ షీట్ విడుదల చేశామని, వీటిని ప్రజల్లోకి తీసుకుని వెళ్తామన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాలు కొనసాగున్న దృష్ట్యా ఆయా సభ్యులు ఇప్పుడు పాదయాత్రంలో వెసులుబాటు తీసుకుని పాల్గొంటారన్నారు.

రేవంత్‌రెడ్డి పాదయాత్రలో పాల్గొంటున్నందున పార్లమెంటులో పాల్గొనే అవకాశం లేదన్నారు. అందరూ నాయకులు వారివారి నియోజకవర్గ వర్గాల్లో పాదయాత్ర చేస్తారన్నారు. వారివారి అవకాశాలను బట్టి ఇతర ప్రాంతాలలో కూడాపాల్గొంటారన్నారు. పాదయాత్రంలో జనంతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటారన్నారు. ప్రతిఇంటికి హాత్ సే హాత్ జోడో పోస్టర్‌ను అంటించి ఈ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎదిరించ చడానికి కాంగ్రెస్‌తో హాత్ చేయి కలపాలని కోరుతున్నామని, పాదయాత్ర పెద్ద ఎత్తున విజయవంతం అవుతుందన్నారు.

# ముషార్రఫ్ కన్నుమూత

≫ ప్రధాని నవాజ్‌షరీఫ్ ఆధ్వర్యంలోని ముస్లింలీగ్‌ప్రభుత్వంపై తిరుగుబాటుచేసారు. రెండేళ్లపాటు సైనికపాలకునిగాపనిచేసిన ముషారఫ్ ఆ తర్వాత పాకిస్థాన్ పగ్గాలుచేపట్టారు. అభిశంసనను తప్పించుకునేందుకు ఆయన తన పదవికి రాజీనామాచేసారు. షరీఫ్ తిరిగి అధికారంలోకి వచ్చాక ముషారఫ్ పాకిస్థాన్‌నుంచి పారిపోయి దుబాయ్‌లో తలదాచుకున్నారు. 2016 నుంచి ముషారఫ్ దుబాయిలోనే ఆశ్రయం పొందుతున్నారు. గడచిన కొద్దికాలంగా అమైలాయిడోసిస్ అనే అత్యంత అరుదైన అస్వస్థతతో ముషారఫ్ బాధపడుతున్నారు. చికిత్సపొందుతూనే ఆయన మరణించినట్లు కుటుంబసభ్యులు ప్రకటించారు. కార్గిల్‌యుద్ధానికి ప్రధాన కారకుడు ముషారఫ్ అని చెతూ ఉంటారు. అయితే ముషారఫ్ భౌతికకాయాన్ని కుటుంబసభ్యులు పాకిస్థాన్‌కు తిరిగి తీసుకువెళతారా? లేదా? భారత్‌లో అనేదానిపై అధికారిక ప్రకటన వెలువడలేదు. గత ఏడాదిగా ఆయనను పాకిస్థాన్ తీసుకెళ్లేందుకు కుటుంబసభ్యులు ప్రయత్నిస్తున్నారు. తనకు జీవితాంతం స్వదేశంలో గడపాలని ఉందని వీలైనంత త్వరగా పాకిస్థాన్‌కు తిరిగి వెళ్లాలని ఉందని గతంలో ముషారఫ్ తన కోరికను బయటపెట్టారు. పాకిస్థాన్ కొత్తగా ఏర్పాటయిన తర్వాత భారత్‌నుంచి ముస్లింలు పెద్దసంఖ్యలో అక్కడికివెళ్లారు. ముషారఫ్‌కు నాలుగేళ్లవయసున్నపుడు ఆయన కుటుంబం కూడా పాకిస్థాన్‌కు వెళ్లింది. ముషారఫ్ తండ్రి విదేశాంగ మంత్రిత్వశాఖలో పనిచేయగా తల్లి టీచర్‌గా పనిచేసారు. 18 ఏళ్లవయసులో ముషారఫ్ సైన్యంలో చేరారు. ఆర్మీచీఫ్ కాకముందు ఎలైట్ కమాండో విభాగానికి అధిపతిగా పనిచేసారు. 2007మార్చి 9న అప్పటి పాకిస్థాన్‌ప్రధాన న్యాయమూర్తి ఇఫ్తికార్ మహ్మద్‌ఛౌదరిని ముషారఫ్ సస్పెండ్ చేయడం రాజకీయ ప్రకంపనలురేపింది. 2008లో అధ్యక్షపదవినుంచివైదొలగాలని రాజకీయ పార్టీలు ఆయనపై ఒత్తిడితెచ్చాయి. అదే సంవత్సరం 26/11 దాడులుజరగడంలో అప్పటినుంచి భారత్‌పాకిస్థాన్‌లమధ్య సంబందాలు పూర్తిగా క్షీణించాయి. 1971సంవత్సరంలో భారత్ పాక్‌మధ్య యుద్ధంజరిగిన సమయంలో పర్వేజ్‌ముషారఫ్ ఆదేశ స్పెషల్ సర్వీస్‌గ్రూప్ కమాండోగా పనిచేస్తున్నాడు. యుద్ధం అనంతరం బంగ్లాదేశ్ ఆవిర్భవించడంతోముషారఫ్ పగతోరగిలిపోయాడు. భారత్‌పై ద్వేషాన్ని మరింతపెంచుకున్నాడు. సమయంకోసం కాచుకున్నమ ఉషారఫ్ 1998లో కార్గిల్‌పర్వత సానువుల్లో కయ్యానికి కాలుదువ్వాఉ. కానీ ఫలితం రాలేదు. పాక్‌సైన్యం మరోసారి అవమానం పాలయి వెనక్కిమళ్లాలిసిచ్చింది. 1996 నాటిక ఇపర్వేజ్ పాక్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్‌హోదాలో ఉండగా బేనజీర్‌భుట్టోప్రధానిగా ఉన్నారు. కాశ్మీర్‌పైమెరుపుసైనిక చర్య చేపట్టాలని భుట్టోకు ఆయన సూచించాడు. ఆమె అందుకు నిరాకరించారు. 2006లో ఒక ఇంటర్వ్యూలో బేనజీర్ స్వయంగా ఈ విషయం వెల్లడించారు. అయితే ఎవరైతే ఆతడి పదోన్నతికి ప్రోత్సహం ఇచ్చారో ఆయన్నే పదవీచ్యుడిని చేసి గద్దెనెక్కిన ముషారఫ్ నక్కజిత్తులు అనేకం వేస్తుంటారని ప్రతీతి. దీనికితోడు సరిహద్దుల్లోని సియాచిన్‌లో భారత్‌పట్టును ఆయన ఎంతమాత్రం సహించలేకపోయాడు. అందుకే కార్గిల్ చొరబాటుకు ప్రతిపాదించారు. యుద్ధపరిణామాలపై భుట్టో దీనిపై వెనక్కి తగ్గారు. కానీ ముషారఫ్ మాత్రం ఈ అంశం వదిలిపెట్టకుండా 1999నుంచి మార్చి మే మధ్య కార్గిల్ ప్రాంతంలోకి రహస్యంగా పాక్ సైన్యాన్ని చొరబాట్లకు ప్రోత్సహించారు. వెనువెంటనే గుర్తించిన భారత్ యుద్ధం ప్రారంభించడంతో పాక్ సైన్యం తోకముడిచింది.

## వారం - వర్జ్యం

**6-2-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
పాడ్యమి రా.01-05; ఆశ్లేష మ.02-21
వర్జ్యం తె.03-33 ల 05-18
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** భూ తగాదాలు తీవ్రమవుతాయి. సంయమనంతో వ్యవహరించండి.

**వృషభం:** సన్నిహితుల సహకారం లభిస్తుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**మిథునం:** సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. వాహన యోగం.

**కర్కాటకం:** చిరకాల కోరిక తీరుతుంది. కుటుంబంలో కలతలకు ఆస్కారం.

**సింహం:** అనుకోని అవాంతరాలు ఎదురైనా ముఖ్యమైన పనులు పూర్తి.

**కన్య:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్యాపారులకు పోటీ అధికం.

**తుల:** విదేశాల్లో వున్న ఆత్మీయుల నుండి శుభ సమాచారం అందుకుంటారు.

**వృశ్చికం:** విద్యార్థులకు అధిక శ్రమ ఉంటుంది. అనాథలకు ఆశ్రయమిస్తారు.

**ధనుస్సు:** కుటుంబ సమేతంగా శుభ కార్యాలకు హాజరవుతారు. రుణాలు మంజూరు.

**మకరం:** కుటుంబ సౌఖ్యం. ఆదాయానికి మించిన ఖర్చులు అసహనం కలిగిస్తాయి.

**కుంభం:** తీర్థ యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనుల్లో అవాంతరాలుంటాయి.

**మీనం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించక పోవచ్చు. సహనంతో ప్రవర్తించండి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



జాతీయ క్రీడాకారిణి ఆశా మాలవ్యను అభినందనందిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్

## జాతీయ క్రీడాకారిణి ఆశా మాలవ్యకు గవర్నర్ బిశ్వభూషణ్ అభినందన,సత్కారం

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ క్రీడాకారిణి, పర్వతారోహకురాలుగా గుర్తింపు పొందిన ఆశా మాలవ్యను ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అభినందించారు. ఆమెకు చిరు సత్కారం చేసారు. మహిళా భద్రత, సాధికారిత జాతీయ సమగ్రత, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతి, చారిత్రక అవగాహన కోసం ఆశా మాలవ్య తన స్వగ్రామం మధ్యప్రదేశ్‌లోని నతారామ్ గ్రామం నుంచి సైకిల్‌పై దేశ పర్యటన ప్రారంభించారు. ఈ పర్యటనలో ఆమె లక్ష్యం 26 రాష్ట్రాల్లోని 25వేల కిలో మీటర్లు. అందులో ఆమె ఇప్పటికి ఏపీతో సహా 8 రాష్ట్రాల్లో 8,555 కిలో మీటర్ల సైకిల్ పర్యటన పూర్తి చేసారు. ఆదివారం నాటికి విజయవాడకు ఆమె చేరారు. ఆమె ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్‌ను రాజ్ భవన్‌లో కలుసుకున్నారు. ఆమె ధైర్యాన్ని, మనో నిబ్బరతను గవర్నర్ అభినందించారు. మంచి ఆశయంతో ముందుకు సాగుతున్న ఆశ తన లక్ష్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఆమెకు చిరు సత్కారంచేసారు. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సంయుక్త కార్యదర్శి సూర్య ప్రకాశ్, ఉప కార్యదర్శి నారాయణ స్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిఒ-1 రద్దుపై మొండి వైఖరి కొనసాగిస్తే ఆందోళన

### బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర

**విజయవాడ(గవర్నర్‌పేట),ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** జిఒ-1 రద్దు విషయంలో ప్రభుత్వం తన మొండి వైఖరిని కొనసాగిస్తే మార్చిలో జరిగే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆందోళనా కార్యక్రమాలను చేపడతామని బార్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిఒ.1ను రద్దు చేయాలని కోరుతూ రద్దు పోరాట ఐక్య వేదిక ఆధ్వర్యంలో పోరాట వేదిక కన్వీనర్ ముప్పాళ్ళ సుబ్బారావు అధ్యక్షతన మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు గత కార్యక్రమాలను సమీక్షించారు. సమావేశంలో రద్దు పోరాట వేదిక కన్వీనర్,బార్



సమావేశంలో మాట్లాడుతున్న బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్

కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకతను ఏమాత్రం గౌరవించకుండా రాజ్యాంగ వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనిని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. జిఒ-1 రద్దు పోరాటాన్ని తీవ్రతరం చేయాలని ఈ సందర్భంగా సమావేశం నిర్ణయించింది. ఈ నెల 19న మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర వ్యాపిత సదస్సును జరపాలని, ఈ సదస్సుకు రాజకీయ పార్టీల రాష్ట్ర నాయకులు, పౌరహక్కుల, మేధావుల, ప్రజా సంఘాల నాయకులను ఆహ్వానించి భవిష్యత్ కార్యక్రమాలను రూపకల్పన చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అదే సందర్భంలో ఉద్యమాన్ని జిల్లా స్థాయి వరకు తీసుకెళ్ళాలని నిర్ణయించారు. సమావేశంలో సిపిఐ నాయకులు కె.రామకృష్ణ, సిపిఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు నెట్టెం రఘురాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర పద్మశ్రీ, ఆర్‌పిఐ నాయకులు పెట్ట వరప్రసాద్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు డి.హరినాథ్, అమరావతి జెఎసి నాయకులు పోతుల బాలకోటయ్య, మహిళానాయకులు అక్కినేని వనజ, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు, కెవిపిఎస్‌నాయకులుఎ.మాల్యాద్రి, శ్రామిక మహిళా నాయకులు డి.రమాదేవి, నవక్రాంతి పార్టీనాయకులు ప్రజానాట్యమండలి నాయకులు పిచ్చయ్య, ఎఐవైఎఫ్, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు పాల్గొని ఐక్య వేదిక కార్యక్రమాలకు మద్దతు పలికారు.



## తలశిల రఘురామ్ భార్య భౌతిక కాయానికి నివాళి అర్పించిన సిఎం జగన్ దంపతులు

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి కార్యనిర్వాహక కార్యక్రమాల సమన్వయకర్త, ఎంఎల్‌సీ తలశిల రఘురామ్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. ఆయన సతీమణి స్వర్ణకుమారి ఆకస్మికంగా అనారోగ్యంతో మరణించారు. ఈ సమాచారం తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన సతీసమేతంగా రఘురామ్ ఇంటికి వెళ్ళి ఆయనను ఓదార్చారు. రఘురామ్ భార్య భౌతిక కాయంపై భార్య భారతీతో కలిసి పుష్పవలయాన్ని ఉంచి నివాళులర్పించారు. రఘురామ్‌ను ఆయన పిల్లలను సీఎం జగన్ దంపతులు ఓదార్చారు. తలశిలకు ఆయన కుటుంబానికి తాము అండగా ఉంటామని వారు తెలిపారు. తలశిల భార్యమృతి పట్ల ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తీవ్రవిచారాన్ని వ్యక్తం చేసారు. రాజ్‌భవన్ నుంచి విడుదల చేసిన సంతాప ప్రకటనలో తలశిలకు ఈ విషాద ఘటన తీరని లోటుని మిగిల్చిందన్నారు. ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మంత్రులు జోగి రమేష్, బొత్సా సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, తానేటి వనిత, ఎంఎల్‌ఏలు రక్షణనిధి, వసంత కృష్ణప్రసాద్, మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్‌లు స్వర్ణకుమారి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసారు.

# పోలీసు కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షా ఫలితాలు

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షా ఫలితాలు ఆదివారం వెల్లడయ్యాయి. మొత్తం 4,59,182 మంది అభ్యర్థులు రాతపరీక్షకు హాజరు య్యారు. వారిలో 95,208 మంది ఉత్తీర్ణత అంటే అర్హత సాధించారు. ఈ పరీక్షల్లో 200లకు 80 మార్కులు అంటే 40శాతం, బీసీలకు 200లకు 70 మార్కులు అంటే 35శాతం, ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికులకు 200లకు 60 మార్కులు అంటే 30శాతం అర్హతగా నిర్ణయించి ప్రాథమికంగా ఎంపిక చేసారు. వీరికి భౌతికంగా శారీర దారుడ్య పరీక్ష జరగాల్సి వుంది. మొత్తం 6,100 పోస్టులకు ఏపీ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందు కోసం 5,03,487 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు గరిష్ట వయో పరిమితిని ప్రభుత్వం పెంచింది. గత నెల 22వ తేదీన ఈ పరీక్షను నిర్వహించారు. మొత్తం 997 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. పరీక్షలు ముగిసిన వెంటనే కీని ప్రభుత్వం( రిక్రూట్‌మెంట్‌బోర్డు) విడుదల చేసింది. దీనిపై అభ్యంతరాలకు గత నెల 25 వరకు అవకాశం ఇచ్చారు. దాని మీదట 2261 అభ్యంతరాలు వెల్లడయ్యాయి. వీటిని అనుసరించి మూడు ప్రశ్నలు మార్చారు. తుది కీని వెబ్‌సైట్‌లో ఉంచారు. ఈ రోజు పరీక్షా ఫలితాలను విడుదల చేసారు. ఈఫలితాలకు సంబంధించిన ఓఎంఆర్ షీట్లను ఈ రోజు నుంచి మంగళవారం వరకు డౌన్‌లోడ్ చేసుకోవడానికి సంబంధిత వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. దీనికి సంబంధించిన ఈ పరీక్షలకు సంబంధించి రెండవ దశ దరఖాస్తులు ఆన్‌లైన్‌లో లభ్యమవుతాయి. 13 వతేదీ నుంచి 20వ తేదీ వరకు లభ్యమవుతాయి. పోలీసు కానిస్టేబుల్ ప్రిలిమినరీ ఫలితాలు, అనంతర పరీక్షలకు సంబంధించి అభ్యర్థులు 9441450639/ 9100203323లను సంప్రదించవచ్చును.

# రాష్ట్రాభివృద్ధికి మూడురాజధానులు అవసరం

### విభజన సమయంలో తీవ్ర అన్యాయం జరిగింది

### తిరుమలలో ప్రభుత్వసలహాదారు సజ్జల



**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం విభజన సమయంలో తీవ్రఅన్యాయం జరిగిందని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మూడు రాజధానులే మార్గమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఉద్ఘాటించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మూడు రాజధానులుంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచిందని, ఆదర్శవంతమైన రాష్ట్రంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. వైఎస్ జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమాభివృద్ధి, భవిష్యత్‌లో కూడా ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు ప్రజాదరణ వెయ్యిరెట్లుపెరిగిందని సజ్జల అన్నారు. రాష్ట్రం విభజన సమయంలో జరిగిన తీవ్ర అన్యాయంతో ఇబ్బందులు పడుతున్నామని, ప్రత్యేక హోదాతోబాటు రాష్ట్రానికి ఇతర ప్రయోజనాలు రావాలని అన్నారు. ఆదివారం ఉదయం తిరుమలకు విచ్చేసిన సజ్జలరామకృష్ణారెడ్డితో బాటు ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, చంద్రగిరి ఎమ్మెల్యే, తుడ ఛైర్మన్ ప్రభుత్వ విఫ్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తిరుమలేశుని దర్శించుకున్నారు. అనంతరం వేదాశీర్వచనం అందుకున్న సజ్జల ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు.

# అందుబాటులోకొచ్చిన నూతన పరకామణి భవనం

### లెక్కింపు ఆరంభించిన టిటిడి ఉద్యోగులు

### భక్తులు వీక్షించేలా క్యూలైన్లు ఏర్పాటు

**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అధునాతన సౌకర్యాలతో తిరుమలలో నిర్మించిన నూతన పరకామణి భవనం ఆదివారం ఉదయం నుంచి అందుబాటులోకొచ్చింది. మాఘమాసం పౌర్ణమి ఘడియల వేళ ఆదివారం ఉదయం 5.30గంటలకు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోపల నుండి 12 హుండీలు చిన్నలిఫ్ట్ సహాయంతో లారీల్లో పరకామణి భవనానికి తరలించారు. ఈ భవనంలో నోట్లు, చిల్లరనాణేలు వేరుచేసి లెక్కింపు ఆరంభమవడంతో భక్తులు కూడా వీక్షించేందుకు వీలుగా క్యూలైన్‌లు ఏర్పాటు చేశారు. ఉదయం నూతన పరకామణి భవనంలో శాస్త్రోక్తంగా పెద్దజీయర్, చిన్నజీయర్‌స్వాముల ఆశీస్సులతో ఆలయ వేదపండితులు, అర్చకులు వాస్తు





హోమం, గోపూజ, శ్రీవారి చిత్రపటానికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వీయపర్యవేక్షణలో నూతన పరకామణి భవనంలో హుండీ లెక్కింపులు మొదలయ్యాయి. టిటిడి సిఇ నాగేశ్వరరావు, ఎస్‌ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, పరకామణి డిప్యూటీ ఇఒ ఇన్‌ఛార్జి రాజేంద్రకుమార్, ఇఇలు శ్రీహరి, జగన్మోహన్‌రెడ్డి, డిఇ రవిశంకర్‌రెడ్డి, విజిఓ బాలిరెడ్డి ,పరకామణి ఉద్యోగులు పాల్గొన్నారు. ఆలయంలోని అన్ని హుండీలు ఇకపై పరకామణి భవనానికి చేరుకుంటాయి. నెలరోజుల తరువాత ఆలయంలోపల పరకామణి మండపాన్ని భక్తులు కూర్చునేందుకు వీలుగా తీర్చిదిద్దనున్నామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. అనంతరం పరకామణి లెక్కింపును ఇఒ పరిశీలించిన తగిన సూచనలు చేశారు. 23కోట్ల రూపాయలతో బెంగుళూరుకు చెందిన దాత మురళీకృష్ణ నూతన పరకామణి భవనాన్ని నిర్మించిన విషయం విదితమే. 2022 సెప్టెంబర్ 28న ఈ భవనాన్ని లాంఛనంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు.

# ప్రయోగ వేదిక వద్ద స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్

### 10న ప్రయోగానికి సర్వంసిద్ధం

**శ్రీహరికోట (తడ),ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ నెల 10న ప్రయోగించనున్న ఎస్‌ఎస్‌ఎల్‌వి డి2 రాకెట్ ప్రయోగానికి తుది ఏర్పాట్లు జోరందుకున్నాయి. ఆదివారం ఘన ఇంధన అనుసంధాన భవనం నుంచి మొదటి లాంచ్‌ప్యాడ్‌కు రాకెట్‌ను తరలించారు. శ్రీహరికోటలో ఇస్రో శాస్త్రవేత్తలు ఈ రాకెట్ ప్రయోగాన్ని విజయవంతం చేయడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఇస్రోకు విభిన్న తరహా రాకెట్లు తయారు చేయడం కొత్తకాదు. ముఖ్యంగా స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌ను ప్రారంభించినప్పుడు అది చాలా చిన్నసైజు రాకెట్ కాబట్టి ప్రయోగం సక్సెస్ అవుతుందని అంతా భావించారు. అయితే గత ఏడాది ఆగస్టు 7న ఎస్‌ఎస్‌ఎల్‌వి డి1 పేరుతో ప్రయోగించిన సిరీస్‌లోని తొలి ప్రయోగం విఫలమైంది. ఇస్రోకు సిరీస్ తొలి గండం తప్పలేదు. ఈసారి మొక్కవోని దీక్షతో శాస్త్రవేత్తలు ఈ సిరీస్‌లో రెండో రాకెట్‌ను రూపొందించి ప్రస్తుతం ప్రయోగానికి సిద్ధం చేశారు. రాబోయే నెలల్లో అతిపెద్ద రాకెట్ల ప్రయోగాలు ఉన్న కారణంగా ఈచిన్నరాకెట్‌ను ఖచ్చితంగా విజయవంతం చేసి ఇనుమడించిన ఉత్సాహంతో ముందుకు సాగాలని శాస్త్రవేత్తలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.



రాకెట్ పయనానికి జెండా ఊపుతున్న షార్ అధికారులు

# మహాశివరాత్రిలో పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత

### మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా ఆర్‌డిఒ రామారావు బాధ్యతల స్వీకరణ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మున్సిపల్ ప్రత్యేకాధికారిగా శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రామారావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళ హస్తి మున్సిపాలిటికి 2019లో జరగాల్సిన మున్సిపల్ ఎన్నికలు జరగలేదు. 2021లో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటిలకు ఎన్నికలు జరిగినా కోర్టులో చుట్టుపక్కల గ్రామాల విలీనంపై కోర్టుల్లో వ్యాజ్యాలతో జరగలేదు. ఇక గత ఏడాది జిల్లాల పునర్విభజనతో తిరుపతి జిల్లాలో శ్రీకాళ హస్తి వచ్చింది. అయితే ఇక్కడి మున్సిపాలిటికి గతంలో తిరుపతి ఆర్‌డిఓ ప్రత్యేకాధికారిగా ఉండే వారు. నాలుగు నెలలుగా ఇక్కడి మున్సిపాలిటికి ప్రత్యేకాధికారి లేకుండా పరిపాలన సాగింది. గత నెల 21న ప్రభుత్వం శ్రీకా ళహస్తి మున్సిపల్ ప్రత్యేకాధికారిగా ఆర్‌డిఓ రామారావును నియమించింది. కానీ ఆయన సెలు వులో ఉండటంతో ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.

**అధికారులతో సమీక్ష:** శ్రీకాళహస్తి మున్సిపల్ ప్రత్యేకాధికారిగా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రామారావు మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్, డిఇఇ వెంకటరమణయ్య, రెవెన్యూ అధికారి పిఎంవి నారాయణరెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు రవి, బాలచంద్రయ్య, వారి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ మున్సిపల్ ఆర్థిక పరిస్థితిని సమీ క్షించారు. ఇక త్వరలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నా యని ఈ ఉత్సవాలలో మున్సిపాలిటి పారిశుద్ధ్యం గురించి ప్రత్యేక డ్రైవ్ ప్రణాళిక రూపొందించుకోవాలని రామారావు సూచించారు. శివరాత్రిలో చేపట్టే పారిశుద్ధ్యం గురించి శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు వివరిస్తూ ప్రతో రోజూ ఉత్సవం వెనుకనే సిబ్బందిని నియమించి పరిశుభ్రతను చేపడుతున్నట్లు వివరించారు. అలాగే ప్రదాన ఉత్సవాలు ఐదు రోజుల పాటు ప్రతి రోజూ అన్నదా నాలుంటాయని వాటిని కూడా ఎప్పటి కప్పుడు పరిశుభ్రం చేస్తు న్నట్లు వివరించారు.



సమీక్షిస్తున్న ప్రత్యేకాధికారి రామారావు

## వెంకన్న దర్శనంతో మనసు సంతోషం

### తిరుమలేశుని సేవలో కేంద్రమంత్రి మురుగన్



**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే మనసు ఎంతో సంతోషంగా ఉంటుందని కేంద్ర సమాచార ప్రసారశాఖ సహాయ మంత్రి మురుగన్ తెలిపారు. ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనాల సమయంలో కుటుంబసభ్యులతో కలిసి ఆలయంవద్దకు చేరుకున్న కేంద్రమంత్రి మురుగన్‌కు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న మంత్రి తొలుత ధ్వజస్తంభానికిమొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయఅధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సర క్యాలండర్,డైరీలనుఅందజేశారు. తిరుమలలో టిటిడి చక్కటి ఏర్పాట్లు చేసిందని, భక్తులకు ప్రశాంతంగా దర్శనం కల్పిస్తున్నారని చెప్పారు. కేంద్రమంత్రి వెంట తిరుపతి జిల్లా సమాచారపౌరసంబంధాలశాఖ అధికారి బాలకొండయ్య ఉన్నారు.



## మాఘపౌర్ణమిన గరుడవాహనంపై మలయప్ప

**తిరుమల,ఫిబ్రవరి 5 ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమలకొండపై ఆదివారం రాత్రి మాఘ పౌర్ణమివేళ ఏడుకొండల వేంకటేశ్వరుని ఉత్స వమూర్తి మల యప్పస్వామి తన కిష్టమైన గరుడుని అధిరోహించి భక్తులను కటాక్షించారు. శ్రీవేంకటేశ్వరుడు మహామహిమా న్విత మైన దేవుడు. అత్యంత విశిష్టమైన గరుడవాహనసేవ ఆదివారం రాత్రి భక్తుల గోవిందనామస్మరణల మధ్య సాగింది. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకున్న మలయప్పను వాహనమండపం వద్దకు వేంచేపుచేసిన అర్చకులు గరుడవాహనంపై అధిరోహించి కర్పూరహారతులతో ఊరేగించారు. చల్లటివాతావరణంలో భక్తుల గోవిందనామ్మరణల మధ్య మలయప్ప స్వామి భక్తకోటిని కరుణించడానికి ఆలయమాడ వీధుల్లో ఊరేగారు. పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవదివ్యదేశాల్లో గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆల య డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, విజివో బాలిరెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన రామకృష్ణతీర్థ ముక్కోటి

**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాస పౌర్ణమి సందర్భంగా ఆదివారం తిరుమలలో రామకృష్ణ తీర్థముక్కోటి విశేష పూజలు ప్రశాంతంగా ముగిశాయి. వందలసంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థంలో పుణ్యస్నానాలాచరించారు. శేషాచలం కొండల్లోని తిరుమలకు 8.5కిలోమీటర్లుదూరంలో అటవీప్రాంతంలో ఉన్న పాపవినాశనం సమీపంలోని రామకృష్ణ తీర్థంకు ఆదివారం ఉదయం 5.30గంటల నుంచే భక్తులుతరలివచ్చారు. భక్తులను క్రమబద్ధీకరిస్తూ, ఆర్టీసి బస్సుల్లోనే అనుమతించడంతో తీర్థంకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి ఆలయ అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా రాముడు, కృష్ణుడి విగ్రహాలకు విశేష అభిషేకాదులు నిర్వహించారు. కర్పూర హారతులిచ్చి ప్రసాద వితరణ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లుచేపట్టారు. భక్తుల భద్రతకు చలువబండ పాయింట్ వద్ద నుంచి రామకృష్ణ తీర్థం వరకు ప్రతి 15 మీటర్లకు విజిలెన్స్, పోలీసు, అటవీశాఖల సిబ్బంది ఒక్కొక్కరు పర్యవేక్షణ నడుమ భక్తులు సాగారు.



## ఆధ్యాత్మిక చింతనతో ఉన్నత శిఖరాలు

### యువధార్మిక సమ్మేళనంలో వక్తలు


**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** మన పూర్వీకులు మనకు అందించిన వేదాల్లోని సారాన్ని, ఆధ్యాత్మిక చింతననుచిన్నతనం నుండి అలవరచుకుంటే జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించవచ్చని టిటిడి పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి అన్నారు. తల్లిదండ్రుల, గురువుల మాట వినాలని, తమ పనితాము చేసుకుంటూ ఆదర్శంగా నిలవాలన్నారు. సమాజంలో నడుచుకోవాల్సిన తీరు, మానవత్వంతో వ్యవహరించాల్సిన విధానం, దైవత్వం సాధించేందుకు చేయాల్సిన కృషి తదితర విషయాలను వివరించారు. తిరుమలలోని ఆస్థానమండపంలో రెండు రోజుల యువధార్మిక సమ్మేళనం సదస్సు ఆదివారం ఉదయం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన పిఆర్‌ఓ డాక్టర్ రవి మాట్లాడుతూ భావిభారత నిర్మాణానికి నాంది యువధార్మికోత్సవం అన్నారు. సిఎఓ శేషశైలేంద్ర మాట్లాడుతూ యుక్తవయసులో ప్రతి మానవునిలో గొప్ప పరిణామం కలుగుతుందని, ఈ వయసులో నేర్చుకునే విషయాలు జీవితాంతం గుర్తుండిపోతాయన్నారు. ఈ కారణంగా భారత యువత ఆధ్యాత్మిక శక్తిమంతులుగా ఉన్నారని చెప్పారు. డిపిపి ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు మాట్లాడుతూ యువ ధార్మిక సమ్మేళనం ద్వారా యువత ఆధ్యాత్మికంగా ఉన్నతంగా జీవించవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరికీ విద్య రావచ్చుగానీ, సంస్కారం రాదని, సంస్కారం కలిగిన వ్యక్తి దేవుడు గురించి ఆలోచనచేస్తాడన్నారు. వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు సంస్కారవంతమైన జీవితాన్ని అలవర్చు కోవడానికిఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి విచ్చేసిన దాదాపు 1600మంది యువత పాల్గొన్నారు.

# సద్యోముక్తితో భక్తులు పునీతం: శివరాత్రికి శ్రీకారం

### త్రిశూల స్నానంతో స్వర్ణముఖి కళ కళ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో మాఘమాస పౌర్ణమి సందర్భంగా సద్యోముక్తి వ్రతం ఆచరించటం ఆనవాయితి. ఈ ఏడాది ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందడి చోటు చేసుకుంది. ఆదివారం త్రిశూల స్నానంతో ఈ హడావిడి చోటు చేసుకుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు మాఘ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే ఉత్సవాన్ని సద్యోముక్తి వ్రతం అని, ఏటి ఉత్సవం, చక్రస్నానం అని చెబుతారు. ఈ సందర్భంగా త్రిశూలాన్ని స్నానమాచరిస్తారు కాబట్టి త్రిశూల స్నానం అని ప్రఖ్యాతి చెందింది. ఈ ఉత్సవం ఈ ఏడాది ఆలయ సంప్రదాయాలు, ఆచారాల మేరకు ఆలయార్చకులు, స్థానిక బ్రహ్మణ పెద్దలు నిర్వహించారు. ఆలయంలో ఓ వైపు శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు హడావిడి మరో వైపు ఉత్సవాల సంబరాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో నాలుగు సంవత్సరాలుగా అధికారుల పర్యవేక్షణలో ఉత్సవాలు నిర్వహించగా ఈ ఏడాది ధర్మకర్తల మండలి ఉండటంతో వారి భాగస్వామ్యంతో నిర్వహించారు. ఆదివారం కావటంతో స్వర్ణముః నది నిండిపోయింది. అయితే గతంతో పొల్చుకుంటే ఈ ఏడాది ఏర్పాట్లు అద్భుతంగా చేపట్టారు. ప్రతి ఏడాది స్నానానికి భక్తులు, మహిళా భక్తులు తోసులాట తొక్కిసలాట చోటు చేసుకునేది అయితే ఈ సారి అలాంటి సమస్య లేకుండా ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షణలో ప్రత్యేకంగా చలము ఏర్పాటు చేసారు. ధర్మకర్తల మండలి, అధికారులు ఎలాంటి విమర్శలు ఆరోపణలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయంలో రెండు కాలాలకు సంబంధించి దేవస్థానమే అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవర్ల విగ్రహాలైన సోమాస్కందమూర్తి, జ్ఞానప్రసూనాంబదేవి, వళ్ళి సుబ్రమణ్యం స్వామి, వినాయకుడు, భక్తకన్నప్ప, చండికేశ్వరుల విగ్రహాల్ని అలంకార మండపంలో అలంకార గురుకుల్ రాజేష్ చక్కగా ముస్తాబు చేసి బోయిలు మోసుకొస్తుండగా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు, శాసనసభ్యుని సతీమణి బియ్యపు వాణి, ఇఓ వికె సాగర్‌బాబు, ఆలయాధికారులు, సిబ్బంది మేళతాళాలు మంగళవాయిద్యాలతో సన్నిధివీధి గుండా జలవినాయకుని ఆలయం నుంచి సువర్ణముఖి నదిలోకి తీసుకొచ్చారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సంకల్పంతో పంచమూర్తులకు పూజలు అభిషేకాలు, హోమాలు ప్రారంభించారు. ఆలయ వేదపండితులు సద్యోముక్తి ఉత్సవానికి సంబంధించి స్థలపురాణంలోని కథను చదివి భక్తులకు వినిపించి పరవశింపజేశారు. తరువాత త్రిశూలాన్ని నదీ స్నానానికి తీసుకెళ్ళారు, త్రిశూలాన్ని వెంట వేదపండితులు మంత్రాల్ని ఘోషిస్తూ నదిలో స్నానమాచరింపజేశారు.

**సువర్ణముఖి నదిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు:** గతానుభవాలతో ఈ ఏడాది ఆలయ ఇంజనీరింగ్ అధికారులు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారి సహచరులు సువర్ణముఖి నదిలో చక్కటి ఏర్పాట్లు చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన చలము ప్రత్యామ్నాయం ఏర్పాటు చేశారు. ప్రత్యేంగా ఓ తొట్టిని నిర్మించి అందులో నీరు నింపారు. పరిమితంగా అతిధుల్ని అర్చకులు వేదపండితుల్ని అనుమతించారు. వచ్చిన మహిళా భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు పర్యవేక్షించారు. చలువ పందిళ్లను వేశారు. వచ్చిన మహిళలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకున్నారు. వంతెన పక్కన కూడా చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు. సువర్ణముః నదిలో చక్కటి సంప్రదాయ వాతావరణం కల్పించారు. అయితే ప్రతి ఏడాది చోటు చేసుకున్నట్లే త్రిశూలంతో పాటు స్నానమాచరించటానికి మహిళా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చినా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆలయాధికారులు చర్యలు తీసుకున్నారు. సిబ్బంది చక్కటి ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాలు చుట్టుపక్కల గ్రామలకు పండగ వాతావరణాన్ని కల్పిస్తుంది. మహాశివరాత్రికి ముందు వచ్చే త్రిశూల స్నానంకు చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. ముందుగానే అంచనా వేసిన అలయాధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది ఏర్పాట్లను కట్టుదిట్టంగా నిర్వహించారు. అలాగే వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా చలువ పందిళ్ళు వేయించారు. ఏర్పాట్లను ఆలయ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇఇ మురళీధర్‌రెడ్డి వారి సిబ్బంది పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ వికె సాగర్‌బాబుతో అర్బన్ సిఐ అంజూయాదవ్, టెంపుల్ ఎసి మల్లికార్జున్ ప్రసాద్, డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓ సతీష్ మాలిక్, సూపరింటెండెంట్ లోకేష్‌రెడ్డి ఇన్స్‌పెక్టర్స్ సుదర్శనం, హరియాదవ్, నాగభూషణం, వెంకటముని, వేదపండితులు అర్ధగిరి, శ్రీనివాస శర్మ, ఆలయ అర్చకులు స్వామినాథన్, ఉపప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్ తదితరులు పాల్గొన్నారు. పోలీసులు చక్కటి బందోబస్తు ఏర్పాటు చేశారు.



త్రిశూలాన్ని స్వర్ణముఖి నదిలో సద్యోముక్తి వ్రతాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

వార్త

నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.

-జాన్ రస్కిన్

# పార్లమెంటును కుదిపేస్తున్న 'అదానీ'!

దేశంలోప్రస్తుతం ఎక్కడ చూసినాఅదాని మాటే. అటు పార్లమెంటులోనూ ఇటు స్టాక్ మార్కెట్లపరంగానూ,కార్పొరేట్ రంగం లోనూ అదానీ గ్రూప్ సంస్థల్లో ఏదో కుంభకోణం జరిగిపోయిందన్న మాటే వినవస్తోంది. అమెరికాకు చెందిన షార్ట్‌సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ పరిశోధనాత్మక నివేదికను రూపొందించి అదానీపై సంచలన వివరాలను ప్రకటించడంతో ఒక్కసారిగా అదానీ షేర్లు కూడా కుప్పకూలడంతోపాటు అదానీ గ్రూప్‌ప్రతిష్ట మసకబారడం ప్రారంభించింది. ప్రపంచదేశాల్లో అనేకచోట్ల ప్రాజెక్టులను చేపట్టిన గౌతమ్ అదానీ అంటే భారతీయ కుబేరుల్లో రెండో స్థానంలో ఉన్నవ్యక్తి. ఆసియాలోనే నంబర్‌వన్ బిలియనీర్, ప్రపంచంలో టాప్‌పదిస్థానాల్లో కొనసాగిన బిలియనీర్ స్థానం ఇపుడు 21వ స్థానానికి పడిపోయింది. గడచిన వారం రోజుల్లోనే సుమారు పదిలక్షలకోట్లరూపాయలమేర కంపెనీ విలువలు పడిపోయాయి. వీటన్నింటినుంచి అధిగమించేందుకు గ్రూప్‌నుంచి వచ్చిన ఎఫ్‌పిఒ రద్దయింది. 20 వేల కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంగాచేపట్టిన ఫాలో ఆన్ ఆఫర్‌ను కూడా రద్దుచేసుకున్నారు. ఇన్వెస్టర్లకు సొమ్ములు వెంటనే రీఫండ్‌ఇస్తామని కూడా ప్రకటించారు. అదానీ గ్రూప్ పెట్టుబడులపరంగా ఎక్కడా ధోకా లేదని ఇన్వెస్టర్లకు పూర్తి భరోసా ఉందని, బ్యాంకులనుంచి 40 వేల కోట్లరూపాయలు రుణాలుపొందినా అవన్నీ పూర్తి సెక్యూరిటీలతో రక్షణపూర్వకంగానే ఉన్నట్లు చెపుతున్నా కార్పొరేట్ రంగంలో అత్యున్నతస్థాయిలో చెలామణి అయిన అదానీ ప్రతిష్టను మసకబారేలా చేసింది. అదానీ గ్రూపు భారత స్టాక్ మార్కెట్‌లో అవకతవకలకు పాల్పడిందని, అకౌంటింగ్ మోసాలు చేసిందని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. గతనెల 24వ తేదీ విడుదలచేసిన ఈనివేదికలో అదానిగ్రూప్ షేర్లను భూతద్దంలో చూపిస్తోందని, అకౌంట్లు తప్పుగా చూపించి లబ్ధిపొందుతున్నట్లు ఆరోపించింది. బ్లూంబర్గ్ నివేదికప్రకారం ఒక్క పదిరోజుల్లోనే వందబిలియన్ డాలర్లవరకూ అదానిగ్రూప్‌నష్టపోయిందని సమాచారం. అంతేకాకుండా జాతీయ వాదాన్ని అడ్డుపెట్టుకుని అదానిగ్రూప్ ఇన్వెస్టర్లను మోసగిస్తోందని హిండెన్‌బర్గ్ చేసినారోపణలపై ఇపుడు ప్రతిపక్షాలు ఒక్కసారిగా విజృంభించాయి. రెండేళ్లపాటుపరిశోధనచేసి నివేదికను విడుదలచేసినట్లు వెల్లడించింది. అదానీ గ్రూప్ స్పందించాలంటూ 88 ప్రశ్నలు కూడా సంధించింది. అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు క్రెడిట్‌స్యూయిస్ వంటివి తన ప్రైవేటు బ్యాంకింగ్ కస్టమర్లకు అదానీ కంపెనీ బాండ్లను ఆమోదించడం నిలిపివేసింది. సిటీగ్రూప్‌సంస్థ కూడా ఇదే దారిలో నడిచింది. అదానీ గ్రూప్ జారీచేసిన బాండ్లు అమెరికా ట్రేడింగ్‌లో భారీగా నష్టపోయాయి. అదానీగ్రూప్‌సంస్థలకు ఇచ్చినరుణవివరాలను కోరిన రిజర్వుబ్యాంకు రుణాలకు పూర్తి సెక్యూరిటీ ఉందని బ్యాంకులకు ఎలాంటి నష్టం లేదని చెప్పింది. మరోపక్క ఆర్థికమంత్రి స్వయంగా బ్యాంకులిచ్చినరుణాలకు ఎలాంటి ధోకాలేదని పూర్తిరక్షణతోనే ఇచ్చినట్లు ప్రకటించారు. అసలు హిండెన్‌బర్గ్ సంస్థ పాత్ర ఏమిటి?సంస్థ నివేదికలు పారదర్శకమేనా?గతంలో ఇచ్చిన నివేదికలు ఎక్కడయినా దర్యాప్తునకు ప్రామాణికంగా నిలిచాయా?అన్నది ఇపుడు తేలాల్సి ఉంది. మొత్తం అదానీ స్వయంగా ప్రకటించినాకూడా ఇన్వెస్టర్లలో ఇపుడు అదానీపై ఆందోళన ఏదో తెలియని అస్పష్టతతో సతమతమవుతున్నారు. అదానీ హిండెన్‌బర్గ్ వ్యవహారంఇపుడు రాజకీయంగా విపక్షాలకు ప్రధానఅస్త్రంగా మారింది. గడచిన పార్లమెంటు ఎన్నికలనుంచి కూడా కార్పొరేట్ల మిత్రుడంటూ ప్రధానిమోడీపై విమర్శలతో విరుచుకుపడిన ప్రధాన ప్రతిపక్షం ఇపుడు అదానీ హిండెన్‌బర్గ్ వ్యవహారంతో పార్లమెంటు సభాకార్యకలాపాలను కూడా స్తంభింపచేసింది. అవకతవకలు జరిగాయా? స్టాక్ మార్కెట్లలో ఏవిధమైన లోపభూయిష్ట విధానాలు అనుసరించింది? ఎంతమేర ఇన్వెస్టర్లకు నష్టంజరిగింది? వీరిలో చిన్న అంటే రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడులకు నష్టాలు ఎదురయ్యాయా?అన్న సందేహాలకు ఇపుడు అదానీ స్పందించాల్సిన సమయం వచ్చింది. మరోపక్క జాయింట్ పార్లమెంటరీ కమిటీకి అయినా అదానీ వ్యవహారాన్ని నివేదించాలని, లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయమూర్తి చేత విచారణజరిపించడంతోపాటు ప్రతిరోజు విచారణ ప్రగతి నివేదికలు పారదర్శకంగా బహిరంగపరచాలని విపక్షాలు డిమాండ్‌చేస్తున్నాయి. ఓపక్క నిరుద్యోగం, ధరలపెరుగుదల, విద్వేషపూరిత పోకడలపై పార్లమెంటు ఉభయసభల సమావేశాలను స్తంభింపచేయాలన్న రాజకీయ ఎత్తుగడలతో ఉన్న సుమారు 13 ప్రతిపక్షాలకు ఇపుడు అదానీ ప్రధానఅస్త్రంగా లభించడంతో దేశంలో ఇపుడు అదానీపేరు మారుమోగుతోంది. హిండెన్‌బర్గ్ నివేదికపైదాదాపు 413పేజీల నివేదికతో అదానీ స్వయంగా స్పందించారు. ఇన్వెస్టర్లకు ఎప్పటికీ రుణపడి ఉంటామని, ఎవరికి ఇవ్వాల్సిన మొత్తం వారికి క్షణాల్లోనే రీఫండ్‌చేయడం సంస్థ ప్రతిష్టకు నిదర్శనమంటూ చెప్పుకొచ్చారు. గతంలో సత్యంరామలింగరాజు వ్యవహారం అప్పట్లో ఈక్విటీ మార్కెట్లను,కార్పొరేట్ రంగాన్ని కుదిపివేసింది. షేర్లవిలువల్లో పలు లోపభూయిష్ట విధానాలు అనుసరించింది. ఈ వ్యవహారాలను ఆనాడు సత్యం అధినేత స్వయంగాప్రకటించడంతో ఆయనపై కార్పొరేట్ రంగపరంగా ప్రభుత్వం చర్యలుతీసుకుంది. ఇపుడు మరో కుంభకోణం అటూ అదానీపై వచ్చిన ప్రచారంతో భారత్ లోనే కాకుండా దేశవిదేశాల్లో ఉన్న ఇన్వెస్టర్లు, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులుసైతం ఆందోళన చెందుతున్నాయి. అదానీ గ్రూప్ అంటేనే దేశంలోను విదేశాల్లోకూడా ఎంతోపేరు ప్రతిష్టలున్న సంస్థ. సంస్థ అధినేత గౌతమ్ అదానీ ఈ వ్యవహారంపై సంపూర్ణ వివరణ ఇచ్చినా ఇన్వెస్టర్లలో ఎక్కడో ఏదోఒక ఆందోళన తరుముకుంటూ వస్తోంది. వీటన్నింటినీ అధిగమించి సంస్థ ప్రతిష్టను కాపాడుకోవాల్సిన ప్రధాన బాధ్యత ఇపుడు అదానీ గ్రూప్ సంస్థల పైనే ఉందనడంలో ఎలాంటి సందేహంలేదు.

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో క్రుంగిపోవడం తగదు.



సోక్రటీస్

మారడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలుసుకుంటే, ఇతరుల్ని మార్చడంలో నీవెంత సఫలత సాధించగలవో నీకు సులువుగా అర్థమవుతుంది.



ఆర్నాల్డ్ హెచ్. గ్లాసో

## ప్రజావాక్కు



### బాల్యాన్ని చిదిమేస్తున్న కేన్సర్

మనదేశంలో చాపకింద నీరులా కేన్సర్ భూతం విస్తరిస్తుండడం ఆందోళనకర పరిణామం. ఈ విషయంలో భారత ప్రభుత్వం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఒకప్పుడు గొప్పింట్లో కనిపించే కేన్సర్ భూతం ఇప్పుడు పేద, ధనిక, పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే బేధం లేకుండా బాల్యాన్ని కూడా మింగేస్తోంది. లుకేమియా,మెదడు కేన్సర్, లింఫోమా, న్యూరోబ్లాస్టోమా, విల్మ్స్ ట్యూమర్ వంటికేన్సర్లు చిన్నారులను నులిపెడుతున్నాయి. బలహీన ఆరోగ్య వ్యవస్థ కలిగిన తక్కువ, మధ్యఆదాయ దేశాల్లోనే బాల్యకేన్సర్ల భారం అధికంగా ఉంది. మనదేశంలో మొత్తం కేన్సర్ కేసుల్లో 1.6 నుంచి 4.8 శాతం వరకుపదిహేనేళ్ల కంటే తక్కువవయస్సు పిల్లల్లో కనిపిస్తోంది. ప్రతి యేటా సుమారు 75వేల మంది పిల్లలు కేన్సర్‌కు గురవుతున్నట్లు ప్రపంచఆరోగ్య సంస్థ తెలిపింది. సరైన అవగాహన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ ద్వారా కేన్సర్ సమస్యని అధిగమించవచ్చని అయితే ఈ దిశగా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆరోగ్య నిపుణులు తెలియచేస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇదెక్కడి న్యాయం?

రాష్ట్రంలో గడపగడపకు ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రజలు సమస్యల గళంవిప్పుతుంటే, పాలకులు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోకుండా అలా ప్రశ్నించిన వారిపై కేసులు బనాయించడం దుర్మార్గం. ప్రజలకు చేసిందేమీ లేకపోవడంతో పలువురు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ప్రజలకు మొహంచూపించలేమని బహిరంగంగానే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. మరి వారిపై కేసులుపెట్టగలరా? ఇదెక్కడి ద్వంద్వ నీతి? ఇదెక్కడి ప్రజాస్వామ్యం?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పనులు పూర్తి చేయాలి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చినమన ఊరు–మనబడి కార్యక్రమంలో చాలా పాఠశాలలను ఎంపిక చేసి నిధులు మంజూరు చేసింది. స్కూళ్లలో చేపట్టాల్సిన పనులు మాత్రం అక్కడక్కడ పూర్తిగా ఇప్పటివరకూ ప్రారంభించలేదు. కొన్నిచోట్ల మొదలు పెట్టినా త్వరితగతిన పూర్తిచేయడం లేదు. ఈ పనుల్లో జాప్యంజరగకుండా వచ్చే వేసవి కల్లా రాష్ట్ర వ్యాప్తంగా పూర్తయ్యేలా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### మారుతున్న పరిస్థితులు

ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశంలో జనాభా రీత్యా యువతీయువకుల సంఖ్య ఎక్కువగా ఉంది. అందులో ప్రతిభ కనపరిచినవిద్యావంతులైన యువతఉద్యోగ,ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ విదేశాల బాట పడుతున్నారు. విదేశాలకు వెళ్లి లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నందుకు తల్లిదండ్రులకు సంతోషంగానే ఉంటుంది. అయితే వారు తమ ఉద్యోగాల్లో, వ్యాపారాలతోకొద్దికాలంలోనే బిజికావడంతో రాకపోకలు క్రమంగా తగ్గిపోతాయి. తల్లిదండ్రులు మన దేశంలో ఒంటరి వారు అవుతున్నారు. భౌతికంగా, మానసికంగా తమ సంతానం క్రమంగా దూరం కావడం తట్టుకోలేని స్థితి. ఆ బాధను ఎవరితో పంచుకోలేం. దీనికితోడు అనారోగ్యంతో ఆస్పత్రిపాలైతే సమస్య రెట్టింపు అవుతుంది. అందుకే ఎవరికెవరూ కారు ఈ లోకంలో అని మాటలు చెప్పినంత తేలిక కాకపోయినా అన్ని పరిణామాలకు మానసికంగా సిద్ధం కావాలి.

-కె. రామ్ కిశోర్, వరంగల్

### ప్రభుత్వం నిలబడుతుందా?

చాన్నాళ్ల తరువాత ఒక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే ఈ ప్రభుత్వం పూర్తికాలం అంధకారంలో ఉండగలదా అనేది అనుమానం. ఎందుకంటె కేంద్రంలో పని చేస్తున్న బిజెపి ప్రతిపక్ష ప్రభుత్వాలను కూలగొడుతూ వస్తోంది. ఇప్పటికే 8రాష్ట్రాలలోఆ పనిచేసి తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంది. హిమాచల్‌ప్రదేశ్‌లోనూ అలాంటి ప్రయత్నం తప్పక చేసి తీరుతుంది బిజెపి. అందుకని ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రభుత్వ అపసవ్య విధానాలు

దేశంలో కోట్లాది గ్రామీణ శ్రామికులకు కనీస ఉపాధిని గ్యారంటీ చేసే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ప్రభుత్వఅపసవ్య విధానాలు శాపంగా మారాయి. ఉపాధిహామీ నిధులను సకాలంలో విడుదల చేయకుండా కేంద్రప్రభుత్వం కాలయాపన చేస్తోంది. దాదాపు రూ.10 వేల కోట్ల బకాయిలను కేంద్రం చెల్లించాలని పార్లమెంట్‌కు ప్రభుత్వం వెల్లడించిన గణాంకాలే తెలుపుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన బకాయిలు ఇప్పటివరకు రూ.700 కోట్లకు చేరుకుంది. కరోనా లాక్‌డౌన్లతో పట్టణాల్లో ఉపాధి పోయాక ఉపాధి హామీ ప్రాధాన్యత పెరిగింది. వ్యవసాయ సంక్షోభం, భారీ యంత్రాల ప్రవేశంతో వ్యవసాయ కార్మికుల పనిదినాలు తగ్గిపోయి ఉపాధి హామీ అవసరం పెరిగింది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పారిశ్రామిక విప్లవంతో పర్యావరణానికి ముప్పు!

**ఇటీవల కాలంలో వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా కొంతమేరకు ఉపశమనం చర్యలు చేపట్టారు. తడిచెత్త, పొడిచెత్త ద్వారా కొన్ని చర్యలు చేపట్టారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ పేరుతో అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఓపెన్ డిఫికేషన్ (బహిరంగ మలమూత్ర విసర్జన) పూర్తిగా నివారించాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పర్యావరణ పరిరక్షణ కోసం, సంబంధిత శాఖలకు నిధులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ఆధునిక యంత్రాలు సమకూర్చాలి. ముఖ్యంగా మాన్యువల్ స్కేవేజింగ్ సమూలంగా నిర్మూలించాలి. ప్రపంచ దేశాలు అన్నీ తూ.చ తప్పకుండా ఐక్యరాజ్యసమితి, కాప్, ప్యారిస్ ఒప్పందాలు అనుసరించాలి. ఆధునీకరణ, అభివృద్ధి పేరుతో భవిష్యత్తు తరాలకు అంధకారంలో ఉండేటట్లు చేయరాదు. పర్యావరణ రక్షణ ద్వారానే సకల ప్రాణికోటి సుఖజీవనం సాగిస్తుంది అని అందరూ గ్రహించాలి.**



ఐ.ప్రసాదరావు

పారిశ్రామిక విప్లవం అనంతరం ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణానికి ముప్పు వాటిల్లింది. తదనంతరం ప్రపంచ దేశాలమధ్య ఆధిపత్యపోరు,ప్రపంచ యుద్ధాలు, మైనింగ్, అడవులు నరికివేత,ప్లాస్టిక్ వినియోగం, రసాయనిక ఎరువులు,పురుగుమందులు వాడకం, ఎలక్ట్రానిక్ వస్తువులు వాడకం, అధిక జనాభా, పరిశ్రమలు స్థాపించడం, పెట్రోల్, డీజిల్ గ్యాస్ ద్వారా నడిచే వాహనాలు, ఆహార వృధా, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తదితర వస్తువులు వాడకం ద్వారా భూగోళం అంతా కాలుష్యం పెరుగుతూ, పర్యావరణం విషవలయంగా మారింది. నేటి తరంతోపాటు భవిష్యత్తు తరాలకు ఈ భూమి మీద మనుగడ లేకుండా పరిస్థితి నెలకొంది. దీనికి అంతటికీ ప్రధాన కారణం మానవ తప్పిదాలు అని గ్రహించాలి. మనదేశంలో 'జోషి మఠ్' తాజా ఉదాహరణ. దీనికి అంతటికీ మించి ఆఫర్లు, డిస్కౌంట్లు పేరుతో రకరకాల వస్తువులు మార్కెట్లో విపరీతంగా అందుబాటులోకి రావడంతో అవసరానికి మించి వస్తువులు కొనడం, ప్రస్తుతం వాడుతున్న అనేక వస్తువులు, దుస్తులు కూడా స్క్రాప్ రూపంలో భూ ఉపరితలం అంతా ఆక్రమిస్తూ, వ్యర్థ అనకొండలుగా మారి విషవాయువులు వెదజల్లుతూ పర్యావరణం, ప్రజలు రకరకాల సమస్యలు, ప్రమాదాలతో సతమతం అవుతున్నారు. ఇకనైనా పౌరులు ఆలోచన చేయాలి. పర్యావరణ రక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా పిల్లలకు డబ్బులు, ఆస్తులు, అంతస్తులు ఇవ్వడమే ప్రధాన ధ్యేయంగా పయనిస్తున్న తల్లిదండ్రులారా ఇకనైనా పరిశుభ్రమైన ప్రశాంతత కలిగిన పర్యావరణం ఇవ్వడానికి ప్రయత్నాలు చేయండి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 93 కోట్ల టన్నుల ఆహార వ్యర్థాలు వస్తుండగా మనదేశంలో ఏడు కోట్ల టన్నుల ఆహారవ్యర్థాలు వస్తున్నట్లు సమాచారం. ఇక మనదేశంలో సగటున ప్రతీ కుటుంబం నుంచి సంవత్సరానికి 50కేజీల ఆహార వ్యర్థాలు వస్తున్నాయి. ఒక కేజీ ఆహార వ్యర్థాల ద్వారా 4.5 కేజీల కార్బన్ డై ఆక్సైడ్ విడుదల అవుతూ పర్యావరణ కాలుష్యం జరుగుతుంది అని ఇకనైనా గ్రహించాలి. ఒకపక్క ఆకలి కేకలతో కోట్ల మంది ప్రజలు ఆర్తనాదాలు చేస్తుండగా, మరోవైపుటన్నుల కొద్దీ వేస్ట్ చేయడం అత్యంత బాధాకరమైన విషయం. ఇకనైనా అవసరం మేరకు వినియోగం చేయాలి. ఇక పండిన పంటచేను నుండి చేతికి చేరే క్రమంలో సుమారు 30శాతం రద్దు అవుతుంది అని గ్రహించాలి. ఇకనైనా పౌరులు, రైతులు ఆహార పదార్థాలు వేస్ట్ కాకుండా, అవసరం మేరకు వినియోగం చేస్తూ ఆహార భద్రతతోపాటు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహారధాన్యాలు అధిక ఉత్పత్తి చేసేక్రమంలో ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్ వాడకంతో పర్యావరణం, భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. ఈ సందర్భంగా ఆహార పదార్థాలు భుజించడంలో ప్రత్యామ్నాయం ఆహారం తీసుకోవడం మంచిది. బియ్యం,గోధుమ ఆహారమేకాకుండా చిరుధాన్యాలు తృణధాన్యాలు అలవాటు చేసుకోవాలి. ఈ ఆధునిక కాలంలో ఎలక్ట్రానిక్, ఎలక్ట్రిక్ (ఈ-వేస్ట్) ప్రపంచవ్యాప్తంగా అపరిమితంగా పెరుగుతూ పర్యావరణాన్ని ప్రమాదపు అంచున నిలబెడుతుంది. కంప్యూటర్స్, సెల్‌ఫోన్లు, లాప్‌టాప్ టాబ్లెట్ రకరకాల గాడ్జెట్లు వాడి పడేయడం ద్వారా భూ ఉపరితలం మీద వ్యర్థ అనకొండలు



పెరుగుతున్నాయి. కొత్త మోడళ్లు తరచూ మార్కెట్లో రావడం వల్ల ఆ మోజులో పడి పనిచేస్తున్న వాటిని కూడా స్క్రాప్ రూపంలో బయటకు వచ్చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో జనాభా కంటే ఎక్కువగా సెల్‌ఫోన్లు, కారులు, ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు సమాచారం. ఇక వివిధ రకాల రవాణా సౌకర్యాలు ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, కార్లు వాడడం ఎక్కువగా ఉంటుంది. ప్రతి కుటుంబ సభ్యులకు సెల్, వాహన వాడకాలు పెరుగుతున్నాయి. దీంతో పెట్రోల్, డీజిల్ గ్యాస్ వాడకం పెరిగి, వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్, మోనాక్సైడ్ వంటివి పెరిగి అనారోగ్యాలు, పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది. సాధ్యమైనంత వరకూ పబ్లిక్ రవాణా వాడటంద్వారా పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రయత్నాలు చేయాలి. ఇక ఆధిపత్యం కోసం చేస్తున్న యుద్ధాలు అత్యంత కాలుష్యం వెదజల్లుతుంది. అలాగే కొన్ని దేశాలు తరచూ అణు పరీక్షలు, రాకెట్లు, క్షిపణులు ప్రయోగం ద్వారా కాలుష్యానికి కారణమవుతున్నారు. ఇక ప్రపంచవ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ద్వారా యేటా కొన్ని కోట్ల టన్నులవ్యర్థాలు విడుస్తున్నారు. దీంతో భూతాపం పెరుగుతుంది. మంచు పర్వతాలు కరిగి సముద్ర నీటి మట్టాలు పెరిగి అనేక పల్లపు ప్రాంతాలు మునుగుట ప్రారంభం అవుతుంది. తస్మాత్ జాగ్రత్త. రీసైక్లింగ్, రీయూజ్, రెడ్యూస్' అనే నినాదంతో ముందుకు సాగాలి. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో బ్యానర్లు, ఫ్లెక్సీలపై నిషేధం విధించారు. మంచి పరిణామం. అయితే దాని స్థానంలో గుడ్డ బ్యానర్లు, ప్రమాణాలకు తగినట్టుగా ఉండే ప్లాస్టిక్ వినియోగానికి వీలుగా నూతన విధానాన్ని ప్రోత్సహించాలి. ఆయా రంగాల వారికి ఉపాధి కల్పించాలి. అడవుల నరికివేత ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న నేటి పరిస్థితుల్లో అన్నిదేశాలు అటవీ రక్షణకు పాటుపడాలి. ప్రపంచంలోనే అతిపెద్ద అటవీ ప్రాంతం ఆమేజాన్ అడవులు నరికివేత జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖలోని రుషికొండ తవ్వకాలు ఆందోళన కలిగిస్తుంది. అనేక చోట్లఅక్రమ గనులు తవ్వకాలు జరుగుతున్నాయి. అభివృద్ధి పేరుతో అడవులు కొండలు, గుట్టలు నాశనం చేస్తున్నారు. పర్యావరణ చట్టాలకు వ్యతిరేకంగా, అంతర్జాతీయ చట్టాలకు, కాప్, ప్యారిస్ ఒప్పందాలకు వ్యతిరేకంగా నేడు అనేక దేశాలు పయనిస్తూ ప్రపంచాన్ని ప్రమాదంలో పడేస్తున్నారు. అడవులు తరచూ తగలబడటం కూడా పర్యావరణాన్ని కలుషితం చేస్తుంది. మనదేశంలో యన్.జి.టి నిబంధనలు పాటించకుండా అనేక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. దీనివెనుక ప్రభుత్వాల సహకారం, రాజకీయ నాయ కులు అండదండలు పుష్కలంగా ఉంటున్నాయి. ఇక మనదేశంలో ఉత్పత్తి అయ్యే 60 శాతం విద్యుత్, బొగ్గు ద్వారా అనగా థర్మల్ విద్యుత్ ఈ క్రమంలో అనేక రకాల వాయు, నీటి కాలుష్యం పెరుగుతూ వస్తోంది. ఇకనైనా సోలార్ విద్యుత్, పవన విద్యుత్‌పై దృష్టి సారించాలి. యూజ్ అండ్‌త్రో, రెడిమేడ్ వస్తువులు, దుస్తులు వంటివి పెద్ద పెద్ద పట్టణాలు నగరాలు నుంచి గ్రామీణ ప్రాంతాల వరకూ అందుబాటులోకి, వినియోగంలోకి రావడం ద్వారా వేస్టేజ్ భారీ స్థాయిలో పెరిగిపోయింది. పర్యావరణానికి సంబంధించి అనేక అసౌమ్యతలకు కారణం అవుతుంది. ఇటీవల కాలంలో వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా కొంతమేరకు ఉపశమనం చర్యలు చేపట్టారు. తడిచెత్త, పొడిచెత్త ద్వారా కొన్ని చర్యలు చేపట్టారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ పేరుతో అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఓపెన్ డిఫికేషన్ (బహిరంగ మలమూత్ర విసర్జన) పూర్తిగా నివారించాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పర్యావరణ పరిరక్షణ కోసం, సంబంధిత శాఖలకు నిధులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ఆధునిక యంత్రాలు సమకూర్చాలి. ముఖ్యంగా మాన్యువల్ స్కేవేజింగ్ సమూలంగా నిర్మూలించాలి. ప్రపంచ దేశాలు అన్నీ తూ.చ తప్పకుండా ఐక్యరాజ్యసమితి, కాప్, ప్యారిస్ ఒప్పందాలు అనుసరించాలి. ఆధునీకరణ, అభివృద్ధి పేరుతో భవిష్యత్తు తరాలకు అంధకారంలో ఉండేటట్లు చేయ రాదు. పర్యావరణ రక్షణ ద్వారానే సకల ప్రాణికోటి సుఖజీవనం సాగిస్తుంది అని అందరూ గ్రహించాలి. ఆ విధంగా అందరూ పయనించాలని ఆశిద్దాం. ●

# కేంద్ర బడ్జెట్‌లో అన్నదాతలకు కలగని ఊరట

బొల్లిముంత సాంబశివరావు


మోడీ నాయకత్వాన ఉన్న ఎన్డీయే ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మొత్తం బడ్జెట్ 45,03,097 కోట్లు. అప్పులు 17,86,816 కోట్లు కాగా, ద్రవ్యలోటు 17,86,816 కోట్లు. రెవెన్యూ లోటు 8,69,855 కోట్లు. బడ్జెట్ ప్రారంభిస్తూ అమృతకాలంలో ప్రవేశపెడుతున్న బడ్జెట్‌గా మంత్రి అభివర్ణించారు. కాని అమృతం అనే పథం కన్నా పేదల, రైతుల జీవితాల్లో కటిక చేదును నింపే కాలమంటే బాగుంటుంది. మనది ఇప్పటికీ వ్యవసాయ దేశం. 68 శాతం ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఇప్పటికీ వ్యవసాయ రంగమే పునాది. అలాంటి రంగానికి బడ్జెట్ కేటాయింపులు చూస్తే మోడీ ప్రభుత్వానికి వ్యవసాయం అన్నా, రైతాంగం అన్నా ఎంత చిన్నచూపో తెలుస్తుంది. 2022-23 ఆర్థిక బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 1,51,521 కేటాయించగా, 2023-24 ఆర్థిక బడ్జెట్‌లో 1,44,214 కోట్లకు తగ్గించారు. రైతాంగానికి ఇచ్చే అనేక సబ్సిడీల్లో కోత విధించారు. సేద్యం ద్వారా రైతాంగం అధిక దిగుబడులు సాధించాలంటే రసాయనిక ఎరువుల వినియోగంతప్పనిసరి. సేద్యంలో 80 శాతంపైగా చిన్న, సన్నకారు రైతులే. రసాయనిక ఎవరుల వినియోగం వీరికి తలకు మించిన భారంగా మారింది. సస్యవిప్లవ కాలంలో రైతాంగం రసాయనిక ఎరువుల వాడకానికి అలవాటు చేయడానికి ప్రపంచ బ్యాంకు ఎరువులపై సబ్సిడీలు ఇచ్చేందుకు భారత ప్రభుత్వానికి ఆర్థిక సహాయాన్ని అందించింది. ఎరువుల వాడకానికి రైతులు అలవాటు పడిన తర్వాత సబ్సిడీలు తగ్గించమని ప్రపంచబ్యాంక్ భారత పాలకులపై ఒత్తిడి ప్రారంభించడంతో సబ్సిడీ తగ్గింపులు ప్రారంభమైనవి. క్రమంగా ఎరువుల ధరల నిర్ణయాన్ని ఫ్యాక్టరీ యజమానులకే అప్పగించడం, పోషకాలను బట్టి ఎరువుల సబ్సిడీలు ప్రకటించడం, ఇప్పుడు సబ్సిడీల్లో కోత విధించడం ప్రపంచ బ్యాంకు సూచనల మేర జరుగుతున్నదే. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 2,25,200 కోట్లు కేటాయించగా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1,75,099.92కోట్లకు సబ్సిడీతగ్గించారు. కోట్ల ఎకరాల్లో సాగయ్యే వ్యవసాయాన్ని సమూలంగా మార్చేందుకు అసలు నిధులేమి లేని పథకాన్ని కేంద్రం తెస్తున్నది. ఈ పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయింపులు ఉండవు. ఎరువులపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలో కొంత తగ్గించి ఈ స్కీమ్‌కు కేటాయిస్తారు. ఫలితంగా ఎరువుల సబ్సిడీలో కోత ప్రారంభమవుతుంది. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ అంతకు ముందు విడుదలచేసిన సబ్సిడీలో మిగులు చూపిన రాష్ట్రాలకు పిఎం ప్రణావ్ నిధుల్లో 50శాతం గ్రాంటుగాఇస్తారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం ఎరువుల సబ్సిడీని తగ్గిస్తూ పథకానికి మళ్లిస్తారు. చివరికి పూర్తిగా ఎరువుల సబ్సిడీకి మంగళం పాడుతారు. పిఎం కిసాన్ యోజన పథకానికి 68వేల కోట్ల నుండి 60వేల కోట్లకు బడ్జెట్ తగ్గింపులు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి 68 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో 60వేల కోట్లు మాత్రమే కేటాయించారు. అర్హులైన రైతులందరికీ ఈ పథకం ద్వారా పెట్టుబడిసాయం అందిస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఇప్పటికే చాలా మందిరైతులను వివిధ వంకలతో పథకం నుంచి తప్పించింది. పథకానికి నిధులు తగ్గించటం ద్వారా మరికొంత మంది రైతులను ఇందుకు దూరం చేస్తుంది. పిఎం ఫసల్ బీమా పథకం ద్వారా పంటల బీమా కోసం రైతులుచెల్లించాల్సిన ప్రీమియంలో రైతులు నామమాత్రంగా చెల్లిస్తే చాలని మిగతా ప్రీమియం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తాయని మోడీ ప్రభుత్వం ప్రకటించింది. రైతులందరూ ఈ పథకంలో చేరటం ద్వారా పంట నష్టపరిహారం పొందుతారని చెప్పింది. ఈ పథకంవలన రైతుల కన్నా దేశ, విదేశీ బీమా కంపెనీలు వేల కోట్లు లాభాలు గడించాయి. గత ఆర్థిక బడ్జెట్‌లో ఈ పథకానికి 15,500 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో 13,625 కోట్లు మాత్రమే కేటాయింపు జరిగింది. దీన్ని గమ నిస్తే తాను చెల్లించే ప్రీమియం తగ్గించుకుని రైతులపై భారం మోపనుంది. ఈబడ్జెట్‌లో పంటల కొనుగోళ్లకు సంబంధించిన కేటాయింపులు, మార్కెట్ యార్డులకు నిధుల కేటాయింపులకు సంబంధించిన ప్రతిపాదన లేదు. అంటే పంటల కొనుగోళ్లకు బాధ్యత వహించమని చెప్పటమే. ●

# కన్నడనాట కమల వికాసమా? విలాపమా?




అడపా నాగదుర్గా రావు

దక్షిణ భారతంలో కమల వికాసానికి రానున్న కర్ణాటక ఎన్నికలు 'శీలపరీక్ష' పెట్టనున్నాయి. దేశవ్యాప్తంగా పలుచోట్ల కమలం జైత్రయాత్ర కొనసాగుతున్నా దక్షిణభారతంలో విజయ దాహం తీరకపోవడం ఆపార్టీ అధినాయకత్వానికి సవాల్‌గా మారింది. ఒక్క కర్ణాటక రాష్ట్రం మినహాయిస్తే మిగిలిన దక్షిణాది రాష్ట్రాల్లో బాలారిష్టాలు దాటలేకపోతున్న భారతీయ జనతాపార్టీ ఈసారి కర్ణాటకలోనే సంపూర్ణ మెజారిటీ సాధించి తిరిగి అధికారాన్ని నిలబెట్టుకుంటుందా? లేదా అన్నదే సర్వత్రా ఆసక్తిరేపుతుంది. ఈ యేడాది మే లోపు జరగనున్న ఎన్నికలు కమల వికాసానికి దారితీస్తాయా? లేక కమల విలాపాన్ని మిగులుస్తాయా? అనేది జాతీయ స్థాయిలో చర్చను రేపుతుంది. ఇప్పుడు కర్ణాటక బిజెపిలో అన్ని డ్యూయల్ రోలే. డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ ఎన్నికల ప్రచారం అటు 'మోడీ,షా ద్వయం, ఇటు 'యడ్డీ–బొమ్మై జోడి వెరసి కన్నడనాట ఎన్నికల నాటికి బిజెపి రక్తికట్టించే దృశ్యం. దక్షిణాదిన రాష్ట్రాల్లో బిజెపి అత్యంత బలంగా ఉన్నఏకైక రాష్ట్రం కర్ణాటక. మొట్టమొదట అధికారంలోకి వచ్చింది ఈ రాష్ట్రామే. ప్రస్తుతం తమ పాలనలో పార్టీ వెలుగులీనుతున్నది ఇక్కడే. కానీ గత కొంత కాలంగా కర్ణాటకలో అధికార బిజెపి పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదనేది వాస్తవం. కర్ణాటకలో పార్టీ ప్రాభవంతో తెలంగాణ, ఆంధ్రాలో సత్తా చాటాలని ఊగుతున్న కమలానికి రానున్న ఎన్నికలు అగ్నిపరీక్షగా మారనున్నాయి. రాష్ట్రప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి పార్టీ నాయకత్వంలో పెరిగిన విభేదాలు, ప్రధానంగా పాలనలో అవినీతి, కొత్త పార్టీల ఏర్పాటు, సామాజిక సమీకరణాల్లో తేడా కొడుతున్న లెక్కలు వెరసి బిజెపికు గడ్డుకాలాన్ని తీసుకొచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా యడ్యూరప్పను ముఖ్యమంత్రిగా మార్చిన తర్వాత మార్పు కనిపిస్తుందనుకుంటే పార్టీ జాతీయ నాయకత్వం ఆశించిన మార్పు రాకపోవడం కమలానికి ఆందోళన కలిగిస్తుంది. వాస్తవానికి బిజెపిలో నరేంద్రమోడీ అమిత్‌షా హవా పెరగకముందే కర్ణాటకలో బిజెపి ఓ స్థాయి విజయాలను అందుకోగలిగింది. 2009 లోక్‌సభ ఎన్నికల నాటికి 41.63 శాతం ఓట్లతో 19 పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకుంటే 2013అసెంబ్లీ ఎన్నికల నాటికి 19.90 శాతానికి దిగజారి కేవలం 40స్థానాలకు పరిమితమైంది. దీనికి ప్రధాన కారణం జాతీయ నాయకత్వ ప్రభ కంటే స్థానిక నాయకత్వ ఐకమత్యం హవానే ఇక్కడ ఏ ఎన్నిక ఫలితానైనా డిసైడ్ చేయగలుగుతుందనేది ఫలితాలు చెబుతున్న సారాంశం.



మొత్తం 224 అసెంబ్లీ స్థానాలకు గానూ 2018 ఎన్నికల్లో బిజెపి 36.20 శాతం ఓటింగ్ సాధించి 104 స్థానాల్లో విజయం సాధిస్తే 38 శాతం ఓటింగ్ సాధించినా కాంగ్రెస్ కేవలం 78 స్థానాలకు పరిమితమైపోయింది. జేడిఎస్ 18.40 శాతం ఓట్లు సాధించి 38 స్థానాలు గెలుచుకొని ఆ పార్టీ కింగ్ మేకర్ కావడం, చివరికి కొంతకాలం కింగ్‌కావడం కన్నడ రాజకీయాల్లో చరిత్ర సృష్టించాయి. సంపూర్ణ మెజార్టీ లేకపోయినా బిజెపి ఆడిన పొలిటికల్ గేమ్ ప్లాన్‌లో ప్రస్తుతం అధికార పీఠంలో వెలుగువెలుగుతుంది. దీనిని పూర్తిస్థాయిలో నిలబెట్టుకునేందుకు మే నెలలో అటు,ఇటు జరిగే ఎన్నికల్లో గెలిచేందుకు అన్ని మార్గాలను అధినాయకత్వం అన్వేషించి మెదడుకు పదునుపెడుతుంది. యడ్యూరప్పను దూరం పెడితే ఫలితం లేదని భావిస్తున్న ఆ పార్టీ జాతీయ నాయకత్వం ఆయనతో ఆచితూచి వ్యవహరిస్తోంది. పాలనాపరంగా ఆశించిన ఫలితాలు బిజెపి అందుకోలేకపోయిందనే విమర్శలు సామాన్య కన్నడిగులలో పెరిగిపోయాయి. ముఖ్యంగా అవినీతి, కాంట్రాక్టర్ల బిల్లుచెల్లింపులో 40 శాతానికిపైగా కమిషన్లు దండుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కమిషన్ల ఒత్తిడితో కాంట్రాక్టర్ ఆత్మహత్యకు పాల్పడటం,13వేల పాఠశాలలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారు సిఎం బొమ్మై నేతృత్వంలో నేతలు భారీ అవినీతికి పాల్పడ్డారంటూ జాతీయస్థాయిలో చేసిన ఫిర్యాదులు, నేతల అనైతిక కార్యక్రమాలు ప్రభుత్వ పరువును ముంటగలిపాయి. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో పార్టీకి బలమున్న ప్రాంతాల్లో కూడా కనీస సౌకర్యాలు మెరుగుపర్చకపోవడం ఆపార్టీకి దెబ్బతగిలే అవకాశం కనిపిస్తుంది. పార్టీలో యడ్డీ- బొమ్మై వర్గాల మధ్య అంతర్గత విభేదాలు చాపకిందనీరులా విజయావకాశాలను దెబ్బతీసేలా కనిపిస్తున్నాయి. 41అసెంబ్లీ స్థానాలున్న కలబురగి రీజియన్ చుట్టుపక్కల బళ్లారి, రాయచూర్, యాదగిరి, కొప్పళ్ లాంటి ప్రాంతాల్లో పట్టున్న ఆ పార్టీనేత గాలి జనార్దన్ రెడ్డి కొత్తపార్టీ ఏర్పాటు కూడా బిజెపి విజయానికి కొంతమేరకు బ్రేకులు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్నవేళయడ్యూరప్ప తన రాజకీయ సన్యాసంపై చేసిన వ్యాఖ్యలు కూడా కేడర్‌లో టెన్షన్ పెంచుతున్నాయి. ఇటీవల సౌత్ ఫస్ట్-పీపుల్స్ పల్స్ నిర్వహించిన సర్వేలో అధికార బిజెపి 91 స్థానాలకు పరిమితం కావచ్చని వెల్లడించింది. ఈ మొత్తం పరిణామాలను నిశితంగా గమనిస్తున్న బిజెపి అధినాయకత్వం తమ అమ్ములపొదిలో హిందూత్వ అస్త్రాన్ని పదునుపెడుతుంది. ఒకవైపుయడ్డీని బుజ్జగించుకుంటూనే ప్రత్యర్థి పార్టీలపై విమర్శల దూకుడు పెంచుతుంది. దేశభక్తులకు ఓటేస్తారా -దేశాన్ని విభజించే తుక్డే తుక్డే గ్యాంక్‌కు ఓటేస్తారా అంటూ స్లోగన్‌లు అందుకుంటుంది. గతంలో కాంగ్రెస్–జెడిఎస్ ప్రభుత్వం పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియన్ సభ్యులపై కేసుల ఉపసంహరణ లాంటి అంశాలను అనూహ్యంగా తెరమీదకు తీసుకొస్తోంది. కాంగ్రెస్ బలమైన నేత, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను టిప్పుసుల్తాన్‌తో పోలుస్తుంది. కన్నడనాట ఎన్నికల నగరాకు ముందు నెలకొన్న మొత్తంపరిణామాలు మరోసారి జెడిఎస్‌కు ఆయాచితవరంలా లాభించేలా కనిపిస్తున్నాయి. కనీసం ఓ ముప్పై అసెంబ్లీస్థానాల్లో జెడిఎస్ పాగా వేయగలిగితే రెండు జాతీయ పార్టీలకు చిక్కులు తలెత్తే అవకాశాలు లేకపోలేదు. ●



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# ఎమ్మెల్యే శివశంకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గొల్లపల్లి



**యానం ఫిబ్రవరి 5, ప్రభాత వార్త:** యానం నియోజకవర్గం యానాం పుదుచ్చేరి ఎమ్మెల్యే శివశంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్. పుదుచ్చేరి ట్రేడర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ,ఇండిపెండెంట్ ఎమ్మెల్యే శివశంకర్ కు యానం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శు భాకాంక్షలు తెలియజేసి స్వయంగా పాల్గొని కేక్ ను కట్ చేయించారు. ప్రజా సమస్యలపై నిత్యం యానం ఎమ్మెల్యే తో కలిసి అభివృద్ధికి సహకరిస్తున్నారు.

## కలెక్టర్ వెర్సెస్ ఎస్పీ టీమ్‌ల మధ్య

# ఫ్రెండ్లీ 20-20 మ్యాచ్



**రాజానగరం ఫిబ్రవరి 5 (ప్రభాత వార్త)**

ప్రతిరోజూ అధికారులు, పోలీసులు ఎన్నో వత్తిడుల మధ్యప్రతి నిత్యం ఉంటూ ప్రజలకు ప్రభుత్వా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చెయ్యడం, అటువంటి వత్తిడి నుంచి దూరం చేసి కొంత ఆటవిడుపు చెయ్యాలనే ఆలోచన తో ఎస్పీ సుదీర్ కుమార్ తో కలిసి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు. ఆదివారం ఉదయం జీ ఎస్ ఎల్ మైదానంలో కలెక్టర్ వెర్సెస్ ఎస్పీ టీమ్ ల మధ్య ఫ్రెండ్లీ 20 – 20 పోటీ సందర్భంగా టాస్ లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ,కొత్త జిల్లా ఏర్పడి దాదాపు ఏడాది పూర్తి కావస్తున్నదన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో అధికారులు మంచి టీమ్ వర్క్ తో కలిసి అడుగులు వెయ్యడం జరుగుతోందని అన్నారు. గత ఏడాది కాలంలో ఎన్నో కార్యక్రమాలను టీమ్ వర్క్ గా విజయవంతంగా చేపట్టి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావడం జరిగిందని అన్నారు. వత్తిడి ని అధిగమించేందుకు ఇటువంటి స్నేహపూర్వక వాతావరణం లో క్రీడాల నిర్వహణ కూడా ఎంతో దోహదం చేస్తాయని అంటూ కలెక్టర్ మాధవీలత ఇరు టీమ్ లకు "ఆల్ ది బెస్ట్" చెప్పారు. అనంతరం జిల్లా ఎస్పీ సిహెచ్. సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,ఇరు బృందాలకు ఆల్ ది బెస్ట్ చెప్పడం జరిగింది. ఇటువంటి స్నేహ పూర్వక మ్యాచ్ ఏర్పాటు చేసిన కలెక్టర్ ను ఎస్పీ అభినందించారు.మ్యాచ్ అనంతరం జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ విజేత లైన కలెక్టర్ 11 టీమ్ కు విన్నర్ ప్రైజ్ ట్రోఫీ,, రన్నర్ అప్ టీమ్ ఎస్పీ 11 టీమ్ కు రన్నర్ అప్ ట్రోఫీ అందచేశారు.పోటీ నిర్వహణ సజావుగా సాగడానికి సహకరించిన జీ ఎస్ ఎల్ యాజమాన్యం చైర్మన్ డా.గన్నీ భాస్కర్ రావు, వారి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్ ఎస్పీ వెర్సెస్ కలెక్టర్ టీమ్ లోని సభ్యులు పట్టుదలతో మ్యాచ్ ఆడటం జరిగిందని,ఇటువంటి క్రీడల్లో గెలుపు మనందరిది అని అన్నారు. మ్యాచ్ నిర్వహణ కోసం పని చేసిన ప్రతి ఒక్కరినీ అభినందించారు.తొలుత టాస్ గెలిచిన కలెక్టర్ మాధవీలత బౌలింగ్ ఎంచుకుని,ఎస్పీ టీమ్ ను బ్యాంటిగ్ కు ఆహ్వానించడం జరిగింది. ఎస్పీ సుధీర్ కుమార్ నేతృత్వంలోని ఎస్పీ 11 టీమ్ నిర్ణీత 20 లకు 19.1 ఓవర్ల లో 97 పరుగులు చేసి ఆలౌట్ అవ్వడం జరిగింది. అనంతరం బ్యాటింగ్ దిగిన కె. దినేష్ కుమార్ ఐ ఎ ఎస్ నేతృత్వం లోని కలెక్టర్ 11 టీమ్ 11.3 ఓవర్ల లో కేవలం రెండు వికెట్లు కోల్పోయి 101 లను సాధించడం ద్వారా 4 పరుగులు,8 వికెట్ల తేడాతో విజయం సాధించారు. కలెక్టర్ టీమ్ కు కెప్టెన్ గా వ్యవహరించిన మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్ 31 పరుగులు సాధించి బెస్ట్ బ్యాట్స్ మ్యాన్ అవార్డు ను ఎస్పీ చేతుల మీదుగా గెలుచుకున్నారు.విజేత ట్రోఫీ ని ఎస్పీ, జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా కలెక్టర్ 11 టీమ్ దినేష్ కుమార్ నేతృత్వంలోని సభ్యులు తీసుకోవడం జరిగింది. ప్రతి ఒక్క క్రీడాకారులకు విన్నర్, రన్నర్ మేమొంటో లను బహూకరించారు. రవీంద్రబాబు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా అరవింద్ (కలెక్టర్ టీమ్ )బెస్ట్ బ్యాట్స్ మ్యాన్గా కే. దినేష్ కుమార్ (కలెక్టర్ టీమ్) బెస్ట్ ఫీల్డర్ గా దినేష్ (ఎస్పీ టీమ్) బెస్ట్ బౌలర్ గా కార్తికేయ రెడ్డి (కలెక్టర్ టీమ్) ఈమ్యాచ్ కి ఎంపైర్ గా (స్టేట్ ప్యానల్ ఎంపైర్) హరీ వారి టీమ్ వ్యవహరించడం జరిగింది. జిల్లా రెవెన్యూ అధికారి జీ. నరసింహులు, ఆర్డీవో ఏ. చైత్రవర్షిని, ఎస్. మల్లి బాబు, జిల్లా ముఖ్య క్రీడా శిక్షకులు ఎం ఎం శేష గిరి టీమ్, తహశీల్దార్లు, ఇతర అధికారులు, జి ఎస్ ఎల్ సిబ్బంది సహకారం తో నిర్వహించారు.



## కోటిపల్లి- నర్సాపురం రైల్వేలైన్

# పూర్తయ్యేదెప్పుడు..!

### రైల్వేలైనుకు రూ. 100 కోట్లు కేటాయింపు పాలూరి హర్షం



**ఉమ్మడి జిల్లా బ్యూరో, పిబ్రవరి 05, ప్రభాతవార్త:**

కోనసీమ ప్రజల చిరకాల వాంఛ అయిన కోటిపల్లి– నర్సాపురం రైల్వేలైను వాజ్ పాయ్ హయాంలో బాలయోగి స్పీకరుగా ఉండగా ప్రారంభించిన రైల్వేలైను రాష్ట్రప్రభుత్వాలు సహకరించక పూర్తవ్వడంలేదని స్వచ్ఛబారత్ అభియాన్ రాష్ట్ర కన్వీనర్ పాలూరి సత్యానందం ఆగ్రహం వ్యక్తం చేసారు. నరేంద్రమోడి ప్రదాని అయ్యాక ఈరైల్వేలైనుకు రాంమాధవ్ కృషివల్ల రూ .1120 కోట్లు రాగా రూ. 1090 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారని దీనికి 300కోట్లు రాష్ట్రవాటా 25% ఇవ్వాల్సి ఉండగా అప్పటి తెలుగుదేశం, ఇప్పటి వైఎస్సార్ ప్రభుత్వం కాని సహకరించడంలేదని మండి పడ్డారు. నేటికి రూపాయికూడా విడుదల చేయలేదని పాలూరి అన్నారు. అలాగే కోనసీమజిల్లా లో ఉన్న ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారు తప్ప ఏఒక్కరు వాళ్ళ రాష్ట్రప్రభుత్వాన్ని ఒత్తిడి చేసి కోనసీమప్రజల కల నెరవేరేలా సహకరించాలని,వచ్చేనెలలో రాష్ట్ర బడ్జెట్‌లో నైనా నిధులు విడుదల చేసేలా పార్టీలో పదవుల్లో ఉన్న నాయకులు ఒత్తిడి చేసి సాదించాలన్నారు. అలాగే పార్టీలకతీతంగా అందరూ విద్యార్థులు,అన్ని సంస్థలు, వ్యాపారస్తులు,నాయకులు ప్రజాఉద్యమం చేసి సాధించాలని అన్నారు

## విజ్ఞానం... వినోదంతో

# ముగిసిన ఆదిత్ -2కె 23



**గండేపల్లి ఫిబ్రవరి 5(ప్రభాతవార్త):**

విజ్ఞానం... వినోదం తో ఆదిత్య బిజినెస్ మేనేజ్ మెంట్ స్కూల్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఆదిత్– 2కె23 కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా. ఎన్. సుగుణారెడ్డి అధ్యక్షతన జరిగిన ముగింపు సభకు ముఖ్య అతిథులుగా హెుండా బిగ్ వింగ్ ఓనర్ వెంకట్, ఐ.వి.వై. ఓవర్సీస్ ప్రతినిధి వినయ్,టాటూ ఓలా ప్రతినిధి ఏడుకొండలు పాల్గొన్నారు.డా. సుగుణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి బిజినెస్ స్కూల్ విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభ పాటవాలు మెరుగు పెట్టుకొనే సదవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు. వక్తలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజంలో ముఖ్యంగా పారిశ్రామికంగా జరుగుతున్న మార్పులు,నూతన అభివృద్ధి ని ఎప్పటికప్పుడు తెలుసుకొని తదనుగుణంగా మలుచుకోవాలని సూచించారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి ఆంగ్ల భాషపై పట్టు భావ వ్యక్తీకరణ,కమ్యూనికేషన్ స్కిల్స్ లో జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మేనేజ్మెంట్ విద్యార్థులకు వినూత్నంగా ఆలోచించే నైపుణ్యం కావాలని థింక్,థింక్,థింక్ ఇవియే తారకమంత్రం కావాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రం,జ్ఞాపిక నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.సంజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.విజయ భార్గవి, మేనేజ్మెంట్ విభాగాధిపతి ఎం.గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు







## అసెంబ్లీ టిక్కెట్లు కోసం..

# నాయకుల పాట్లు

- ప్రధాన పార్టీల్లో 18 మంది వరకు ప్రయత్నాలు
- ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారట



**గోకవరం ఫిబ్రవరి 5ప్రభాత వార్త**

ఎన్నికలకు ఇంకా 15 నెలలు సమయం ఉంది.. ఈ లోపు టికెట్ కన్ఫర్మ్ చేయించుకోవాలని చూస్తున్నారు.. ప్రధాన పార్టీల్లో నాయకులు టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.. సుమారుగా 18 మంది ప్రయత్నం చేస్తుండగా, ఇందులో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు సమాచారం..ఆరుగురు మహిళలు ఉన్నారట.. రంపచోడవరం నియోజకవర్గ అసెంబ్లీ టికెట్ కోసం ప్రధాన పార్టీల్లో కసరత్తులు ప్రారంభం అయ్యాయి.. ఎవరికి వారు రహస్యంగా తమ ప్రయత్నాలు చేస్తున్నారు.. టికెట్ తెచ్చుకుంటే అధిష్టానం ఇక్కడ అందరిని చక్కదిద్దు తుందనే నమ్మకంతో ఉన్నారు. నియోజకవర్గానికి, అధిష్టానానికి మధ్య వారధిలా ఉండే పెద్ద స్థాయి నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ సారి ప్రభుత్వ ఉద్యోగులు గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఆరుగురు మహిళలు టికెట్ కోసం ప్రత్యేకంగా ప్రయత్నం చేస్తున్న జాబితాలో ఉన్నారట.. వీరితో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న వారి చూపు రంపచోడవరం పైనే ఉంది.. టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తూనే, ఫలానా నాయకుడి పరిస్థితి ఇలా ఉంది అంటూ విమర్శలు వినిపిస్తున్నారట. జనాల్లో ఎవరెవరికి ఏ విధంగా ఉందో, జనాలు ఎటువంటి మార్పుని కోరుకుంటున్నారో అనే విషయాలు పై స్థాయిలో ప్రస్తావన వస్తున్నాయట.. అంతేకాకుండా ప్రధాన పార్టీల్లో ఉన్న అధిష్టానం నాయకులు రంపచోడవరం వైపు గట్టిగానే ఫోకస్ పెట్టారు అని వినిపిస్తుంది..ఎవరికి పడితే వారికి కాకుండా నాయకత్వ లక్షణాలు, ప్రజల్లో మంచి అభిప్రాయం ఉన్న వారికి ఇచ్చే ఆలోచనలో అధిష్టాన నాయకులు ఉన్నారట.. అలాగే మండలాల వారీగా, గ్రామాల వారిగా కూడా ఒక సర్వే కార్యక్రమం జరుగుతుందనే విషయం ప్రచారంలో ఉంది. ఇందులో కూడా కొత్త వారికి అవకాశం ఇస్తే బావుంటుంది అనే విషయాలు ఉన్నట్లు కొందరు చర్చించు కుంటున్నారు..ఎక్కడ, ఎవరిని ఏ విధంగా పట్టుకుని ప్రయత్నాలు చేస్తే టికెట్ వస్తుందో , ఆ విధానంలో కూడా ప్రయత్నాలు చేస్తున్నారు.. ఎవరికి ఇప్పటి వరకు ఎక్కడ టికెట్ విషయంలో కన్ఫర్మ్ అయిన దాఖలాలు అయితే లేవు..అందరు ప్రయత్నాల్లో ఉన్నారు. ఈ సారి రంపచోడవరం నియోజకవర్గ పరిస్థితి చాలా గట్టిగా ఉంటుంది అంటున్నారు. టికెట్ రేసులో ఎవరికి అదృష్టం వరిస్తుందో వేసి చూడాల్సిందే..

## అంగరంగ వైభవంగా

# శ్రీ ఉప్పలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**-కుటుంబ సమేతంగా విచ్చేసిన ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే కన్నబాబు**



**కాకినాడ రూరల్ , కరప ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):**

మండల కేంద్రమైన కరప గ్రామంలో గ్రామ దేవత ఉప్పలమ్మ అమ్మవారి ఆలయం నిర్మాణం, విగ్రహం పున ప్రతిష్ట ప్రారంభోత్సవం కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. కాకినాడ పార్లమెంటరీ సభ్యురాలు వంగా గీత విశ్వనాథ్, గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు ఏర్పాట్లు చేసిన కోలాటం, తప్పిడి గుళ్ళు, గరగలు సాంస్కృత నృత్యాలు వచ్చిన భక్తులను ఆకట్టుకున్నాయి, పూజా కార్యక్రమంలో భాగంగా పండితులు చేత వేదమంత్రాలు హెూమాలు జరిపించారు. ఎమ్మెల్యే కురసాల కన్నబాబు శ్రీ విద్యా దంపతులు చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ట చేసి అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత విశ్వనాథ్, కురసాల సత్యనారాయణ, రూరల్ జనసేన పార్టీ ఇంచార్జ్ పీఏసీ సభ్యులు పంతం నానాజీ, విచ్చేసి శ్రీ ఉప్పలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు, వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లును దేవాదాయ ధర్మ శాఖ కార్యనిర్వహధికారులు గ్రామస్తులు పర్యవేక్షించారు, అమ్మవారిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో గ్రామస్తులు ఆయా పరిసర గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు.



## అప్పనపల్లి లో ఘనంగా వీరభద్ర స్వామి సంబరం

**మామిడికుదురు.ఫిబ్రవరి05 ప్రభాతవార్త.**

అప్పనపల్లి గ్రామంలో కొలువుతీరిన సాయి వీరభద్ర స్వామి ఆలయం వద్ద ఆదివారం వీరభద్ర స్వామి సంబరం ఘనంగా జరిగింది.తులా గోపాలకృష్ణ ఆధ్వర్యంలో గనిశెట్టి ఈశ్వరరావు పుష్పావతి దంపతులు ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా వైనతేయ గోదావరి నదికి వెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం వద్ద సోలాల పూజతో పాటు జమ్మిచెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు సాయి వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు.



## వైసిపీ తీర్థం పుచ్చుకున్న ఈతకోట జనసైనికులు

**రావులపాలెం, ఫిబ్రవరి 05 (ప్రభాతవార్త) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రావులపాలెం మండలం ఈతకోటకు చెందిన సుమారు ముప్పై మంది జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం గోపాలపురంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్, నియోజకవర్గంలో చిర్ల జగ్గిరెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై గ్రామ వైసిపి నాయకులు యర్రంశెట్టి మధుబాబు, యర్రంశెట్టి కాళికృష్ణల ప్రోత్సాహంతో పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలు కాపాడుకోవాలి

**జగ్గంపేట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.**ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నుండి తమ ప్రాణాలను కాపాడుకోవాలని జగ్గంపేట ఎస్సై విద్యాసాగర్ సూచించారు.జిల్లా ఎస్పీ కె రవీంద్ర బాబు ఆదేశాల మేరకు పెద్దాపురం డి.ఎస్.పి మొగలి వెంకటేశ్వరరావు, జగ్గంపేట సిఐ సూర్య అప్పారావు సూచనల మేరకు జగ్గంపేట పరిసర ప్రాంతాలలో హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విద్యాసాగర్ మాట్లాడుతూ జాతీయ రహదారి పైన, లింక్ రోడ్లలో మోటార్ సైకిల్ ప్రమాదాలు జరిగి తలకు గాయమై ప్రాణాలు కోల్పోతున్నారని హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలు కాపాడుకోవచ్చునని సూచించారు. ఈ మోటార్ సైకిల్ ర్యాలీలో పోలీసు సిబ్బందితోపాటు పలువురు యువకులు పాల్గొన్నారు.యాంకర్: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నుండి తమ ప్రాణాలను కాపాడుకోవాలని జగ్గంపేట ఎస్సై విద్యాసాగర్ సూచించారు.

## కారు డీజిల్ ట్యాంక్ పేలి ముగ్గురికి స్వల్ప గాయాలు

**గండేపల్లి ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):**

మండల కేంద్రమైన గండేపల్లిలోని బ్రహ్మంగారి గుడి సమీపంలో కారును పాత ఇనుప సామాన్లకు గ్యాస్ కట్టర్తో కట్ చేస్తుండగా డీజిల్ ట్యాంక్లో కొద్దిపాటి డీజిల్ ఉండటంవల్ల ఒక్కసారిగా పేలి ప్రమాదానికి కారణమైందని స్థానికులు తెలిపారు. ఆదివారం జరిగిన ఈ ప్రమాద సంఘటనలో గండేపల్లి గ్రామానికి చెందిన ముగ్గురికి గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన నల్లే శివ, దాసరి స్వామి, షేక్ బాషాలు గాయపడ్డారు. కాలం చెల్లిన కారును బ్రహ్మంగారి గుడి సమీపంలో గ్యాస్ కట్టర్తో విడదీస్తుండగా ఈ ప్రమాదం సంబంధించినట్టు తెలిపారు. గాయపడిన వారిని సమీప ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

## అయ్యప్ప స్వామికి పౌర్ణమి పూజలు



**శంఖవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

పవిత్ర మాఘమాసం పురస్కరించుకుని ఆంధ్ర శబరిమలై లో కొలువైన అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మాగా పౌర్ణమి సందర్భంగా స్వామివారి ఆలయంలో ఆలయ చైర్మన్ కె సత్య శ్రీనివాసరావు స్వామివారికి వివిధ రకాల పండ్ల రసాలు తో అభిషేకం పుష్పాభిషేకం జలాభిషేకం నిర్వహించారు అనంతరం స్వామివారిని సుందరంగా అలంకరించి అష్టోత్తర పూజ పంచ హారతులు నిర్వహించారు ఆలయ ఆవరణలో గల యాగశాలలో హోమం నిర్వహించి సూర్య భగవాన్ కి సూర్య నమస్కారాలు చేపట్టారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మాఘమాసం ఎంతో పవిత్రమైందని నోములు వ్రతాలు చేపట్టుకునేందుకు పుణ్యమాసం అన్నారు ప్రత్యక్ష దైవంగా కొలిచే సూర్యనారాయణ మూర్తిని ఆరాధించడం ద్వారా ఆరోగ్యాన్ని పొందవచ్చు అని తెలిపారు అనంతరం భక్తులకు దర్శనం కల్పించి ప్రసాదం వితరణ చేపట్టారు

## పాతాళ భావనారాయణ స్వామికి ఎమ్మెల్యే కన్నబాబు ప్రత్యేక పూజలు..



**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):**

రూరల్ మండలం సర్పవరం క్షేత్రం లో వేంచేసి ఉన్న శ్రీ రాజ్యలక్ష్మి సమేత భావనారాయణ స్వామి ఆలయంలో స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా పాతాళ బావనారాయణ స్వామికి ఆలయంలో మాజీ మంత్రి, గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, శ్రీవిద్య దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారిని కే విజయలక్ష్మి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ చైర్మన్ పుల్లా నారాయణరావు మాట్లాడుతూ అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు. పుల్లాచంద్రరావు ట్రస్ట్ వ్యవస్థాపకులు, వైసిపి నాయకులు పుల్లా చందు, సర్పంచ్ శీలం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ పుల్ల ప్రభాకర్ రావు ఎమ్మెల్యే కన్నబాబుకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. పుల్ల చందు యూత్ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, ప్రఖ్యాత సినీ దర్శకులు కళ్యాణ్ కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు శ్యామలాదేవి వీరభద్ర రాజు, పుల్ల వీర వెంకట సత్యనారాయణ, ఘంటసాల బద్రీనాథ్, వాసంశెట్టి లక్ష్మీ శ్రీను, పులగల మరిడమ్మ, శీలం అప్పారావు , పుల్లా చక్రధర్, పుల్ల సురేంద్ర, వార్డు సభ్యులు పుల్లా నూక రత్నం స్వాములు, రాఘవమ్మ ట్రస్ట్ అధినేత మాగాపు వెంకటరమణ నాని, నాగేంద్ర, శశి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా సి ఐ ఆకుల మురళీకృష్ణ పర్యవేక్షించారు.



## ఘనంగా తణుకు వారి సత్తెమ్మ తల్లి సంబరం



**బిక్కవోలు ప్రభాత వార్త ఫిబ్రవరి 5** బిక్కవోలు మండలం బిక్కవోలు లో భక్తుల కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా పేరొందిన తణుకు వారి సత్తెమ్మ తల్లి సంబరం ఘనంగా జరిగింది. రెండేళ్లకోసారి జరిగే ఈ ఉత్సవాలను తణుకు వంశస్థులు మూడు రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. మొదటి రోజు పంబ నాదపు కళాకారులు అమ్మవారి చరిత్రను వివరించగా రెండోరోజు ఘట రూపంలో ఉన్న అమ్మవారి రూపాన్ని బిక్కవోలు సహా పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు దర్శించి నైవేద్యాలు సమర్పించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా తీన్ మార్ వాయిద్యాలు, డప్పు డ్యాన్సుల, బ్యాండు మేళాల మధ్య జరిగిన ఉత్సవంలో అమ్మవారి వేషధారి ఇచ్చిన బియ్యాన్ని వండుకుని తిన్న సంతానం లేని దంపతులకు సంతానప్రాప్తి కలుగుతుందని ప్రగాఢ నమ్మకం. అలాగే మూడో రోజు తమ కోర్కెల ఫల సిద్ధికై అమ్మ వారి ప్రతిష్టా స్థానంలో ఇంతక్రితం పాతిపెట్టిన నాణాలను భక్తులు చేజిక్కించుకుని మరలా కొత్తగా నాణాలను పాతడం ఆనవాయితీగా వస్తోంది. కాగా అమ్మవారి దర్శనానికి మూడురోజులూ విచ్చేసిన భక్తులకు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తణుకు సూరిబాబు ఇతర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు.

## కేంద్ర బడ్జెట్పై సీపీఎం నిరసన

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

2023- 24 సం. ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ దేశ ప్రజలపై భారాలు మోపుతూ, కార్పొరేట్లకు వరాలు కురిపించే బడ్జెట్ అని సీపీఎం ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో ఆదివారం రాజవొమ్మంగిలో నిరసన తెలియజేసి అనంతరం బడ్జెట్ ప్రతులను దహనం చేశారు,ఈ సందర్భంగా సీపీఎం రంపచోడవరం జిల్లా కార్యవర్గసభ్యులు లోతా రామారావు మాట్లాడుతూ,గిరిజన ప్రాంత వాసులకు,40 కోట్ల మంది కార్మిక వర్గానికి అన్యాయం చేస్తూ కనీస వేతనాల ప్రస్తావని గాని, నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ, ఉపాధి కల్పన గురించి గాని, మూసివేసిన పరిశ్రమలను తెరిపించే ఆలోచన గాని, మహిళల రక్షణకు,ఏజన్సీ ప్రాంత అభివృద్ధికి బడ్జెట్లో నిధులు కేటాయించకుండా దేశం ఏ రకంగా అభివద్ధి చెందుతుందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, మధ్య తరగతి ఉద్యోగులకు అంకెల గారడితో సరిపెట్టారని, పేదలకందించే ఆహార సబ్సిడీలను కోత విధిస్తూ ఐసిడిఎస్కి,మధ్యాహ్న భోజన పథకానికి,ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు తగ్గించారన్నారు. విభజన హామీలు, ప్రత్యేక హౌదా, పోలవరం నిధులు కేటాయించకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరొకసారి అన్యాయం చేశారన్నారు, రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతుంటే 25 మంది ఎంపీలు ఉన్న వైసిపి ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం,రాష్ట్ర ప్రజల అవసరాలను జగన్మోహన్ రెడ్డి ప్రస్తావన చేయకపోవడం దురదృష్టకరమన్నారు, తక్షణమే బడ్జెట్లో పునర్వ్యవస్థీకరించాలని డిమాండ్ చేశారు,లేని పక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు కొండ్ల సూరిబాబు,కె జగన్నాథం, మేలిన రమేష్,జర్తా రాజు, పి లోవరాజు,లోతా అర్జున్, జర్తా అబ్బాయి పాల్గొన్నారు.





## ఎస్వీబీసీ సలహదారుగా జర్నలిస్ట్ దుర్గ నియామకం

**అమలాపురం, పిబ్రవరి 5,ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ ( ఎస్వీబీసీ ) సలహదారుగా సీనియర్ జర్నలిస్ట్ అడపా నాగదుర్గారావు(దుర్గ) నియమితులయ్యారు.ఇటీవల ఎస్వీబీసీ బోర్డు తీసుకొన్న నిర్ణయం మేరకు సీఇవో షణ్ముఖ కుమార్ ఈ ఉత్తర్వులు జారీ చేసారు.ఏడాది కాలం ఈ పదవిలో ఆయన కొనసాగనున్నారు. డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోనకు చెందిన దుర్గ రెండున్నర దశాబ్దాలుకు పైగా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో వివిధ హోదాల్లో పనిచేసారు.ప్రస్తుతం ఫ్రీలాన్స్ జర్నలిస్టా,కాలమిస్ట్ గా పనిచేస్తున్న ఆయన తెలుగు రాష్ట్రాల్లో పెద్దఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.పేద విద్యార్థులుకు ఆదుకొనే శ్రీకృష్ణ దేవరాయ ఛారిటబుల్ ట్రస్ట్ కు,కేపీహెచ్ బీ శ్రీ షిర్డి సాయిబాబా దేవాలయాలకు గౌరవ సలహదారుగా కొనసాగుతున్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కలియుగ వైకుంఠనాధుని భక్తులకు ఎస్వీబీసీ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా దుర్గ అన్నారు.ప్రతిష్టాత్మకమైన ఎస్వీబీసీ ఛానల్ అడ్వైజర్ గా తనను నియమించి స్వామి వారి సేవకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి,టీటీడీ ఇవో ధర్మారెడ్డి,ఛానల్ చైర్మన్ సాయికృష్ణ యాచేంద్ర , బోర్డు సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు .



## రహదారులు దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తాయి

### సర్పంచ్ శాంతవతి

**అయినవిల్లి, ఫిబ్రవరి 5 ( ప్రభాత వార్త ) :**

మెరుగైన రహదారులు దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తాయని అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం సిరిపల్లి గ్రామ సర్పంచ్ కుడపూడి శాంతవతి అన్నారు.ఆగ్రామంలో చిల్లేవారి పేటలో మంజూరైన ఎంపి నిధులు రూ.5 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి ఆదివారం ఆమె భూమి పూజ చేసారు.అనంతరం సర్పంచ్ శాంతవతి మాట్లాడుతూ రహదారుల అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశంగా గుర్తించిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి మార్కెట్లకు, ఆసుపత్రులకు, విద్యా సంస్థలకు రవాణా సౌకర్యం ఉండేలా ఆయా ప్రాంతాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా రోడ్లను అభివృద్ధి పరచాలని ప్రభుత్వం ర్ణయించిందన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిటిసి ఎడ్ల పండు, కుడుపూడి విద్యాసాగర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారికి వెండి చీర బహూకరణ

**రావులపాలెం, ఫిబ్రవరి 05 (ప్రభాతవార్త) :**

రావులపాలెం మండలం కొమరాజులంకలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ వీరేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం లక్ష రుద్రాభిషేక కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన కర్రి ధర్మారెడ్డి, వరలక్ష్మిల కుమారుడు కర్రి రామకృష్ణారెడ్డి, తులసి విజయలక్ష్మి దంపతులు అమ్మవారికి రూ. 3లక్షలతో సుమారు 3 కేజీల వెండితో తయారు చేయించిన వెండి చీరను అందించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి . అమ్మవారికి అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో హోమాన్ని ఏర్పాటు చేసి రామకృష్ణారెడ్డి, విజయలక్ష్మి దంపతులు పూజలు చేశారు. అనంతరం స్వామిఅమ్మవార్లకు లక్ష రుద్రాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామోత్సవం నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.




## ఎక్కడా లేని పెట్రో ధరలు మన రాష్ట్రంలోనే, ఇదేం కర్మ మన రాష్ట్రానికి పెట్రో బాదుడుతో ప్రభుత్వం రాష్ట్రంలో సామాన్యుల నడ్డి విరుస్తోంది...

### బండారు సత్యానందరావు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు

**కొత్తపేట ఫిబ్రవరి5 ప్రభాతవార్త:**దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఏపీలో ప్రభుత్వం పెట్రోల్ ,డీజిల్ పై అధిక పన్ను విధిస్తూ ధరల పెరుగుదలకు కారణం అవుతుందని సత్యానందరావు అన్నారు. కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం గ్రామంలో లిఇదేం కర్మ మన రాష్ట్రానికిలి కార్యక్రమంలో పార్టీ నేతలతో కలిసి సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు రాష్ట్రాలు ఇప్పటికే ఇంధనంపై అమ్మకం పన్ను తగ్గించగా మన రాష్ట్రంలో ఒక్క పైసా కూడా తగ్గించకుండా ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తుంది అన్నారు.. గత ఆర్థిక సంవత్సరంలో పెట్రో ఉత్పత్తులపై రూ. 14,724 కోట్ల ఆదాయం లభించగా ఈ ఏడాది రూ.17000 కోట్లకు పైబడి ఆదాయం చేకూరుతుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొనలేక వాహనదారులు పక్క రాష్ట్రాలకు పారిపోతున్నారని, అమరావతితో పోల్చుకుంటే పుదుచ్చేరిలో లీటర్ పెట్రోల్ రూ.15.71, డీజిల్ 13.28 బెంగళూరులో లీటర్ పెట్రోల్ పై రూ. 9.93, డీజిల్ 12.02 మనకన్నా తక్కువ ధరకు లభిస్తుందని అన్నారు. గతంలో సైకిల్ పై వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులు నేడు చిన్న చిన్న మోటార్ సైకిళ్ళపై వ్యాపారాలు సాగిస్తూ జీవనోపాధి పొందుతున్నారు.. పెట్రో బాదుడు కారణంగా వీరి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయి. ప్రజా సంక్షేమం పట్టని ఈ ప్రభుత్వ వైఖరితో రాష్ట్రానికి ఇదేం కర్మ అంటూ ఉంది వర్గాలు ప్రజలు వాపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకట్రాజు, చిలువూరి సతీష్ రాజు, గెద్దం సుధ, కాయల కాయల జగన్నాధం, కరుటూరి నరసింహ రావు, ముళ్ళపూడి భాస్కరావు, కట్ట లక్ష్మి, తోట రజని, చిటికెన సత్యనారాయణ మరియు క్లస్టర్ ఇంఛార్జీలు బూత్ కన్వీనర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు నాయుడుని కలిసిన బర్లబాబురావు

**కోరుకొండ ఫిబ్రవరి 5(ప్రభాతవార్త)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు ని మంగళగిరి పార్టీ ఆఫీసులో రాజానగరం నియోజకవర్గంతెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల బాబురావు కలిసి 2023జనవరి నెలలో చేపట్టిన పార్టీ కార్యక్రమాలు,ప్రజా సమస్యలు,అధికార పార్టీ చేస్తున్న అవినీతి పై పోరాటం డాక్యుమెంట్ రూపంలోచంద్రబాబుకి ఇవ్వడం జరిగిందని అన్నారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం కార్యక్రమానికి మద్దతుగా లోకేష్ సేవాదళ్ ఏర్పాటు చేయడంపై చంద్రబాబు అంగీకారం పొందినట్టుగా బర్ల తెలియజేశారు.అలాగే రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని పార్టీ కార్యక్రమాలు కార్యకర్తలను కలుపుకొని ముందుకు తీసుకువెళ్లాలని చంద్రబాబ ుఆదేశించినట్టుగా బర్ల బాబురావు తెలియజేశారు.

## అగ్ని ప్రమాద బాధితులుకు ఆర్థిక సహాయం

**శంఖవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



శంఖవరం మండలం, కొంతంగి గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం వలన నిర్వాసితులు అయిన గుమ్మిడి. లక్ష్మి కుటుంబం ను ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి అనూష యాదవ్ పరామర్శించి, వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి, ఆర్థిక సహాయం అందించారు. జరిగిన నష్టం మీద సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే మీకు పక్కా గృహాము ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నైదాన. రఘు, బత్తుల.శివకుమార్, రాయుడు. సత్యనారాయణ, బద్ది.విజయ్, నాగళ్ల శివ కృష్ణ పాల్గొన్నారు.



## కనకదుర్గ ఆలయంలో చండీ హెూమం



**శంఖవరం ఫిబ్రవరి 5 ప్రభాత వార్త** కత్తిపూడి విజయకనకదుర్గ ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పలువురు దంపతులచే చండీ హెూమం ఘనంగా నిర్వహించారు గ్రామంలో బ్రిడ్జి వద్ద గల కనకదుర్గ ఆలయంలో పౌర్ణమి పురస్కరించుకుని చండీ హెూమం నిర్వహించారు. ఆలయ పురోహితులు ది వేదుల నానీ ఆధ్వర్యంలో వేదపండితులు అచ్యుతరామ శర్మ పూజా కార్యక్రమం నిర్వహించారు పూజలో భాగంగా విగ్నేశ్వర పూజ కలశ ప్రతిష్ట మండపారాధన నవగ్రహ నవదుర్గ ఆ వాహనం అష్టోత్తర పూజ హెూమం పూర్ణాహుతి మంత్ర పుష్ప నీరాజనం ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆలయ కమిటీ నిర్వాహకులు గౌతు అర్జీ బాబు మాట్లాడుతూ ప్రతి నెల పౌర్ణమి రోజు అమ్మవారి ఆలయంలో చండీ హెూమం నిర్వహిస్తామని భక్తులు పాల్గొని అమ్మవారి దర్శించుకోవాలని ఆయన కోరారు ఆలయ పూజారి నాని మాట్లాడుతూ 2020 సంవత్సరం లో భక్తులు ఆలయ కమిటీ సూచనల మేరకు కార్తీకమాసంలో చండీ హెూమం తొమ్మిది మంది దంపతులతో ప్రారంభించామని 2021 కార్తీకమాసం తో పూర్తికావడంతో మరల ప్రతి పౌర్ణమికి 11 మంది దంపతులతో ఈ పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పూజ అనంతరం పూజల్లో పాల్గొన్న దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారని తెలిపారు . భక్తుల సహకారంతో ప్రతి శుక్రవారం అమ్మవారి ఆలయంలో భారీ అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాలుగోని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చల్లా సత్యప్రసాద్ రౌతు శివ గౌతు పెద్దకాపు యాగ వీరబాబు గౌతు కనక తో పటు పలువురు దంపతులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## వైసీపీ పార్టీకు భావాన్నారయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ రాజీనామా

### - ఎంఎల్ఏ కన్నబాబు తమను చిన్న చూసారనీ ఆరోపణ

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 5,(ప్రభాతవార్త) :**



గత 15 సంవత్సరాలుగా మాజీ మంత్రి, ఎంఎల్ఏ కురసాల కన్నబాబు వెంట ఉన్న తమను చిన్న చూపు చూసారనీ, దీంతో మనస్తాపం చెంది వైకాపా పార్టీకు రాజీనామ చేస్తున్నామని సర్పవరం భావాన్నారయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్లు పుల్ల శ్రీరాములు (చైర్మన్ శ్రీను) శేషుకుమారి దంపతులు ప్రకటించారు. ఆదివారం సర్పవరం గ్రామంలో వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు వైసిపి పార్టీకు రాజీనామ చేస్తున్నామనీ అన్నారు. సమావేశంలో తాము కురసాల వెంట గత 15 సంవత్సరాల గా నమ్మకంగా ఉన్నామనీ గత 2020 సంవత్సరంలో తమకు భావాన్నారయణ స్వామి దేవాలయానికి చైర్మన్ గా అవకాశం కల్పించారనీ అయితే చైర్మన్ గా ఉన్నా కేవలం తాము భక్తులుగా మాత్రమే ఉన్నామనీ ఎనాడు దేవాలయ పరిపాలనలో తమకు అవకాశం ఇవ్వలేదని, అనేక మార్లు తాము కురసాలకు తమ గోడు చెప్పుకున్నా తమని పెడ చెవిని పెట్టారని అయితే కోవిడ్ సమయంలో సైతం తాము స్వామి వారికి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, గతంలో 2004 నుండి 2010 వరకు సర్పవరం భావన్నారాయణ స్వామి చైర్మన్ గా తాను చేశానని అందువల్లనే తనను గ్రామంలో చాలా మంది చైర్మన్ శ్రీనుగా పిలుస్తారనీ అయితే ప్రస్తుత ఎంఎల్ఏ వైకరి భరించలేక తాము వైకాపా పార్టీ కి రాజీనామా చేశామని పేర్కొన్నారు.తన భార్యా పుల్ల శేశుకుమారి 2020లో భావన్నారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ పదవిలో కొనసాగుతున్న సమయంలో కావాలనే ఉద్దేశ్య పూర్వకంగా తనను పార్టీ నాయకులు ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. చైర్మన్ అనే కనీస గౌరవం, గుర్తింపు లేకుండా ఆలయ కార్య కలాపాలు నిర్వహిస్తున్న ఈ విషయాన్ని రూరల్ ఎమ్మెల్యే కన్నబాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అయినా ఎటువంటి స్పందన ఎమ్మెల్యే నుండి రాలేదని తెలిపారు. నమ్ముకున్న వారికి న్యాయం చేయాలేని నాయుకుడి వద్ద తాము ఉండలేని స్థితి నెలకుందని ఆ ఉద్దేశ్యం తో పార్టీకి రాజనామా చేశామని తెలిపారు.

## ఘనంగా ప్రహ్లాదబాబా విగ్రహావిష్కరణ..

### తోటలపండరి ఆశ్రమంలో ఆధ్యాత్మిక శోభ..





**అల్లవరం, పిబ్రవరి 05, ప్రభాతవార్త:** అల్లవరం మండలం కొమరగిరిపట్నం తోటలపండరి బాబా ఆశ్రమంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.. ఆదివారం రాత్రి ఆశ్రమంలో నిర్వహించిన ప్రహ్లాదబాబా విగ్రహావవిష్కరణకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పొటెత్తారు. భక్తి గీతాలు, సంకీర్తణలు, భజనలు భక్తులు ఆలపించగా ఆధ్యాత్మిక ప్రవచనాలను విని తరించారు. పాతూరి రాంజీ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పలు పూజా కార్యక్రమాలు చేపట్టారు. మానేపల్లి భాస్కరశర్మ, పోచనపెద్ది వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆగమ వేద పండితులు గణపతి హెూమం, సాయి హెూమం, నవగ్రహెూమం, ప్రహ్లదబాబా వేదమంత్రాల మధ్య నిర్వహించారు. రాత్రి ప్రహ్లదబాబా పాలరాతి విగ్రహావిష్కరణ షిరిడీ సాయి, సత్యసాయిబాబా విగ్రహావిష్కరణలు ఘనంగా జరిగాయి. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలనుంచి వందలాదిగా మహిళలు, భక్తులు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకుడు యాళ్ల దొరబాబు, సీనియర్ జర్నలిస్ట్ నడింపల్లి సీతారామరాజు, రామచంద్రరాజు, పద్మనాభరాజు, పిండి వెంకటేశ్వరరావు, యాళ్ల వెంకటానందరం, డాక్టర్ కె.ప్రభాకర్, యాళ్ల బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ వెంకట జగ్గారావుకి సతీవియోగం

### పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

**గండేపల్లి ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట మాజీ సర్పంచ్ ఇనుగంటి వెంకట జగ్గారావు సతీమణి నాగమణి మృతి చెందడంతో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పరామర్శించారు. జగ్గారావు కుమారుడు వైసీపీ నాయకులు ఇనుగంటి గోపాలకృష్ణ ,(గోపి) లను పరామర్శించారు. ఆయనతోపాటు ఎంపిపి చల్లగళ్ళ దొరబాబు,మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందుల చిట్టిబాబు, వైస్ ఎంపీపీ కుంచే రాజా, గ్రామ సర్పంచ్ సురేష్ బాబు, వైసీపీ నాయకులు తుపాకులు సత్తిబాబు, కాకి శ్రీను, జోడా చైతన్య కుమార్, నక్కా వెంకటేశ్వరరావు ( అబ్బు) పాల్గొన్నారు.



## వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారులు

**అమలాపురం, పిబ్రవరి 5,ప్రభాతవార్త** ఇటీవల ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో జరిగిన అండర్19 స్కూల్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు సాదించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన నలుగురు క్రీడాకారులు తమ సత్తాను చాటారు.ఈ పోటీల్లో పి.వందన 81కేజీల విభాగంలో సిల్వర్ మెడెల్ , బి.యశ్వంత్ 66కేజీల విభాగంలో గోల్డ్ మెడెల్, డి. వేణు సాగర్102ం కేజీల విభాగంలో గోల్డ్ మెడెల్ ను గెలుపొంది జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైయ్యారు.అలాగే శ్రీకాకుళం జిల్లా రాజాంలో జరిగిన జేఎన్టీయూ యూనివర్సిటీ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఎం.వీరేంద్ర 89కేజీల విభాగంలో గోల్డ్ మెడలను సాధించి ఆల్ ఇండియా ఇంటర్ యూని వర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైయ్యారు.

ఈ జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన నలుగురు లిఫ్టర్లకు స్థానిక హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ నందు బాడీ బిల్డింగ్ అషోసియేషన్ అధ్యక్షుడు ఒంటెద్దు వెంకన్నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోచ్ డా కంకిపాటి వెంకటేశ్వరరావు, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎనుముల కృష్ణ పద్మరాజు మాట్లాడుతూ కోచింగ్ సదుపాయములను,పోటీల నిర్వహణ లోను,వసతులకు అసోసియేషన్ సహకారం ఉంటాయని తెలిపారు.సభాధ్యక్షులు ఒంటెద్దు వెంకన్నాయుడు మాట్లాడుతూ క్రీడాకారులు మంచి శిక్షణ నైపుణ్యం పొందడానికి అవసరమైన వసతులను సమకూరుస్తామని జాతీయ స్థాయి పోటీల్లో కూడా గెలుపొందే విధంగా శిక్షణను పొందాలని,విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దొమ్మేటి వెంకటరమణ,నగబేరి కృష్ణమూర్తి,ముంగరి ప్రసాదు,చీకురుమీల్లి కిరణ్ కుమార్,మట్టపర్తి సముద్రం,చిక్కం రాజబాబు,బి అప్పన్న,క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రాహుల్‌గాంధీ ద్వారానే రాష్ట్రాభివృద్ధి..



**అల్లవరం, పిబ్రవరి 05, ప్రభాత వార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే సుసాధ్యమవుతుందని అమలాపురం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ అయితాబత్తుల సుభాషిణి అన్నారు. అల్లవరం మండలం మొగళ్ళమూరు శిరగట్లపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సుభాషిణి ఆధ్వర్యంలో హాత్‌సే హాత్ జోడో అభియాన్ యాత్ర కార్యక్రమం ఆదివారం జరిగింది. రాష్ట్ర విభజన హామీలు అమలు, ప్రత్యేకహెూదా రావాలన్నా రాహుల్‌గాంధీ దేశప్రధాని అయితేనే సాధ్యమవుతుందని.. కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో గెలిపించి అధికారం లోకి తీసుకురావాలని గ్రామంలో గోడపత్రికలు అంటించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అయితాబత్తుల కుమార్‌సింగ్, సాధనాల చినసత్యనారాయణ రొక్కాల సత్యనారాయణ, మొల్లేటి వెంకటేశ్వరరావు, చేగోండి సూరిబాబు, కుసుమ కూర్మారావు, రొక్కాల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేసిన అధికారులు

### అడవిని తగలపెడితే కఠిన చర్యలు

**గోకవరం ఫిబ్రవరి 5 ప్రభాత వార్త** గోకవరం మండల ప్రాంతంలో అటవీశాఖ అధికారులు ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేశారు. అటవీ ప్రాంతంలో ఎవరు మంటలు పెట్టకూడదని రాసి ఉంచారు. అటవీ ప్రాంతంలో చాలా చోట్ల అగ్ని ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి.. కొంతమంది బొగ్గులు కోసం, కలప కోసం, చిన్నపాటి జంతువుల కోసం మంటలు పెడుతూ ఉంటారు.దీనివల్ల అటవీ ప్రాంతానికి నష్టం జరుగుతుంది. వచ్చేది వేసవికాలం కావడంతో అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటి నుండి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు..అటవీ ప్రాంతాన్ని అందరు కలిసి రక్షించుకోవాల్సి ఉంది. ఈ విధంగా మంటలు పెట్టి అటవీ సంపదను నాశనం చేయకూడదు.



## ఈ ప్రభుత్వంలోఇసుక దోపిడి, పెట్రోల్ ధరల పెంపు, ప్రజలకు ఇదేం కర్మ, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు ఆరోపణలు

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 5( ప్రభాతవార్త )** ఈ ప్రభుత్వంలోఇసుక దోపిడీ, పెట్రోల్ ధరల పెంపు ప్రజలకు ఇదేం కర్మ అని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు ఆరోపించారు. ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురంలో పార్టీ నేతలతో కలిసి ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్రేయపురం అల్లూరి సీతారామరాజు సెంటర్లో మండల పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ( గబ్బర్ సింగ్) అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత మూడున్నర ఏళ్ల కాలంలో వైయస్ఆర్ సీపీ నాయకులు మధ్యతరగతి ప్రజలు నిర్మించుకునే ఇళ్లకు ఇసుకను అందకుండా చేసి రాజకీయాలను వ్యాపారంగా మార్చారని ఆరోపించారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెంపు కారణంగా సామాన్య మధ్యతరగతి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ ప్రభుత్వంలో రైతులు అన్ని వర్గాల ప్రజలు ఇక్కట్ల పాలవుతున్నట్లు ఆరోపించారు. ఆయన ఆత్రేయపురంలో ప్రధాన వీధుల గుండా ఇదేం కర్మ అనే కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కరటూరి నరసింహారావు, ముళ్ళపూడి భాస్కరరావు, తోటకూర సుబ్బరాజు, ఆత్రేయపురం సర్పంచ్ గద్దం సుధా, మజ్జి సూరిబాబు, టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిలువూరి సతీష్ రాజు, కాయల జగన్నాథం, కట్ట లక్ష్మి, తోట రజిని, చిటికెన సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లుపాల్గొన్నారు.



## చట్టం తనపని తాను చేసే పరిస్థితిలో లేదు: జోగేష్

**అయినవిల్లి, ఫిబ్రవరి 5 ( ప్రభాత వార్త ) :** రాష్ట్రంలో చట్టం తనపని తాను చేసే పరిస్థితిలో లేదని వైఎస్ఆర్ సీపీని ఉద్దేశించి అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర జోగేష్ విమర్శించారు.అయినవిల్లి మండలం అయినవిల్లి లంక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో జోగేష్ పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు చట్టాలను అపహాస్యం చేసే విధంగా వ్యవహరించటం నేరమన్నారు. అధికారులు స్వతంత్రంగా వ్యవహరించలేని పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ప్రభుత్వ సంస్థలు వ్యక్తి గత కక్షలు తీర్చుకునే వాహకాలు కారాదని అన్నారు.అనంతరం జోగేష్ ను పార్టీ తరపున దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెచ్ఆర్డి సభ్యుడు నేదునూరి వీర్రాజు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుడిపూడి బుజ్జి,క్రిష్టియన్ సెల్ అద్యక్షుడు వస్కాశ్యాం, మాజీ ప్రధాన కార్యదర్శి సరెళ్ళ వెంకట సత్యనారాయణ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోర్త సత్తిబాబు,శీలం కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఎంట్రన్స్‌కు ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 5( ప్రభాతవార్త )** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి లో మ్యాజిక్ హౌస్ లో శ్యామ్ జాదు గర్ మాయా ఈ బడి ఆధ్వర్యంలో నవోదయ ఎంట్రన్స్ కు ఉచిత శిక్షణ తరగతులను నిర్వాహకుడు శ్యామ్ ప్రారంభించారు. ఆత్రేయపురం, రావులపాలెం మండలాలకు చెందిన వివిధ గ్రామాలకు చెందిన సుమారు 120 మంది స్క్రీనింగ్ పరీక్ష రాయగా అందులోంచి 25 మందిని ఎంపిక చేసామని వీరికి 10 వారాల పాటు పూర్తి స్థాయి ఉచిత శిక్షణ తరగతులను ఇవ్వనున్నట్లు శ్యామ్ తెలిపారు. ఈ కార్య క్రమం లో శ్రీకాంత్,తేజశ్రీ,అన్నపూర్ణ పాల్గొన్నారు.



NAME CHANGE

I, MADDA VARALAKSHMI,
R/o. Katheru, Sriram Nagar, Rajamahendravaram Urban, East Godavari District, Pin 533105 that I have changed my name from
MADHA VARA LAKSHMI to MADDA VARA LAKSHMI.
Cell No: 9703519161

# మాఘ పౌర్ణమి పుణ్యస్నానాలు

## ఉప్పాడ తీరంలో పోటెత్తిన భక్తులు



**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 5 ( ప్రభాతవార్త) :** మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు ఉప్పాడ సముద్ర తీరంలో పుణ్యస్నానాలు ఆచరించారు. తెల్లవారుజాము నుండే భక్తులు స్నానాలను ఆచరించడానికి బారులు తీరారు. కొత్తపల్లి మండల నుండే కాకుండా పరిసర మండలాలైన పిఠాపురం, గొల్లప్రోలు, సామర్లకోట, పెద్దాపురం, కాకినాడ రూరల్ తదితర మండలాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో స్నానాలు ఆచరించారు. పిఠాపురం నుండి కుంతీ మాధవ స్వామి రాకతో చక్ర స్నానాలు ఆచరించడానికి భక్తులు ఆసక్తి కనబరిచారు. ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్నానాలను ఆచరించారు. తెల్లవారుజామునే తీర ప్రాంతంలో భక్తులు సూర్య నమస్కారాలు ఆచరించారు. స్నానాలు ఆచరించిన వారు పితృదేవతల పేరుతో అరటిపళ్లను అందించారు. తీర ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్తపల్లి ఎస్సై రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తును నిర్వహించారు. తీరం లో స్నానాలు ఆచరించే భక్తులు లోతుగా వెళ్లకుండా ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పంచాయతీ సిబ్బంది తగిన చర్యలు తీసుకున్నారు. ఇటీవల ఉప్పాడ శివారు సుబ్బంపేట సముద్ర తీరంలో అయ్యప్ప స్వామి విగ్రహం లభ్యమవడంతో గ్రామస్తులు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# దండనతో కూడిన విద్యాబోధనతోనే ఉన్నత స్థాయిల్లోకి వెళ్లాం..

### ఎస్ఎస్ సీ తొలి బ్యాచ్ విద్యార్థుల మనోగతం..

**అంబాజీపేట, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త..** గురువంటే భక్తి, భయం... పెద్దలంటే గౌరవంతో మెలిగిన ఆ రోజుల్లో ఉపాధ్యాయులపై పూర్తిగా ఆధారపడి దండనతో కూడిన విద్యాభోధనతోనే ఉన్నత స్థాయిల్లోకి వెళ్ళామని ఎస్ఎస్సీ తొలి బ్యాచ్ (1968-69) విద్యార్థులు తమ మనోగతాన్ని వెల్లడించారు. అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1968-69లో పదవ తరగతి చదివిన ఆ పూర్వ విద్యార్థులు అదే పాఠశాలలో ఆదివారం కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆనాడు విద్య నేర్పిన ఉపాధ్యాయులు ఆకెళ్ల లక్ష్మీనారాయణ, బొరుసు సత్యనారాయణ ల దంపతులకు గురు పూజోత్సవం జరిపి, దుశ్శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి, మెమెంటోలు అందజేసారు. ఈ సందర్భంగా ఆనాటి విద్యార్థులు మాట్లాడుతూ విద్య నేర్వాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులను ఎన్నో విదాలుగా దండించేవారని ( పరిమితికి లోబడి), చదువు బుర్రకెక్కని వారికైనా విద్య నేర్వాలని కావాలనే భయపెట్టేవారన్నారు. ఆనాడు విద్య నేర్చుకున్నవాళ్ళలో చాలా మంది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలలో ఉన్నత ఉద్యోగాలు చేసి,రాజకీయ పదవులు చేపట్టి పదవి, ఉద్యోగ విరమణలు తీసుకున్నామన్నారు. అలాగే వివిద రకాల వృత్తి, వ్యాపారాల్లో స్థిరపడి నేడు విశ్రాంతి తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం తమ నుండి దూరమై అనంతలోకాలకు చేరిన ఆనాటి విద్యార్థులను (మిత్రులను) గుర్తుచేసుకుని, విచార%శీ% వ్యక్తం చేసి,మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి విద్యార్థులు అరిగెల బలరామమూర్తి, డాక్టర్ వీరా ధన్వంతరి,డాక్టర్ బల్లా నరసింహమూర్తి, కడలి సత్యనారాయణ, కందాల మోహనరావు, అరిగెల ప్రసాదరావు, మోహనరావు, విజ్జపు బాబు, ఓలేటి వెంకట్రావు, సికిలే పాపారావు, దయామణి, కొల్లూరి సుభద్ర తదితరులు పాల్గొన్నారు



# పెనుమల్లలో ఇదేంఖర్మ



**కాట్రేనికోన ఫిబ్రవరి5ప్రభాతవార్త** పెనుమల్ల గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ఆదివారం టిడిపి నాయకులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, తెలుగుదేశంపార్టీ వెంట్రు సుధీర్, విత్తనాల వెంకటరమణ, చెల్లి సురేష్, గోకరకొండ గౌరీ పార్వతి సుబ్బలక్ష్మి సత్యనారాయణ, కొండేటి చినబాబు, మాజీ %పీుజ% చీకురుమిల్లి చక్రధరరావు, మాజీ మార్కెటింగ్ డైరెక్టర్ నంద్యాల వెంకటేశ్వరరావు, చెయ్యేరు ఎంపీటీసీ ఉచ్చిల ఆదిలక్ష్మి వెంకట నారాయణ, మండల ప్రధానకార్యదర్శి జనిపల్లి సోమన్న, చీకురుమిల్లి శ్రీనివాసరావు,పెనుమెల్ల, లక్ష్మీవాడ యూనిట్ ఇంచార్జ్ కాండ్రేగుల సత్యప్రసాద్, మట్ట రమేష్, లక్ష్మీవాడ గ్రామకమిటీ అధ్యక్షులు మాగాపు లక్ష్మణ్, ఉప్పూడి గ్రామకమిటీ అధ్యక్షులు బండారు యేసు, దొరబాబు, కొండేటి శ్రీను, కొండేటి వికాస్, కొండేటి సాయి,జంగాశ్రీనివాస్, కముజురాంబాబు ,గంగుమళ్ళ భద్రరావు,మోటేపల్లిచిన్నా తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా పరీక్షలు

**ముమ్మిడివరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** జిల్లాలో ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ వి రవి సాగర్ తెలిపారు అమలాపురం డివిజన్లో ఏడు కొత్తపేట డివిజన్లో 4 రామచంద్రపురం డివిజన్లో 4 పరీక్షా కేంద్రాల్లో 31 59 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కావలసి ఉండగా 30 18 మంది హాజరయ్యారు 141 మంది పరీక్షలకు గైర్హాజర్ అయినట్లు ఆయన తెలిపారు ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు పరీక్షలు జరిగే అన్నారు ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ బొజ్జ రమణశ్రీ ఆధ్వర్యంలో 2 ఫ్లయింగ్ స్క్వాడ్ లు పరీక్షా కేంద్రాలు తనిఖీ చేశారని ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు

# సమాజాన్ని మెరుగుపరిచే విధంగా వార్తలు సేకరించాలి



**జగ్గంపేట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** సమాజాన్ని మెరుగుపరిచే విధంగా వార్తలు సేకరించాలని ఏపీడబ్ల్యూజే నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు అడప వెంకట్రావు, సిహెచ్ రాంబాబు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక శ్రీరామ్ నగర్ లో ఏర్పాటు చేసుకున్న నియోజకవర్గస్థాయి పాత్రికేయుల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిజం పట్ల నిబద్ధతతో విలువలు పెంచుకోవాలన్నారు. ప్రధానంగా ఈ సమావేశంలో విలేకరులు నూతనంగా సభ్యత్వాలు స్వీకరించడం జరిగిందన్నారు. సభ్యుల తీర్మానం మేరకు ప్రతి విలేఖరి బీమా సౌకర్యం పొందాలన్నారు. ఇటీవల ఒక విలేఖరికి జరిగిన ఘటనపై ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకుల స్పందించిన తీరును ప్రత్యేకంగా అభినందిచడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో విలేకరుల పక్షాన ఏపీయూడబ్ల్యూజే మాత్రమే ప్రత్యక్షంగా బలపరుస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు నియోజకవర్గ స్థాయిలో సుమారు 60 మంది సభ్యత్వాలు తీసుకున్నారన్నారు. ఈ సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు అడపా శ్రీనివాస్, కిర్లంపూడి, గోకవరం, జగ్గంపేట, గండేపల్లి మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా నర్శన్న చక్రవారీ స్నానం

సఖినేటిపల్లి, ఫిబ్రవరి 5,ప్రభాత వార్త:అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి తిరు కళ్యాణోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం 8 గంటలకు గరుడ పుష్ప వాహనం పై స్వామి వారి గ్రామోత్సవం జరిగింది. అనంతరం స్వామివారి పెరుమాళ్ ప్రతిమకు అర్చక స్వాములు చక్ర వారి స్నానం గావించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాత్రి 7 గంటలకు ఆలయంలో ధ్వజావరోహణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమాల్లో ఆలయ ఏసీ వి సత్యనారాయణ, ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కలిదిండి గోపాల రాజా బహదూర్,ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి శ్రీనివాస్ కిరణ్, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

లిఅంతర్వేదిలో నేడులి

చ ఉదయం సుప్రభాత సేవ.

చఆర్జిత అభిషేకములు.

చతిరువారాధన.

చబాల భోగం.

చసుదర్శన హెూమం.

చపుష్పక వాహనం పై గ్రామోత్సవం.

చహంస వాహనంపై తెప్పోత్సవం.

చరాత్రి శ్రీ పుష్పోత్సవం.




## వైభవంగా వీరభద్రుడి మహోత్సవం గణేశుల ఇంట

**ముమ్మిడివరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** మాఘమాసం పౌర్ణమి అంటే మహా శివుని అంశతో ఉద్భవించిన వీరభద్రునికి విశిష్టతమైన రోజు, ఈ రోజుని పురస్కరించుకుని పూర్వీకుల నుండి సాంప్రదాయం గా వస్తున్న ఆనవాయితీని అందుకున్న గణేశుల వారి కుటుంభం శ్రీ వీర భద్రుని బోనం, జమ్మి పూజ కార్యక్రమంను మాఘ పౌర్ణమి ఆదివారం శాస్త్రోత్త%శీ%గా నిర్వహించారు. ఈ పవిత్ర పూజా కార్యక్రమంలో గణేశుల బ్రహ్మానందం, సతీమణి శ్మైలా ఉదయ భాను, మరియు సోదరులు వారి సతీమణుల సమేతంగా ఇంటి వద్ద నుండి ఊరేగింపుగా బయలుదేరి విభూది పండ్లకు నది స్నానం చేయించి, జమ్మి చెట్టు వద్ద పూజలు నిర్వహించి అనంతరం బాణాసంచా, బాజా భజంత్రీ మంగళ వాయిద్యాలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు.కార్యక్రమం లో రాష్ట్ర సర్పంచ్ ల సమైక్య డైరెక్టర్ జున్నూరి వెంకటేశ్వరరావు, జున్నూరి సూర్యప్రకాశరావు, చిక్కం సత్తి రాజు, జిల్లా చిన్న పరిశ్రమల అదికారిని బండారు మాధురి గోదాసి నాగేశ్వర రావు, వేగి రౌతు రాజబాబు, సానబోయిన మల్లిఖార్జున రావు, మునిసిపల్ వైస్ చెర్మన్ వి. బోసురాజు, అధిక సంఖ్యలో బంధువర్గం, మరియు భక్తులు పాల్గొన్నారు.

## వంట కాలువలో పందుల మృతదేహాలు

### ఆందోళన చెందుతున్న ప్రజలు



**కాట్రేనికోన ఫిబ్రవరి5ప్రభాతవార్త:**బొబ్బర్లంక- పల్లం కురు ప్రధాన పంట కాలువ లో గత కొన్ని రోజులుగా పందుల మృతదేహాలు దర్శనమిస్తున్నాయి ప్రస్తుతం పందులు గుర్తు తెలియని వైరస్ తో మృత్యువాత పడుతున్నాయి ఇలా చనిపోయిన పందులను వంటకాలవలో వదిలివేయడం వల్ల నీరు కలుషితం ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు నడవపల్లి ఆర్డబ్ల్యూఎస్ ద్వారా కాట్రేనికోన మండలంలోని పలు గ్రామాలకు మంచినీరు సరఫరా జరుగుతుంది ఈ నీరు కూడా సదరు పంట కాలువ నుండి తీసుకుంటారు ఈ నీటిని తాగడం వల్ల తమ కు ఎటువంటి రోగాలు వస్తాయో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు ఇరిగేషన్ అధికారులు సిబ్బంది తక్షణ స్పందించి పంట కాలువలో మృతదేహాలు వేయకుండా అడ్డుకోవాలని సూచిస్తున్నారు.



# ఆలయాల ముఖద్వారానికి భూమిపూజ..

**అంబాజీపేట, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త..** మండలంలోని మాచవరం గ్రామంలో శ్రీ రామ్ ఘాట్లో శ్రీ రామునిచే ప్రతిష్ఠించబడి ప్రసిద్ది చెందిన శ్రీ పార్వతి రాజరాజేశ్వరస్వామి, శ్రీ కందుల మల్లేశ్వర స్వామి, శ్రీ సుబ్రహ్మణేశ్వర స్వామి వార్ల ముఖ ద్వారం నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ ముఖ ద్వారాన్ని అంబాజీపేటకు చెందిన ప్రముఖ కొబ్బరి వ్యాపారులు అప్పన వెంకట్రాజు కుటుంబ సభ్యులు నిర్మిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. ముఖద్వారం ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతలను గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ కొర్లపాట కోటబాబు, అమలాపురం సి ఐ వీరబాబు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, అప్పన శ్యామ్, అరిగెల సూరిబాబు, అప్పన శ్రీను, నాగాబత్తుల వెంకట సుబ్బారావు,సుంకర పేరయ్యానాయుడు, అప్పన శ్రీను, పితాని రామకృష్ణ,దొమ్మేటి రామారావు, కొర్లపాటి గోపి, మహిపాల నానాజీ, మంచాల లోకేష్, సుసర్ల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# అన్నార్తుల ఆకలి తీర్చడం అభినందనీయం..

### ఎంపీపీ దొమ్మేటి..

**అంబాజీపేట, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త..** గుప్పెడు బువ్వ కోసం అలమటిస్తున్న నిరుపేద అన్నార్తుల ఆకలి తీర్చడం ఎంతో అభినందనీయమని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం, అయుర్వేదం, ఫిజియోథెరపీ హస్పటల్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ పేరున అన్నదాన శిబిరాన్ని ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా యోగా గురువు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరుపేదలకు భోజన ప్యాకెట్లను ఆదివారం పంపిణీ చేశారు. సుమారు 350 మంది నిరుపేదలకు, దివ్యాంగులకు మండల పరిషత్ కార్యాలయం, యోగా ఆశ్రమం వద్ద పంపిణీ చేశారు. యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ యోగాశ్రం సభ్యులు, ప్రజల సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ముందు ముందు మరెంతో మందికి ఆకలి తీర్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పితాని వీరాస్వామి,కుడుపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



బిర్యానీ, రకరకాల స్వీట్లను ఇప్పుడు చిన్నచిన్న కుండల్లోనూ విక్రయిస్తున్నారు. ఇటువంటివి డోర్ డెలివరీ తెప్పించుకున్నప్పుడు ఇంట్లో వృథాగా పేరుకుంటున్నాయి అనుకోవద్దు. గృహాలంకరణలో వీటిని వినియోగించి చూడండి. గదిగదికీ కొత్త అందాన్ని తెచ్చినవాళ్లవుతారు.

# వృథాతో అలంకరణ..

ఒకే పరిమాణం ఉన్న కుండలను ఎంపిక చేసి లేత లేదా ముదురు రంగు పెయింటింగ్ వేసి ఆరనివ్వాలి. వీటిలో మట్టి నింపి ఇండోర్, కాక్టస్ వంటి మొక్కలనుంచాలి. ఆ తర్వాత వీటిని క్రాస్‌గా వచ్చేలా రంగురంగుల దారాలు కలిపిన తాడుకు కట్టాలి. ఇప్పుడీ తాడును బాల్కనీ లేదా వరండాలో గోడకు ఓ మూలగా తగిలిస్తే చాలు.



**ఆర్చ్‌లా...** వెడల్పు తక్కువగా, పొడవెక్కువగా ఉన్నచెక్కపై ఆర్చ్‌లా వచ్చేట్లు మూడు చోట్ల రంధ్రాలు చేసిన పొడవైన గొట్టాన్ని వంచి అతికేలా ఏర్పాటు చేయాలి. కుండల్లో మట్టి నింపి ఒకే రకమైన లేదా రెండుమూడు రకాల్లో ఇండోర్ మొక్కలను నాటాలి. వీటిని ఉట్టి తాడు లాంటి దాంట్లో ఉంచి ఆర్చ్‌కు చేసిన రంధ్రాల్లోంచి వరుసగా వచ్చేలా కిందకు వేలాడేలా కట్టాలి. అలాగే కింద ఉన్న చెక్కపైన కూడా ఒక కుండను ఉంచి చుట్టూ అందమైన గులక రాళ్లను సర్దితే చాలు. దీన్ని ఏ గదిలో ఉంచినా అందంగా అనిపిస్తుంది. మొక్కల వల్ల గదుల్లో గాలి శుభ్రపడి ఆరోగ్యాన్ని అందిస్తాయి.

**పెయింటింగ్‌తో..** రెండు మూడు కండలకు ఆకుపచ్చ, నీలం, ఎరుపు వంటి ముదురు వర్ణాల్లో పెయింటింగ్ వేసి ఆర నివ్వాలి. ఆ తర్వాత ప్రతి కుండపై లేత వర్ణాల పెయింట్‌తో చిన్న చిన్న ముగ్గులు లేదా పూల డిజైన్ వేసి ఆరబెట్టాలి. వీటిలో మట్టి నింపి తలా ఒకదాంట్లో మొక్క లుంచి చూడండి. వీటిని భోజనబల్లపై ఉంచినా చాలు. ❑



# ఫొటో దిగిన క్షణాల్లో ప్రింట్ కూడా..

**మనం ఏదైనా ఫంక్షన్‌కో.. శుభకార్యానికో.. వెళతాం. అక్కడ మన స్నేహితులతో, బంధువులతో ఫొటో దిగి.. క్షణాల్లో ప్రింట్ కూడా చేతికి వస్తే ఆశ్చర్యమే కదా..! ఫొటో ప్రింటింగ్‌కు మెషీన్ లెర్నింగ్ సాంకేతికత జోడించి క్షణాల్లో ప్రింట్ తీసుకునే ఇలాంటి సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు 'పీపుల్ ఆఫ్ ప్రింట్స్' వ్యవస్థాపకురాలు నేహా షా. ఫొటోలను సృజనాత్మకంగా, వివిధ రూపాల్లో ప్రింట్ తీయడంతో పాటు గోడలకు డ్యామేజ్ కాకుండా వాటిని అంటించేందుకు వివిధ రకాల మ్యాగ్నెటిక్ ఉత్పత్తులను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో తన బిజినెస్ జర్నీ గురించి తెలుసుకుందాం...**



నేను పుట్టింది ముంబయిలోనే అయినప్పటికీ.. పెరిగిందంతా హైదరాబాద్‌లోనే. నగరంలోని సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాల నుంచి డిగ్రీ పూర్తి చేశాక. నేషనల్ లా స్కూల్‌లో న్యాయవిద్య పూర్తి చేశా. లా చదువుతున్నా ఎప్పటికైనా వ్యాపారవేత్తగా మారాలనే ఆలోచన ఉండేది. అందుకే వ్యాపార నైపుణ్యాలు పెంచుకునేందుకు ఐఎస్‌బితో పాటు బెంగళూరులోని ఐఐఎం నుంచి అంత్రప్రెన్యూర్‌షిప్ కోర్సు చేశా. చదువు ముగిసిన తర్వాత కొన్నాళ్లు పని చేయాలను కున్నా. కానీ నాన్న ఉద్యోగం వద్దని, ఏదైనా సొంతంగా అంకుర సంస్థ ప్రారంభించాలని సూచించారు. ఆయన మాటలతో నేను మరో మార్గం ఎంచుకోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో మధ్యలో ఓ కంపెనీలో ఉద్యోగంలో చేరినా.. నా ఆలోచనలన్నీ వ్యాపారం వైపే ఉండటంతో 9 నెలల్లోనే ఉద్యోగానికి రాజీనామా చేశా.

**అలా మొదలైంది....** ఈ క్రమంలో ఎక్కువ ఖర్చుతో, ఏదైనా వినూత్నంగా ఉండే వ్యాపారం ప్రారంభించాలనుకున్నా. 2009లో హైదరాబాద్‌లో పిల్లలకు సమ్మర్ క్యాంపుల నిర్వహణ చేపట్టా. నగర వ్యాప్తంగా 25 కేంద్రాలు నడిపాను. అయితే ఈ విషయాలపై అంతగా అనుభవం లేకపోవడంతో.. ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో తెలియక ఇబ్బందిపడ్డా. రెండేళ్లపాటు నిర్వహించి తర్వాత విరమించుకున్నా. అనంతరం కార్పొరేట్ గిఫ్టింగ్ వ్యాపారం ప్రారంభించాను. ఈ క్రమంలో కొన్ని ఈవెంట్స్‌కు వెళ్లినప్పుడు అక్కడ కొంతమంది ఫొటోలు తీసుకుని, వెంటనే వాటి ప్రింట్ కూడా కావాలనుకోవడం గమనించాను. ఈ నేపథ్యంలో ఫొటో తీసిన క్షణాల్లోనే ప్రింట్ తీసుకునే సౌకర్యం ఉంటే బాగుంటుంది కదా.. అనే ఆలోచన వచ్చింది. ప్రస్తుతం మొబైల్ ఫోన్లలో మంచి నాణ్యతతో కూడిన కెమెరా ఉంటోంది. అలాగే పిల్లల నుంచి వృద్ధుల వరకు వాట్సాప్ వినియోగం తెలుసు. ఫోన్‌లో ఫొటో తీసుకుని.. దాన్ని వాట్సాప్ చేస్తే చాలు.. ప్రింట్ అయ్యేలా సాంకేతికత రూపొందించాలనుకున్నా. ఈ క్రమంలో కొంతమంది ఫ్రెండ్స్‌తో కలిసి, మెషీన్ లెర్నింగ్ సాంకేతికతను ఉపయోగించి.. సాధారణ ప్రింటర్‌నే స్మార్ట్ ప్రింటర్‌గా రూపొందించాం. దీని సాయంతో ఫోన్‌లో తీసుకున్న ఫొటోను నేరుగా.. నిర్దేశిత నంబరుకు వాట్సాప్ చేస్తే చాలు ప్రింటర్ నుంచి ప్రింట్ వస్తుంది. ప్రత్యేకంగా ఒక వ్యక్తిని కేటాయించి ప్రింట్ చేయించాల్సిన అవసరం ఉండదు. అలాగే దీనికోసం ఎలాంటి యాప్స్ ఇన్‌స్టాల్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేసే ఫొటోలు సైతం క్షణాల్లోనే ప్రింట్ తీసుకోవచ్చు.




**వివిధ నగరాల్లో......** పార్టీలు, ఫంక్షన్లు.. ఇలా వివిధ సందర్భాలలో వాటిని నిర్వహించే వ్యక్తులు మమ్మల్ని సంప్రదించినప్పుడు ఈ పిఒపి ప్రింటర్‌ని ఆ వేదికగా ఏర్పాటుచేస్తాం. ఉపయోగించే సమయాన్ని బట్టి ఛార్జీలు వర్తిస్తాయి. ఒకవేళ వినియోగదారుల వద్ద సాధారణ ప్రింటర్ ఉన్నా దానికి మా టెక్నాలజీని అనుసంధానించి వాట్సాప్ సహాయంతో ఫొటోలు ప్రింట్ చేసుకునేలా కూడా పిఒపి సాంకేతికతను అభివృద్ధి చేశాం. కరోనా సమయంలో కొన్నాళ్లు ఇబ్బందులు ఎదుర్కొన్నా.. ప్రస్తుతం దేశంలోని వివిధ నగరాల్లో జరిగే ఈవెంట్స్ నుంచి పిలుపు అందుకుంటున్నాం. పెళ్లిళ్లలో ఫొటోగ్రఫీ కోసం లక్షల కొద్దీ డబ్బు ఖర్చు పెట్టలేని వారికి మా పిఒపి టెక్నాలజీ చక్కటి ప్రత్యామ్నాయం అని చెప్తా.

**ప్రింట్లు ఎందుకన్నారు?** తొలుత వీహబ్‌లో కొంతకాలం ఇంక్యుబేట్ అయ్యాక సికింద్రాబాద్‌లో కార్యాలయం ప్రారంభించా. మొదట్లో ఆర్థిక వనరుల సమీకరణకు చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తూ ముందుకు వెళ్లాను. ప్రస్తుతం నలుగురం కలిసి పని చేస్తున్నాం. నెలకు సుమారు 500 ఆర్డర్ల వరకు వస్తున్నాయి. వ్యాపారం ప్రారంభించిన మొదట్లో ఫొటో ప్రింటింగ్ అనేసరికి ఈ రోజుల్లో ప్రింట్లు ఎవరు తీసుకుంటారనే మాటలు వినిపించాయి. కానీ వివిధ ఈవెంట్లలో పాల్గొన్నప్పుడు వందల సంఖ్యలో ఫొటోలు తీసుకునేవారు. అప్పటికప్పుడు ఇచ్చిన ప్రింట్స్ చూసుకుని మురిసిపోయేవారు.

**అవే మా ప్రత్యేకతలు....** ప్రస్తుతం మా పిఒపి సాంకేతికత సహాయంతో ఫొటోలను మినీ కార్డులు, పోస్ట్ కార్డులు, క్యాలెండర్లు, కాన్వాస్ ఫొటోల రూపంలో ప్రింట్ తీస్తున్నాం. అలాగే వినియోగదారుల అభిరుచికి తగ్గట్టుగా ఫొటోలను వివిధ డిజైన్లలో కస్టమైజ్ చేసిస్తాం. వీటితో అలాగే వినియోగదారుల అభిరుచికి తగ్గట్టుగా ఫొటోలను వివిధ రకాల మ్యాగ్నెటిక్ ఉత్పత్తులను కూడా అందుబాటులోకి తీసుకొచ్చాము. వీటిని ఉపయోగించడం ద్వారా గోడలకు మేకులు కొట్టాల్సిన అవసరం ఉండదు. ఫలితంగా గోడలు పాడవకుండా ఉంటాయి. భవిష్యత్తులో పిఒపి సాంకేతికతను మరింత విస్తరించాలని ఆశిస్తున్నాం. ❑

# మోచిప్పల నలుపు



**మృదువుగా కనిపించే చేతుల వెనుక మోచేయి కూడా అదే రంగులో ఉంటేనే చూడటానికి బాగుంటుంది. అలాకాక నల్లగా ఉంటే కాస్త ఎబ్బెట్టుగా అనిపిస్తుంది. మోచిప్పల నలుపు డ్రస్ అందాన్ని తగ్గిస్తుంది. దీన్ని తగ్గించే కొన్ని చిట్కాలివి...**

**కారణాలు :** చర్మంలోని మృతకణాలు ఒక్కచోట చేరిపోవడం, హైపర్ పిగ్మెంటేషన్ లేదా సూర్యకిరణాల ప్రభావం వల్ల కూడా అక్కడి చర్మం నలుపుగా మారుతుంది. కుటుంబనియంత్రణ మాత్రం వినియోగం, గర్భం దాల్చడం లేదా సొరియాసిస్ వంటి చర్మవ్యాధుల వల్ల ఈ సమస్య ఎదురవుతుంది. దీన్ని సహజసిద్ధమైన వాటితోనే పోగొట్టొచ్చు.

**కలబంద గుజ్జుతో..** రోజుకి రెండు సార్లు తాజాగా తీసిన కలబంద గుజ్జును లేపనంలా రాసి అరనివ్వాలి. 20 నిమిషాల తర్వాత చన్నీటితో శుభ్రం చేస్తే చాలు. క్రమేపీ నలుపు తగ్గుతుంది. చర్మాన్ని మెరిసేలా చేసే గుణాలున్న వంటసోడాను చెంచాడు తీసుకుని అందులో కొంచెం నీటిని కలిపి, ఈ మిశ్రమాన్ని నలుపు ఉన్నచోట రాసి పావుగంట తర్వాత కడిగితే చాలు. ఆ నలుపుపోతుంది. ❑

# కథలు చెబుతున్నారా ?



**ఒకప్పుడు పిల్లలకి తినిపించాలన్నా, నిద్ర పుచ్చాలన్నా, అలక తీర్చాలన్నా అమ్మలు బయటకు తీసే అస్త్రమిదే. ఇంకా.. అమ్మమ్మ, తాతయ్యలుంటే వాళ్లతో బోలెడు కబుర్లు చెప్పేస్తుంటారు. ఇవన్నీ ఒకప్పటివని తీసి పారేయకండి. వాళ్ల మానసిక పరిణతిపై ప్రభావం చూపే గొప్ప మార్గాలంటున్నారు నిపుణులు.**

చిన్నారుల్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలంటే వాళ్లకి ఊహ తెలిసిన ప్పటి నుంచి చక్కటి నీతి కథలు చెబుతుండాలి. అవి ఆలోచింప జేయడంతోపాటు ఆచరించాలన్న ప్రేరణనూ కలిగిస్తాయి. ▸ స్కూల్లో ఎవరు నీ స్నేహితులు? ఏ టీచర్ అంటే ఇష్టం? ఎందుకిష్టం? ఫలానా కథ/సినిమా ఎందుకు నచ్చింది - ఇలా సిసింద్రీల ఆసక్తుఉ, అభిరుచులు గురించిన ప్రశ్నలు అడగాలి. ఇది వాళ్లలో ఉత్సాహాన్ని నింపడంతోపాటు లోతుగా ఆలోచించే తీరును అలవాటు చేస్తుంది. ▸ కొత్త విషయాలను విన్నప్పుడు చిన్ని బుర్రల్లో సందేహాలు సహజమే! అలాంటప్పుడు విసుక్కోకుండా జవాబులు చెప్పండి. అప్పుడే వాళ్ల ఊహాశక్తి విస్తృతమవుతుంది. ప్రశ్నించే తీరూ అలవాటవుతుంది. పిల్లలకు ఊహాశక్తి ఎక్కువ. వాళ్లు చంద్రమండలంలో స్కిప్పింగ్ ఆడగలరు. పాతాళంలో హెలికాప్టర్ నడపగలరు. మీతో పంచుకుంటుంటే వినండి. చిన్నచూపు చూడకండి. దేన్నైనా పంచుకునే మనస్తత్వం అలవాటయ్యేది ఇక్కడే. ▸ పిల్లల ముందు బంధుమిత్రులను విమ ర్శించడం, చులకన చేయడం వద్దు. వాళ్లూ అదే తీరు అలవాటు చేసుకుంటారు. చిన్న చిన్న సమస్యలు చెప్పి.. అయితే ఏం చేస్తావని అడగండి. వాళ్ల మేధస్సు, ఆలోచనా పరిధి పెరుగుతాయి. ❑

# పోహారోటీ



**అటుకులు, జొన్నపిండి పోహారోటీ - ఆమ్లెట్ రోల్స్**

తయారీ రోటీ, ఆమ్లెట్ తిని బోర్ కొట్టింది! ఇలా వెరైటీగా అటుకులు, జొన్నపిండితో రొట్టె చేసుకుని.. ఆమ్లెట్ రోల్స్ చేసుకుని తింటే టేస్ట్‌అదిరిపోద్ది.

**పోహా రోటీ-ఆమ్లెట్ రోల్స్.....** కావలసినవి: గుడ్లు-3, అటుకులు- 2 కప్పులు. జొన్నపిండి-పావు కప్పు, నెయ్యి-టేబుల్ స్పూన్, గోరువెచ్చని నీళ్లు-సరిపడా, ఉప్పు-తగినంత, నూనె-సరిపడా.

**తయారీ....** ముందుగా అటుకులు మెత్తగా మీక్సి పట్టుకోవాలి.
▸ జొన్నపిండి, ఉప్పు, నెయ్యి వేసుకుని, గోరువెచ్చని నీళ్లను కొద్దికొద్దిగా కలుపుకుంటూ.. ముద్దలా చేసుకోవాలి.
▸ 15 నిమిషాల పాటు పక్కన పెట్టుకుని, తర్వాత చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి.
▸ ఆ ఉండలను చపాతీల్లా ఒత్తుకోవాలి.
▸ పాన్‌పై సరిపడా నూనె వేసుకుని ఇరువైపులా దోరగా వేయించుకోవాలి.
▸ ఒకవైపు ఆమ్లెట్ వేసుకుని.. సర్వ్‌చేసుకునే ముందు. నచ్చిన మసాలా క్రీంతో రోల్స్ చేసుకుంటే రుచిగా ఉంటాయి. ❑

# ఓట్స్‌తో బరువు తగ్గండి !

**కావలసిన పదార్థాలు :** ఓట్స్: 4/4 కప్పులు , చియా సీడ్స్: 1 టేబుల్ స్పూను, వెన్న తీసిన పాలు: 1/2 కప్పులు, పెరుగు/గ్రీక్ యోగర్ట్ : 2 టేబుల్ స్పూన్లు , తేనె : 1 టేబుల్ స్పూను , తురిమిన క్యారట్ : 1/2 కప్పులు, దాల్చిన చెక్క పొడి : 1/4 కప్పులు, ఎండు ద్రాక్ష : 1 టేబుల్ స్పూను , వాల్‌నట్స్ : 1 టేబుల్ స్పూను.



**తయారీ విధానం :** ఒక గ్లాస్ జార్‌లో ఓట్స్, చియా సీడ్స్ వేయాలి. అందులో పాలు, పెరుగు, తేనె, దాల్చిన చెక్క పొడి వేసి, తురిమిన క్యారట్ వేయాలి. చివరగా ఎండు ద్రాక్ష, వాల్‌నట్స్‌తో గార్ని ష్ చేయాలి. ఈ గ్లాస్ జార్‌ను రాత్రంతా ఫ్రిజ్‌లో ఉం చితే ఉదయాన్నే హెల్దీ మరియు టేస్టీ బ్రేక్‌ఫాస్ట్ రెడీ..!

ఇందులోని దాల్చిన చెక్క బదులు చాకో చిప్స్‌నీ, ఎండు ద్రాక్ష, వాల్ నట్స్ బదులు బాదం,పిస్తాలనీ, క్యారట్‌కి బదులుగా అరటి పండునీ చేరిస్తే మరో ఓవర్ నైట్ ఓట్స్ రెసిపీ సిద్ధం..

**ఓవర్ నైట్ ఓట్స్ ప్రత్యేకత ...**
● ఎన్నో పోషక విలువలతో పాటు ఓట్స్ ఫైబర్‌లను అధికంగా కలిగి ఉంటుంది. వీటిలోని ప్రొటీన్లు శక్తికీ, ఫైబర్‌లు మెటబాలిజం మెరుగు పరచడానికి సహాయ పడతాయి. ● చియా సీడ్స్‌లోని ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు అధిక బరువును తగ్గిస్తాయి. ● పాలు ఎముకలను దృఢంగా ఉంచుతాయి, ● పెరుగు శరీరానికి కావలసిన ప్రొటీన్లు, కాల్షియం అందించడంతో పాటు, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ● తేనె, ఐరన్ కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ఆవశ్యక ఖనిజాలనూ కలిగి ఉంటుంది,బ్రేక్‌ఫాస్ట్‌లో మంచి పోషకాలను తీసుకోవడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాకుండా సీజనల్‌గా దొరికే పండ్లను, డ్రైఫ్రూట్స్‌ను ఇందులో చేర్చడం వల్ల అద్భుతమైన లాభాలు పొందవచ్చు. ❑

## చెలి చిట్కా

**బల్లపై పడిన క్యాండిల్ మైనం తొలగాలా? అయితే ఇలా చేసి చూడండి. అది పడిన చోట పేపర్ వేసి దానిపై ఐరన్ బాక్స్‌తో వేడయ్యాక కొద్దిగా రుద్దండి. మైనమంతా కరిగి కాగితానికి అతుక్కుంటుంది.** ❑



# శివతాండవమంటే..



యావత్ విశ్వానికి లయకారకుడు పరమేశ్వరుడు. శివ అంటే సంతోషం లేదా శుభకరం. ఓం, శివ అనే పదాలకు అర్థం ఒకటే. మాండుక్య ఉపనిషత్‌లో శాంతమ్ శివమ్ అద్వైతం అని ఉంది. దేశంలో శివారాధన వేల సంవత్సరాలుగా పరంపరంగా కొనసాగుతోంది. శివుడిని లింగ రూపంలో ఎక్కువగా చూస్తుంటాం. శైవ సంప్రదాయంలో శివునికి 25 కంటే ఎక్కువ రూపాలు ఉన్నాయని తెలుస్తోంది. పరమేశ్వరుడు ఎర్రటి శిరోజాలతో హిమాద్రిపై చేసే నృత్యమే శివతాండవం. శివుని డమరుకం నుంచి వెలువడ్డ శబ్దాలే భాషగా మారిందంటుది సనాతనధర్మం. శివతాండవంలో ఉదయించే సూర్యుడు, సముద్రపు ఘోష, గ్రహాల భ్రమణం, పళయకాల ఉరుములు, మెరుపుల ధ్వనులుంటాయి.



ఆయనకున్న నాలుగు చేతులు నాలుగు దిక్కులను సూచిస్తాయి. భగవంతుడు సర్వాంతర్యామి. భగ వంతుని చేతులలో ఒక దానిలో డమరుకం ఉంటుంది. దీని ద్వారా నాదం వెలువడుతుంది. అందుకే తత్వశాస్త్రంలో ఉమాపతిని నాద బ్రహ్మణ అంటారు. మరోచేయి అర్ధచంద్రముద్రలో కనిపిస్తూ జ్వలించే అగ్నిని కలిగివుంటుంది. అగ్ని అన్నింటిని దహించివేస్తుంది. మరోచేయి అభయ ముద్రలో ఉంటుంది. సమస్త ప్రాణికోటికి అభయాన్ని స్తుంది. మరో చేయి స్వామి పాదాలను సూచిస్తుంది. ఆయన చరణాలను నమ్ముకుంటే చాలు రక్షణ లభిస్తుంది. శివతాండవం లోక సంక్షేమాన్ని కోరి చేసే నాట్యం. కాల్పనిక మాయలో ఉన్న మన జీవితాలను విముక్తి చేస్తుంది. ఆ నృత్యంతో అంధకారంతోపాటు లోక కంటక శక్తులు నశిస్తాయి. ప్రాణులు జ్ఞానశుద్ధి సాధించాలంటే చుట్టూ ఉన్న అజ్ఞానం నశిం చాలి. అందుకే ఆ పరమేశ్వరు ని తాండవం తో చీకట్లు తొలగి పోతాయి.

ఆధ్యాత్మికం

# వంటగ్యాస్‌తో జాగ్రత్తలు





▸ గ్యాస్ స్టవ్ వద్ద కిరోసిన్, కట్టెలపొయ్యి కిరోసిన్ స్టౌ పెట్రోలు వగైరా ఇంధనాలు పెట్టకూడదు.
▸ స్టౌవ్ రెండున్నర అడుగుల ఎత్తయిన బల్లపైకాని, రాతితో కట్టిన అరుగుపైగాని పెట్టాలి. స్టౌవ్ పెట్టుకొనే స్టాండుతో సహా ఉపయోగించడం మంచిది. సిలిండర్‌ని స్టౌ వున్న బల్లకింద కాకుండా పక్కగా రెండు అడుగుల దూరంలో ఉంచడం మంచిది. అగ్గిపుల్ల కాల్చి పారేసేటప్పుడు మంట ఏర్పడే ప్రమాదం ఉంది కాబట్టి సిలిండర్ని ఎప్పుడూ నిలబెట్టి ఉంచాలి పడుకోబెట్టడం పక్కకు వొరిగించటం చేయరాదు.
▸ చాలామంది రెగ్యురేటర్ స్విచ్ వదిలి స్టౌవ్‌నే, కట్టేస్తారు ఇది తప్పు ఎందుచేతనంటే కట్టివేసినంత మాత్రాన గ్యాస్ ఆగదు రెగ్యులేటర్ కూడా కట్టివేయాలి. కొంతమంది స్టౌను అలాగే విడిచి రెగ్యులేటర్ నాబ్ మాత్రం కట్టేస్తారు. ఈ పద్ధతి ప్రమాదకరం.
▸ ఒకవేళ రబ్బరు ట్యూబ్ ఎలుకలు కొరికినా, మెత్తబడినా, లీక్ అయినా మనకు తెలియ కుండా గ్యాసు బయటకు వచ్చినప్పుడు అగ్గిపుల్ల గీస్తే గదిలోనున్న గ్యాస్ అంటుకొని మండే ప్రమాదం ఉన్నది.
▸ సిలిండర్ని ఎప్పుడూ మీరే ఊడదీయకూడదు. ఊడదీసినా దొర్లించకూడదు. ఏదైనా లోపం ఉన్నట్లు అనిపిస్తే డీలర్‌కి తెలియ చేయాలి. వారు మెకానిక్‌ను పంపుతారు.
▸ ప్రతి మహిళ తప్పకుండా వంటగది దగ్గర ఒక బకెట్‌గాని, ఒక కెజీ నిప్పునార్పే యంత్రంగాని ఉంచుకోవాలి.
▸ స్టౌవ్ వెలిగించేటప్పుడు అగ్గిపుల్లకన్నా లైటర్ వాడకం శ్రేయస్సు. వంటగదిలోకి వెళ్లగానే గ్యాసు వాసన వచ్చినట్లయితే ఎక్కడ లీక్ అవుతున్నదో చూద్దాం అని అగ్గిపుల్ల, లైటర్ వెలిగించకూడదు. లైట్ వేయకూడదు. అలా చేస్తే గ్యాస్ మండే ప్రమాదం ఉంది అందువల్ల వెంటనే డీలరుకు కబురు చేయడం మంచిది. ❑



# దేశంలో 94 కోట్లకుపైబడిన రిజిస్టర్డ్ ఓటర్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** భారత్‌లో 1951నుంచి పరిశీలనచేస్తే ఆరురెట్లు ఓటర్లు పెరిగారు. తాజాగా ఓటర్లజాబితాలను రిశీలిస్తే 94 కోట్లమందివరకూ ఉన్నట్లు తేలింది. ఈ ఏడాదిజనవరి ఒకటవ తేదీనాటికి మొత్తం దేశంలోని ఓటర్లు 94,50,25,694 మంది ఉన్నట్లు కేంద్ర ఎన్నికలసంఘం ప్రకటించింది. ఏటికేడాది కొత్తగా రిజిస్టరు అవుతున్న ఓటర్లసంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఈ ఏడాది ఇప్పటివరకూ భారత్‌లో మొత్తం రిజిస్టరు అయిన ఓటర్లు 94.50 కోట్లమందివరకూ ఉన్నట్లు తేలింది. అయితే వీరిలో మూడోవంతు మంది వారి ఓటు హక్కును వినియోగించు కోవడం లేదని తేలింది. గత లోక్‌సభ ఎన్నికల్లో కూడా వీరంతా ఓటు హక్కు వినియోగించు కోలేదు. దీనితో ఎన్నికల సంఘం అవగాహన సదస్సులు నిర్వహించి ఓటర్లను పోలింగ్‌కేంద్రాలవైపు రప్పించే కార్యాచరణను అమలుచేసింది. 1951లో మొట్టమొదటి సార్వత్రిక ఎన్నికలకు రూపొందించిన ఓటర్ల జాబితా కేవలం 17.32కోట్లు మాత్రమే ఉన్నారు. వీరిలో 45.67 శాతంమంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. భారత్‌కు అప్పుడే స్వాతంత్ర్యం వచ్చినతర్వాత నిర్వహించినమొట్టమొదటి ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగం 45.67శాతం మాత్రమేనని తేలింది. 1957 ఎన్నికల్లో రిజిస్టరు ఓటర్లు 19.37 కోట్లకుపెరిగారు. 47.74 శాతంమంది వీరిలో వారి ఓటుహక్కు వినియోగించుకున్నారు. రానురాను ఓటర్లలో చైతన్యం పెరిగింది. ఇటీవలికాలంలో 75శాతం కూడా పోలింగ్ జరిగనట్లు వస్తున్న వార్తలు లేకపోలేదు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో సుమారు 30 కోట్లమంది ఓటర్లు పోలింగ్‌బూత్‌లవైపునకు రాలేదని తేలింది. పట్టణప్రాంతాల్లోని ప్రజలు, యువత, వలస జీవులు ఈ 30 కోట్ల మిస్సింగ్ ఓటర్లలో ఉన్నారు. ఇటీవలజరిగిన గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీఎన్నికల్లో పట్టణప్రాంతాల్లోనే ఎక్కువ ఓట్లు పోల్‌కాలేదని తెలుస్తోంది. ఇక వలసజీవులకోసం వారి పేర్లు ఓటర్ల జాబితాల్లో వారి సొంతరాష్ట్రాల్లో ఉన్నాయి. వివిధ కారణాలతో వారంతా స్వరాష్ట్రాలకు వెళ్లి ఓటుహక్కు విని యోగించు కోలేక పోతున్నారు. ఇటువంటి వారికోసమే ఎన్నికల సంఘం రిమోట్ వోటింగ్ టెక్నాలజీ ప్రవేశ పెట్టాలని ప్రతి పాదిం చింది. అయితే రాజకీ యంగా ఏకాభి ప్రాయ సాధన 1962 ఎన్నికల్లో 50శాతం దాటింది. 55.42శాతం ఓటు హక్కు వినియోగించు కున్నారు. 21.64 కోట్లమంది ఓటుహక్కు వినియోగించుకున్నట్లు తేలింది. 2009లో 71.70మంది ఓటర్లలో 58.21శాతం మంది ఓటుహక్కు విని యోగించుకున్నారు. 2014 ఎన్నికల్లో ఓటర్లు 66.44శాతం మంది ఓటుహక్కువినియోగించుకోగా మొత్తం రిజిస్టరు ఓటర్లు 83.40 కోట్ల వరకూ ఉన్నారు. ఇక 2019 సార్వత్రిక ఎన్నికల్లో 91.20 కోట్లమంది రిజిస్టరు ఓటర్లలో కేవలం 67.40శాతం మాత్రమే ఓటుహక్కును వినియోగించుకున్నారు.

**ఓటుహక్కు వినియోగంచుకోని ఓటర్లు 30 కోట్లు**

**అవగాహన పెంచేందుకు ఎన్నికల సంఘం కసరత్తులు**

# మోడీపై బిబిసి డాక్యుమెంటరీ నిషేధం

## 500మందికిపైగా మేధావులు విద్యావేత్తల నిరసన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5:** దేశంలో సుమారు 500 మందికిపైగా శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు ప్రధానిమోడీపై బిబిసి రూపొందించిన లఘుచిత్రాన్ని నిషేధించడంపై తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. ఈ చర్యలు భారత సార్వభౌమత్వాన్ని, సమైక్యతను తక్కువగా అంచనావేయడమేనని డాక్యుమెంటరీని పరిశీలనపేరిట నిషేధించడం తగదని వారు పేర్కొన్నారు. రెండు భాగాలుగా వచ్చిన డాక్యుమెంటరీని తొలగించడం భారత పౌరుల స్వేచ్ఛ హక్కులను హరించడమే అవుతుందని వారన్నారు. ఇండియా ది మోడీ క్వశ్చన్‌పేరిట రూపొందించిన ఈ డాక్యుమెంటరీలో గోద్రా అల్లర్ల సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. అందుకే బిజెపి ప్రభుత్వానికి కోపం రప్పించిందని నిపుణులు పేర్కొంటున్నారు. వర్సిటీ పాలకవర్గాలు కూడా ఈ డాక్యుమెంటరీప్రదర్శనపై ఆంక్షలు విధించడం అర్థరహితమని పేర్కొన్నారు. విద్యారంగంలోని స్వేచ్ఛను, మౌలిక సూత్రాలను ఈ చర్యలు ఉల్లంఘించాయని, వర్సిటీలు బహిరంగ చర్చలకు తెరతీయాలని, సోషల్, రాజకీయరంగాలపై ప్రశ్నలు సంధించాలనిసూచించారు. ప్రజాస్వామ్య సమాజం సవ్యరీతిలో వెళుతున్నదీ లేనిదీ వారే ప్రశ్నించాలన్నారు. యూనివర్సిటీలు కొందరి అభిప్రాయాలను వైఖరులను స్తంభింపచేసే హక్కులు అధికారాలు లేవని, కేవలం ప్రభుత్వ ఆదేశాలమేరకే జరిగినట్లు భావించాల్సి వస్తుందన్నారు. బిబిసి డాక్యుమెంటరీ ఎలాంటిప్రాథమిక కొత్త అంశాలను లేవనెత్త లేదని, 2002లో జరిగిన సంఘటనలనే ప్రస్తావించిందని, ఇప్పటికే జాతీయ మానవ హక్కుల కమిషన్ ఒక ముగింపు ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ అల్లర్లను అణిచివేయడంలోఘోరంగా విఫలం అయిందని చెప్పిందని గుర్తుచేసారు. ప్రజలకు రాజ్యాంగంప్రసాదించిన హక్కులను పరిరక్షించడంలో రాష్ట్రం స్థూలంగా విఫలం అయిందని ప్రకటించిందని, గోద్రా విషాదంనుంచి ఈ హింస కొనసాగుతూనే ఉందని, కొన్నివారాలపాటు కొనసాగిందని పరిశోధకులు, చలనచిత్ర నిర్మాతలు, మానవహక్కుల కార్యకర్తలు కూడా ఇదేవిధమైన అభిప్రాయాలు ప్రకటించారన్నారు. ఈ అల్లర్లను



ప్రేరేపించినవారు ఎప్పటికీ ఇప్పటికీ కూడా చట్టపరిధిలోనికి రాలేదని, ఇది ఎంతో బాధ్యతారాహిత్యమని వారన్నారు. బిబిసి డాక్యుమెంటరీలో లేవనెత్తిన ప్రశ్నలు ఎంతో ముఖ్యమైనవని ఈ చిత్రాన్ని నిషేధించడం అనేది కేవలం వాణిని మూగబోయేలా చేయడమేనని మేధావులు వెల్లడించారు.

ఈ డాక్యు మెంటరీలో తెరపైకి వచ్చిన వ్యక్తి టోనీ బ్లెయిర్ ప్రధానిగా ఉన్న కాలంలో విదేశాంగ మంత్రిగాపనిచేసిన జాక్‌స్ట్రా అని గుర్తుచేసిన మేధావి వర్గం ఈసీరియల్ పాత్రలో ఇరాకీ ఆయుధాలు సామూహిక విధ్వంసానికి సరఫరా చేసారన్న అవాస్తవాలు ప్రసారం చేసినట్లు చూపించారని గుర్తుచేసారు. బిబిసి డాక్యుమెంటరీని ఇప్పటివరకూ వీక్షించిన వివిధ రంగాలు కూడా వారి అభిప్రాయాలను వివిధ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌పై పంచుకోవాలని, అలాగే భారతీయ పండితులు, కార్యకర్తలతో పంచుకోవాలని విజ్ఞప్తిచేసారు.



# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 42శాతానికి కరవు భత్యం పెంపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** కేంద్ర ప్రభుత్వరంగ ఉద్యోగులకు ప్రభుత్వం నాలుగు పర్సంటేజి పాయింట్లుపెంచి ప్రస్తుతం ఉన్న 38 శాతం ఉంచి 42శాతానికి డిఎ(కరవుభత్యం) పెంచుతోంది. దీనివల్లకేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తున్న కోటిమందికిపైగా ఉద్యోగులు, పింఛన్‌దార్లకు నాలుగు పర్సంటేజి పాయింట్లుపెరుగుతాయి. తాజాగా వెలువడిన వినియోగరంగ ధరలసూచీ ఆధారంగా కరువుభత్యాన్ని పెంచారు. ప్రతినెలా కార్మికబ్యూరో వినియోగరంగధరలసూచీని ప్రకటిస్తుంది. కార్మికశాఖ పరిధిలో ఈ బ్యూరోపనిచేస్తోంది. అఃలభారత రైల్వే సమాఖ్య ప్రధాన కార్యదర్శి శివగోపాల్‌మిశ్రా మాట్లాడుతూ డిసెంబరునెలకుగాను సిపిఐ ఐడబ్ల్యు జనవరి 31వ తేదీ విడుదలచేసిందని కరవుభత్యంపెంపు ఆప్రకారం 4.23 శాతంపాయింట్లుపెరిగాయి. దీనితో ప్రభుత్వం నాలుగుపర్సంటేజిపాయింట్లుపెంచి 42శాతానికి చేర్చిందని ప్రకటించారు. ఆర్థికశాఖలోని వ్యయవిభాగం ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తుంది. కేంద్ర కేబినెట్ ఆమోదం పొందిన తర్వాతనే ఈ భత్యం అమలుకువస్తుంది. ఈఏడాది జనవరి ఒకటవ తేదీనుంచి ఈ డిఎపెంపు వర్తిసునందని సెక్రటరీచెప్పారు. ప్రస్తుతం కోటిమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులకు 38శాతం మాత్రమే డిఎ అందుతోంది. గతంలో 2022 సెప్టెంబరు 28వ తేదీ కరువుభత్యం సవరణజరిగింది. జులై 1వ తేదీనుంచి అమలుకువచ్చేటట్లు అమలుచేసారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు కరువుభత్యాన్ని సవరిస్తూ పెంచుతుంటారు. ప్రజల జీవన వ్యయం పెరుగుతున్నకొద్దీ కార్మికశాఖ వెలువరించిన పారిశ్రామిక కార్మికులకు రూపొందించే వినియోగరంగధరలసూచీ ఆధారంగానే ఏడాది సగటును తీసుకుని కరువుభత్యం నిర్ణయిస్తారు.

# 67.62కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్ బాధితులు

## 67.71 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 5:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాలు, ద్వీపకల్పదేశాల్లో వైరస్ జాడ మరింతపెరుగుతోంది. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 67.62కోట్ల మందికి కరోనాసోకి 67.71 లక్షలమంది చనిపోయారు. మరో 41,693 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 64.86కోట్లకు పైగా నమోదు కాగా మరో 2.08 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.50కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.08 లక్షలమంది చనిపోయారు. మరో 6497 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.36 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16 లక్షలమందిచనిపోయారు. మరో 8549 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.85 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 34.49 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.31కోట్ల మందికి కరోనాసోకి వారిలో 15.31 లక్షలమంది చనిపోయారు. మరో 15,796 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.77 కోట్లకుపైగా బాధితులు వెలుగులోకి రాగా వారిలో 13.48 లక్షలమంది చనిపోయారు. మరో 10,226 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.08 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కేసులునమోదుకాగా వారిలో 2,58,523 మందిచనిపోయారు.

రికవరీలు 1.20 కోట్లకుపైబడ్డాయి. మరో 4,56,589 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతూ ఆసుపత్రు ల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 25,446 మందిచనిపోయారు. రికవరీలు 1.37 కోటకలకుపైగా నమోదయ్యాయి. వీరు కాకుండా మరో 1,36,797మందిపరిస్థితి రానురాను విషమిస్తోందని ఆదేశాలనుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థకు నివేదికలువెళ్లాయి.

# బి1,బి2 వీసాలకు సత్వరమే అపాయింట్‌మెంట్లు

## కాన్సులేట్ కార్యాలయాలను నేరుగా సంప్రదించే వెసులుబాటు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** భారత్‌లోని అనేక అమెరికా దౌత్యకార్యాలయాల్లో వీసాకోసం అపాయింట్‌మెంట్ తీసుకునేందుకు వ్యవధి 500 రోజులు దాటి ఉంటుండగా ఇపుడు వాటిని సరళీకృతంచేసేందుకు అమెరికా విదేశాంగశాఖ కొత్త సంస్కరనలు తెచ్చింది. బ్యాక్‌లాగ్‌ను తగ్గించేందుకు భారత్‌లోని అమెరికా దౌత్యకార్యాలయం కొత్తప్రకటన విడుదలచేసింది. విదేశీ ప్రయాణాలకోసం దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులు వీసా అపాయింట్‌మెంట్‌ను తమకు సమీపంలోని యుఎస్ కాన్సులేట్‌కార్యాలయంలో పొందవచ్చని తెలిపింది. పర్యటన, బిజినెస్ ట్రిప్పులకోసం బివన్, బిటూ వీసాలకు నేరుగాకాన్సులేట్ కార్యాలయాలను సంప్రదించవచ్చని తెలిపింది. థాయిలాండ్‌లో ఉన్న భారతీయులకోసం రానున్న నెలల్లో ఈ వ్యవస్థలను అమలుకు తెస్తున్నట్లు భారత్‌లోని అమెరికా దౌత్యకార్యాలయం ప్రకటించింది. వీసా ప్రాసెసింగ్‌కు జరుగుతున్న జాప్యం తగ్గించేందుకు అమెరికా ఇటీవలే కొత్త కార్యాచరణలు కూడా అమలుకుతెచ్చింది. మొదటిసారి దరఖాస్తుచేసుకంటున్నవారికి ప్రత్యేక ఇంటర్వ్యూలను ఏర్పాటుచేసింది. కాన్సులర్ కార్యాలయాల్లోని సిబ్బందినికూడా పెంచింది. వీసా బ్యాక్‌లాగ్‌ను సాధ్యమైనంతగా తగ్గించేందుకు ఢిల్లీ, ముంబయి, చెన్నై, కోల్‌కత్తా, హైదరాబాద్‌లలోని కాన్సులేట్ కార్యాలయాలు ప్రత్యేక వనివారం ఇంటర్వ్యూరోజులను కూడాప్రకటించారు. గతనెల 21వ తేదీ ఈ ఇంటర్వ్యూలు కూడా నిర్వహించింది. అమెరికా విదేశాంగశాఖ ఇప్పటికే గతంలో వీసా ఉన్నవారికి ఇంటర్వ్యూలను కూడా రద్దుచేసే ప్రక్రియను అమలుకు తెచ్చింది. రెండువారాలక్రితమే భారత్‌లోని అమెరికా కాన్సులేట్‌కార్యాలయాలు 2.50 లక్షలమంది బి1, బి2 అపాయింట్‌మెంట్లను పూర్తిచేసినట్లు తెలిపాయి. యుఎస్ వీసా సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ దీర్ఘకాలం వేచి ఉండే వ్యవధిని తగ్గించేందుకు అమెరికా తన పూర్తిశక్తిని వినియోగిస్తోందని, కాన్సులర్ అధికారులను మరింతగా దేశానికి పంపించిందని, ఇతర విదేశీ ఎంబసీలను కూడా ఏర్పాటు చేస్తోందని తెలి పారు. జర్మనీ, థాయిలాండ్‌లలో కూడా భారతీయ వీసా దరఖాస్తులను ప్రాసెస్ చేస్తున్నట్లు తెలిపారు. కరోనా ఆంక్షలు ఎత్తివేసిన తర్వాత భారత్‌నుంచే అత్యధికంగా వీసాలకోసం దరఖాస్తులు అందాయి. మొదటిసారి వీసా దరఖాస్తుచేసినఅభ్యర్థులకు కూడా సుదీర్ఘకాలం వేచి ఉండాల్సివస్తున్న ఆందోళనలు పరిగణనలోనికి తీసుకున్న యుఎస్ దౌత్యకార్యాలయం ఈ చర్యలుచేపట్టింది. బివన్ అంటే బిజినెస్, బి2 అంటే పర్యాటకరంగ కేటగిరీల వారికి సత్వరమే అపాయింట్ మెంట్లు ఇస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది అక్టోబరునాటికి బి1,బి2 వీసా దరఖాస్తుదారులకు కనీసం మూడేళ్లువెయిటింగ్ ఉందని తేలింది. దీనిపైనే దృష్టిసారించి అమెరికా దౌత్యకార్యాలయఅధికారులు ఈరెండు కేటగిరీలకు సత్వరమే అపాయింట్‌మెంట్లు కల్పించాలని నిర్ణయించారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 113

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,363

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 113 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,363కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,801మంది కోలుకోగా 1817మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,745కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,199కి చేరగా,79,88,693 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,853కి చేరింది.అందులో 67,57,065మంది కోలుకున్నారు.71,578మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73.021 చేరింది. అందులో 40,32,568మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,675కి చేరింది.అందులో 35,56,598 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# పరస్పరం బందీలను ఇచ్చిపుచ్చుకున్న ఉక్రెయిన్, రష్యా

**కీవ్, ఫిబ్రవరి 5 :** యుద్ధంలో బందీలుగా పట్టుబడ్డ సైనికులను పరస్పరం మార్చుకుంటున్నట్లు ఉక్రెయిన్, రష్యా తెలిపాయి. తమ సైన్యానికి చెందిన 116మందిని రష్యా అప్పగించిందని ఉక్రెయిన్ పేర్కొంది. ఉక్రెయిన్‌లో బందీలుగా ఉన్న తమ దేశానికి చెందిన 63మంది విడుదలయ్యారని రష్యా రక్షణశాఖ తెలిపింది. వారిలో ప్రత్యేక సిబ్బందితోపాటు సైనికులున్నారని రష్యా పేర్కొంది. అయితే, ప్రత్యేక సిబ్బంది ఎవరన్నది రష్యా స్పష్టం చేయలేదు. ఈ రెండు దేశాలు పరస్పరం బందీలను మార్చుకోవడానికి యుఎఇ మధ్యవర్తిత్వం వహించింది. యుఎఇకి రష్యా కృతజ్ఞతలు తెలిపింది.





# ఈ అసెంబ్లీ ఎన్నికలే నాకు చివరి ఎన్నికలు

## కర్ణాటక మాజీ సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, ఫిబ్రవరి 5:** కర్నాటకలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలే తనకు చివరి ఎన్నికలని అనంతరం తాను రిటైర్ కావాలనుకుంటున్నట్లు మాజీ సిఎం కర్ణాటక శాసనసభ విపక్షనేత సిద్ధరామయ్య ప్రకటించారు. మాజీ సిఎం కూడా అయిన సిద్ధరామయ్య ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ రిటైర్ అయినా క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతానని స్పష్టంచేసారు. సిద్ధరామయ్య ఐదేళ్లపాటు పూర్తిస్థాయి ముఖ్యమంత్రిగా పనిచేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాదిమేనెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 224 స్థానాలకు ఈ ఎన్నికలుంటాయి. ప్రస్తుత శాసనసభ కాలపరిమితి ఈ ఏడాది మే 24వ తేదీతోముగుస్తుంది. గతంలో 2018లో ఎన్నికలు జరిగాయి. గత ఎన్నికల్లో జనతాదళ్ సెక్యులర్, కాంగ్రెస్‌పార్టీలు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసాయి. హెచ్‌డికుమారస్వామి ముఖ్యమంత్రిగా కొన్నాళ్లు కొనసాగారు. ఓవైపు సిద్ధరామయ్య రిటైర్‌మెంట్‌ను ప్రకటిస్తే మరోవైపు కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్‌బొమ్మై సిద్ధరామయ్య హయాంలో రాష్ట్రాన్ని రుణాల ఊబిలోకి నెట్టివేసారని ఆరోపించారు కర్ణాటక చరిత్రలోనే సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అత్యంత గరిష్టస్థాయిలో రుణాలు తీసుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర రుణాలు మూడుల క్షలకోట్లకుపెరిగాయని, గత ఏడాది బడ్జెట్‌లో పొందుపరిచిన ప్రాజెక్టుల్లోకనీసం పదిశాతంపనులు మాత్రమే ప్రారంభించారని చేసిన మాజీసిఎం ఆరోపణలపై బొమ్మై స్పందించి ప్రతివిమర్శలు చేసారు. కెపిసిసి మేనిఫెస్టోచైర్మన్ జి.పరమేశ్వర తనను పక్కనపెట్టారన్న విమర్శలపై సిఎం స్పందిస్తూ అదిపార్టీ అంతర్గత వ్యవహారమన్నారు.

# 58యేళ్ల మహిళపై 16యేళ్ల మైనర్ లైంగిక దాడి

**రేవా(మధ్యప్రదేశ్),ఫిబ్రవరి 5:** మొబైల్‌ఫోన్ తస్కరించినసంఘటనపై పోలీసులకు ఫిర్యాదుచేసారన్న అక్కసుతో 16 ఏళ్ల యువకుడు 56 ఏళ్ల మహిళను నిర్బంధించి తీవ్రంగా కొట్టి గాయపరిచి అత్యాచారంచేయడంతోపాటు ఆమె శరీరంపై అక్కసుతో అందినచోటల్లా కొడవలితో గాయపరచడంతో తీవ్ర గాయాలతో ఆమహిళ మృతిచెందిన సంఘటన మధ్యప్రదేశ్‌లోని రేవా జిల్లాలో తీవ్ర సంచలనం కలిగించింది. గతనెల 30వ తేదీ కైలాష్‌పురి గ్రామంలోని హనుమాన పోలీస్‌స్టేషన్‌పరిధిలో ఈసంఘటన చోటుచేసుకుంది. రెండేళ్లక్రితం వరకూ ఈ బాలుడు తమ ఇంట్లోనే టివి చూసేందుకు వచ్చేవాడని, ఒక మొబైల్‌ఫోన్ తస్కరించాడన్న అనుమానంతో పోలీసులకు పిర్యాదుచేయడంతోపోలీసులు మందలించారని కుటుంబసభ్యులు తెలిపారు. ఈ సంఘటనపై గ్రామంలో తనకు ఎదురవుతున్న అవమానాలను భరించలేక ప్రతీకారంతీర్చుకోవాలని రగిలిపోయిన యువకుడు గతనెల 30వ తేదీ వరకూ వేచి ఉన్నాడు. ఆరోజు బాధితురాలి కుమారుడు భర్త బయటికి వెళ్లిన సమయం చూసుకుని ఇంట్లోప్రవేశించి మంచంపై నిద్రిస్తున్న మహిళపై పడి ఆమెను బంధించాడు. అరవకుండా ఒక పాలితిన్ సంచిని, ఒక గుడ్డను ఆమెనోటిలో కుక్కి వైరుతో ఆమె చేతులు వెనక్కి కట్టి ఆమెను అదే ఇంట్లో నిర్మాణంలో ఉన్న స్థలంలోనికి తీసుకువెళ్లి హింసించినట్లు తేలింది. ఆమెను తలుపుకు కట్టివేసి ఆమెనుపదేపదే కొడుతూ అత్యాచారంచేసాడని ఆమె స్పృహ తప్పిపడిపోగానే ఆమె ప్రైవేటు భాగాల్లోకి కర్రముక్కలను కూడా జొప్పించి హింసించాడని అదనపు సూపరిటెండెంట్ లాల్ వివరించారు. నేరం చేసిన తర్వాత ఈ యువకుడు వెయ్యిరూపాయల నగదు, ఆభరణాలను కూడా దొంగిలించుకునిపోయాడు.

# జోషీమఠ్‌లాంటి పరిస్థితి కాశ్మీర్‌లో లేదు

## లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా



**జమ్ము, ఫిబ్రవరి 5:** ఉత్తరాఖండ్‌లోని జోషీమఠ్‌లో ఇటీవల నేల కుంగిన ఘటనకూ, జమ్మూకాశ్మీర్‌లోని దోడాజిల్లా ఠాఠరీ ప్రాంతంలో ఇళ్లకు పగుళ్లు ఏర్పడిన ఘటనకూ పొంతన లేదని జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్‌జి) మనోజ్‌సిన్హా అన్నారు. దోడా పట్టణానికి 35 కిలోమీటర్ల దూరంలోని ఠాఠరీ ప్రాంతంలోని నయీ బస్తీలో పగుళ్ల కారణంగా మూడిండ్లు కూలిపోగా, 18 ఇండ్లకు బీటలు బారాయి. బాధితులందరికీ సహాయం అందిస్తున్నామని ఎల్‌జి తెలిపారు. ఆ ప్రాంతంలోని 100 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని వెల్లడించారు. ఇళ్లకు పగుళ్లు ఏర్పడిన ప్రాంతానికి జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా బృందం చేరుకొని కారణాలను పరిశీలిస్తోంది. పండిట్లను భిక్షగాళ్లు అనలేదు ఎల్‌జి జమ్మూకాశ్మీర్ పాలనా యంత్రాంగం కాశ్మీరీ పండిట్ ఉద్యోగుల విషయంలో అమర్యాదగా వ్యవహరిస్తోందని, వారిని బిచ్చగాళ్లుగా పేర్కొందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధానికి రాసిన లేఖపై ఎల్‌జి స్పందించారు. అలాంటి పదం తాను వాడలేదని ఎల్‌జి తెలిపారు. పండిట్ల విషయంలో సున్నితంగా పని చేస్తున్నామని, వారి సమస్యలన్నీ పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఎల్‌జి తెలిపారు. కాశ్మీర్ లోయ నుంచి వలస వెళ్లి జమ్మూలోని జగ్తి కాలనీలో ఆశ్రయం పొందిన పండిట్లతో ఎల్‌జి మాట్లాడారు. జమ్మూలో వారి కోసం 6000 నివాసాలు నిర్మించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు.

# క్వెట్టాపోలీస్ లైన్స్‌లో భారీ పేలుడు


## ఐదుగురికి తీవ్రగాయాలు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 5:** దేశంలోని క్వెట్టాపోలీస్ లైన్స్ ప్రాంతంలో ఆదివారం జరిగిన పేలుడులో కనీసం ఐదుగురు పౌరులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈధి కర్యాకర్త జీషమ్ అహ్మద్ వెంటనే పునరావాస కార్యకలాపాలను చేపట్టి గాయాలపాలయినవారిని క్వెట్టాలోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. వెంటనే సమీపంలోని పోలీసులు, ప్రభుత్వ అధికారులకు సమాచారంచేరవేయడంతో మొత్తం అధికార బృందాలు ఆప్రాంతానికిచేరుకుని ఆ పేలుడు ప్రాంతాన్ని మొత్తం తమ అధీనంలోకి తీసుకున్నారు. టిటిపి ఈ దాడికి కారణమని తామే దాడిచేసినట్లుప్రకటించుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడికేవలం రక్షణసిబ్బందిని లక్ష్యంగాచేసుకుని చేసామని ప్రకటించినట్లు తేలింది. ఖైబర్ ఫక్తూన్‌క్వా పోలీసులు ముందురోజే ఉగ్రవాదం సంఘటనలు తమ ప్రాదేశికప్రాంతంలోపెరిగిపోవడంపై తీవ్రనిరసన వ్యక్తంచేసారు. అంతేకాకుండా పెషావర్ ప్రెస్‌క్లబ్‌వద్ద నిరసనప్రదర్శన నిర్వహించారు. ఈప్రాంతచరిత్రలో మొదటిసారి పోలీసులు నిరసనప్రదర్శనకు దిగి తమ వైఖరిని స్పష్టంచేసారు.

# 232 చైనా యాప్‌లపై కేంద్రం వేటు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** చైనా యాప్‌లపై కేంద్రంమరోసారి కొరడా ఝళిపించింది. ఒకేసారి 232 చైనాయాప్‌లపై నిషేధం విధిస్తున్నట్లు ఆదివారం కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఐటిశాఖ ప్రకటించింది. వీటిలో 138 బెట్టింగ్ యాప్‌లు 98 లోన్‌యాప్‌లున్నాయి. కేంద్ర హోం వ్యవహారాలశాఖ ఆదేశాలప్రకారం వీటిపై బ్యాన్ విధించినట్లు ప్రకటించింది. చైనా లింకులు కలిగి ఉన్నట్లు గుర్తించడంతో ఈయాప్‌లపై అత్యవసర ప్రాతిపదికన నిషేధం విదిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేసింది. ఈ యాప్‌లతో దేశభద్రతకు ప్రమాదంపొంచి ఉందని గూఢచర్య సాధనాలుగా మారే అవకాశం ఉందని తెలిపింది. అంతేకాకుండా ప్రజలను మరింతగా అప్పుల ఊబిలోకి నెట్టేసి దేశ ప్రజలకు ఎంతోనష్టం కలుగచేస్తుందని, మరింతగా ఆత్మహత్యలు పెరుగుతాయని స్పష్టంచేసింది. దేశప్రజల సమాచారం విద్రోహశక్తులకు చేరే అవకాశం ఉందని ఈయాప్స్‌వల్ల దేశంపై నిఘా పెట్టేప్రమాదం కూడా పెరుగుతుందని కేంద్రం వెల్లడించింది. ముప్పు ఉన్నట్లు గుర్తించడంతోనే విడతల వారీగా ప్రమాకర యాప్‌లను తొలగిస్తూ వస్తోంది. ఇప్పటికే నాలుగేళ్లలో 250కిపైగా చైనాయాప్స్‌ను తొలగించింది. టిక్‌టాక్, పబ్‌జీ, జెండర్, గారెనీ ఫ్రీఫైర్‌తోపాటు కస్టమర్ల డేటాను సేకరించే అనేక యాప్‌లపై కేంద్రం చర్యలు చేపట్టింది. మతవిద్వేషాలు, అల్లర్లకు ఈయాప్‌లు కారణం అవుతున్నట్లు వివిధ రాష్ట్రాలనుంచి కూడా కేంద్ర ఐటి శాఖకు ఫిర్యాదులు అందాయి. ఈ యాప్‌లు భారత్‌లో తమ ఉద్యోగులను నియమించుకుని సామాన్య మధ్య తరగతిప్రజలను టార్గెట్‌చేసి యాప్‌లద్వారా రుణాలుమంజూరు చేసింది.



సొమ్ములకు అత్యధిక వడ్డీ వసూలు చేయడంతోపాటు తిరిగి చెల్లించకపోతే వేధింపులకు గురిచేస్తోంది.

అసభ్యకరమైన సందేశాలు పంపించడం, మార్ఫింగ్‌చేసిన ఫోటోలు విడుదల చేసి బెదిరించడం వారి ఫోటోలను ఇతరులకు పంపించి అవమానాలకు గురిచేయడం లాంటివి చేస్తున్నాయి. బెట్టింగ్ యాప్‌లకు అలవాటుపడి ఎంతో మంది తమ సొమ్ములు పోగొట్టుకుని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

# సిఎఎ అల్లర్ల కేసు నుంచి శార్జీల్‌సహా 11 మందికి ఉపశమనం

## భిన్నాభిప్రాయానికీ, తిరుగుబాటుకూ తేడా చూడాలని ఢిల్లీ కోర్టు హితవు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** జామియానగర్ హింస కేసులో 11మంది నిందితులకు ఢిల్లీ న్యాయస్థానం ఊరట కలిగించింది. అసలైన దోషుల్ని వదిలేసి బలిపశువులపై కేసులు పెట్టారని ఢిల్లీ పోలీసులనుద్దేశిస్తూ వ్యాఖ్యానించింది. ఢిల్లీలోని సాకేత్ కోర్టు అడిషనల్ సెషన్స్‌జడ్జి అరుల్‌వర్మ ఈ తీర్పు ఇచ్చారు. ఈ కేసు నుంచి ఉపశమనం పొందినవారిలో విద్యార్థి నాయకులు శార్జీల్ ఇమామ్, ఆసిఫ్ ఇక్బాల్‌తన్హా ఉన్నారు. మహ్మద్ ఇలియాస్ అనే నిందితుడిపై మాత్రం అభియోగాలు నమోదు చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. విచారణను ఏప్రిల్ 10కి వాయిదా వేశారు. పౌరసత్వ సవరణ చట్టం(సిఎఎ)కు వ్యతిరేకంగా జామియానగర్‌లో రెచ్చగొట్టే ప్రసంగం చేశారంటూ శార్జీల్ ఇమామ్‌ను ఢిల్లీ పోలీసులు 2019 డిసెంబర్‌లో అరెస్ట్ చేశారు. 2020లో ఈశాన్య ఢిల్లీలో జరిగిన అల్లర్ల కేసులోనూ శార్జీల్ నిందితుడు. ఆ కేసు ఇంకా తేలనందున ఆయన ఇంకా జైలులోనే ఉండాల్సి ఉంటుంది. సిఎఎకు వ్యతిరేకంగా 2019లో ఢిల్లీలోని విద్యార్థులు చేపట్టిన నిరసన ప్రదర్శన హింసాత్మకంగా మారి భారీ ఆస్తి నష్టానికి కారణమైంది. దేశం నుంచి ఈశాన్య రాష్ట్రాలను విడదీయాలంటూ ప్రసంగించిన ఇమామ్ తన వ్యాఖ్యలను కోర్టు తప్పు పట్టలేదు. భిన్నాభిప్రాయాలు కలిగి ఉండటానికీ, తిరుగుబాటుకూ మధ్య తేడా ఉంటుందని స్పష్టం చేసింది.



# జర్నలిస్టులపై దాడులను సమష్టిగా ఎదుర్కొందాం

## ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు



**అనంతపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త బ్యూరో** ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు అధికమయ్యాయని భవిష్యత్తులో వాటిని సమిష్టిగా ఎదుర్కోవాల్సిన అవసరం వుందని ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి సుబ్బారావు తెలిపారు. అనంతపురంలో ఆదివారం జరిగిన ఉమ్మడి అనంతపురం జిల్లా సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్నాయని, జర్నలిస్టుల సంక్షేమాన్ని పూర్తిగా పక్కన పెట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు సంబంధించిన పథకాల అమలులో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. భవిష్యత్తులో అక్రిడేషన్ కమిటీలో జర్నలిస్టుల సంఘాలకు ప్రాధాన్యత వుండాలని, అక్రిడేషన్ జారీకి సంబంధించిన నిబంధనలు సడలించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇటీవల సమాచారశాఖ అధికారులతో చర్చించామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ జర్నలిస్టులకు అన్యాయం జరిగినా, దాడులు జరిగినా ఏపియుడబ్ల్యుజె అండగా వుంటుందని భవిష్యత్తులోనూ ఇది కొనసాగుతుందన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో సర్వసభ్య సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కొత్త కమిటీల ఎంపిక అనంతరం రాష్ట్ర మహాసభలు జరుగుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు అనంతపురం జిల్లా సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 26న నిర్వహించనున్నట్లు ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ తెలిపారు. యూనియన్‌కు నిబద్ధతగా పనిచేసే వ్యక్తులు, జర్నలిస్టుల సమస్యలపై పోరాటపటిమ కలిగిన వారిని కొత్త కమిటీలో తీసుకోవాలని కోరారు. నిరంతరం అందుబాటులో వుండే వారితో కమిటీ వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐజెయు సభ్యులు ప్రభాకర్‌నాయుడు, అయ్యన్న గారి శ్రీనివాసులు, బడా శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జయరాం, సీనియర్ నాయకులు పయ్యావుల ప్రవీణ్, పట్టుబోగుల రామాంజినేయులు, నవీన్‌కుమార్, లోకరాజు, చలపతి, ఆంధ్రజ్యోతి బ్యూరో రామకృష్ణ, టివి9 ప్రతినిధి నరేష్, 10టివి స్టాఫ్ రిపోర్టర్ జగదీష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రసూల్, సభ్యత్వ కమిటీల సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ గ(మ)స్తీ పోలీసులు!

**సోషల్ మీడియాలో మత్తెక్కిన పంజాగుట్ట పెట్రోలింగ్ పోలీసుల తీరు వైరల్**

**కట్టుతప్పిన పోలీసులపై కరవైన కఠినచర్యలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసు విభాగం పరువు గంగలో కలిసిన ఘటన ఇది. ఆయా ప్రాంతాలలో నేరాల నివారణ, శాంతి భద్రతల సమస్యలు తలెత్తితే వెంటనే రంగంలో దిగేందుకు వున్న గస్తీ పోలీసులు మద్యం, మాంసంతో మస్తుగా ఎంజాయ్ చేసిన వైనం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతో ంది. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించినా గస్తీలో వున్న ఒక కానిస్టేబుల్, మరో హోంగార్డు గస్తీ వాహనాన్ని దూరంగా ఆపి మరోచోట మద్యం తా గుతూ, మాంసాహారం భుజిస్తున్న వీడియో వెలుగు చూడడం సంచలనం రేపింది. పోలీసులు క్రమశిక్షణను మీరితే ఉపక్రమించేది లేదని సిటీ కొత్వాల్ సహా ఇతర అధికారులు పదేపదే చెబుతున్నా ఏ సబ్ జాన్తానై...అంటూ గస్తీలో వున్న ఇద్దరు పోలీసులు మద్యం తాగి ఇష్టారీతిన వ్యవహరించారు.

హైదరాబాద్ నగరంలో ఏమూల ఏం జరిగినా నిమిషాల వ్యవధిలో పసిగట్టే వ్యవస్థ పోలీసు శాఖ వద్ద వుంది. నగరంలో వున్న నాలుగు లక్షల వరకు సిసి కెమెరాల కు తోడుగా పోలీసు గస్తీ వాహనాలకు అమర్చిన జిపిఎస్ వ్యవస్థ, ఇతర పటిష్ట వ్యవస్థలు నేరాల నివారణకు ఎంతగానో దోహదం చేస్తున్నాయనడంలో ఎలాంటి సందే హం లేదు. అయితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. రెండవ వైపు పోలీసుల్లో అనేక మంది క్రమశిక్షణను ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడం ఇటీవల కాలంలో పెరిగి పోయింది. ఏడాదిన్నర క్రితం బోయిన్‌పల్లిలో ఒక వివాహిత, తన స్నేహితుడితో అభ్యంతకరరీతిలో ఒక నిర్జన ప్రదేశంలో వుండగా అదే సమయంలో అక్కడికి అనుకోకుండా వచ్చిన గస్తీ కానిస్టేబుల్ వారిని బెదిరించి 30 వేల రూపాయలు వసూలు చేయడంతో పాటు మరింత డబ్బులు కావాలని, లేకుంటే మీ బండా రం రట్టు చేస్తానని బెదిరించాడు. దీంతో వారు చేసేదిలేక తమ రంకు భాగోతంపై సిగ్గు విడిచి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి గస్తీ కానిస్టేబుల్ నుంచి కాపాడాలని వే డుకున్నారు. దీనిపై విచారించిన కొత్వాల్ ఆనంద్ సదరు కానిస్టేబుల్‌ను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేశారు. ఈ ఘటన సిటీ పోలీసు విభాగంలో సంచలనం రేపింది. ఈ ఘటన తరువాత గస్తీ పోలీసులపై పలుచోట్ల ఫిర్యాదులు అందగా వీటిపై విచారణ చేయసాగారు. ఇదే సమయంలో సిటీ టాస్క్‌ఫోర్స్‌కు చెందిన ఓ కానిస్టేబుల్‌గా నల్ల గొండ పోలీసులకు దొంగతనం కేసులో దొరికిపోవడం సంచలనం రేపింది. ఇతగాడికి పలువురు ఇన్‌స్పెక్టర్ల అండదండలున్నట్లు వార్తలు వచ్చాయి. దీనిపై ఆధారాలు కూడా వెలుగుచూసినా సదరు అధికారులపై చిన్నపాటి చర్యలతో సరిపుచ్చడం గమనార్హం. ఈ తరహా ఘటనలు తరచూ వెలుగు చూస్తుండడానికి అధికారుల పర్యవేక్ష ణలేమి కారణంగా విమర్శలు వున్నాయి. ఇక సిటీలోని అన్ని గస్తీ వాహనాలకు జిపిఎస్ వ్యవస్థను అమర్చడం తెలిసిందే. దీంతో ఏ గస్తీ వాహనం ఏ ఏ ప్రాంతాలలో బీట్ పెట్రోలింగ్ చేయాలనేది ముందుగానే తెలుసుకునే వీలుంది. ఇదే సమయంలో ఈ వాహనం ఎక్కడైనా ఎక్కువసేపు ఆగినా, తగిన కారణాలు లేకుండా ఇతర ప్రా ంతాలలో తిరిగినా కంట్రోల్ రూంలో వెంటనే తెలుసుకునే వీలుంటుంది. గతంతో పోలిస్తే ప్రస్తుతం బంజారాహిల్స్‌లో అందుబాటులో వచ్చిన అధునాతన కమాండ్ క ంట్రోల్ నుంచి గస్తీ వాహనాల పర్యవేక్షణ మరింత సులభతరం అయ్యిందని చెప్పాలి. ఇదే సమయంలో గస్తీ బృందంలో వున్న పోలీసుల పనితీరును ఆయా ప్రాంతాల పోలీసు అధికారులు నిత్యం గమనించాల్సి వున్నా ఇదంతా సక్రమంగా జరగడం లేదని పంజాగుట్టలో వెలుగు చూసిన గస్తీ పోలీసుల మద్యం ధావత్ ఘటన తేటతెల్లం చేసింది. ఒక ప్రాంతంలో గస్తీ నిమిత్తం కేటాయించిన కానిస్టేబుల్, హోంగార్డు ఆ ప్రాంతాన్ని వదిలి అర్థరాత్రి సమయంలో మద్యం, మాంసాహారంతో ఎర్రమంజిల్‌లోని నీటి పారుదల శాఖ ప్రధాన కార్యాలయం బయట కూర్చుని దర్జాగా మద్యం తాగుతూ, మాంసాహారం తింటూ జల్సాగా గడిపారు. వీరి లీలను ఎవరో వీడియో తీసి సోషల్ మీడియాలో వుంచడంతో ఇదికాస్త వైరల్‌గా మారి సిటీ పోలీసు విభాగం పరువు తీసింది. కాగా ఈ ఘటనపై ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించారని తెలిసి ంది. గస్తీ విధుల్లో వున్న సమయంలో మద్యం తాగిన గస్తీ కానిస్టేబుల్, హోంగార్డును సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

### గతంలోనూ అనేక ఘటనలు

ఇదిలావుండగా గస్తీ పోలీసులు అనేకసార్లు వైన్ షాపుల ముందు తమ వాహనాలను ఆపి మద్యం బాటిళ్లను తీసుకుని వెళ్లిన ఉదంతాలు గతంలో అనేకం వెలుగు చూశాయి. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు అనేకం మీడియాలో వచ్చాయి. అప్పటి ఘటనలో తూతూ మంత్రం చర్యలు తీసుకోవడం వల్లే ఈసారి ఏకం గా డ్యూటీలో వున్న సమయంలోనే ఇద్దరు గస్తీ పోలీసులు మద్యం తాగేందుకు ధైర్యం చేశారనే విమర్శలు రాసాగాయి. ఈ తరహా ఘటనల వల్ల పోలీసు శాఖ ప్రతిష్ట దిగజారే ప్రమాదం వుండడంతో వీటిని మొగ్గలోనే తుంచి వేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 5, ప్రభాతువార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఆదివారం లోక సంక్షేమం కోసం సూర్యారాధన నిర్వహించారు. అలాగే రుద్రహోమం, కుంకుమ పూజ, శ్రీచక్ర నవావరణార్చన తదితర పూజాధికాలు నిర్వహించారు. అలాగే మాఘ పౌర్ణమి ప్రదోషకాలంలో ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఘాట్‌రోడ్డు శ్రీ కామధేను అమ్మవారి ఆలయం నుండి ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్తంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణవీధి మీదుగా శ్రీ మల్లిఖార్జున మహా మండపము వద్దకు చేరుకున్నదని ఆలయ ఇవో దర్భముళ్ల బ్రమరాంభ తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన కార్యక్రమమునకు విజయవాడకు చెందిన ఆలపాటి గణేష్ కుమార్ కుటుంబ సభ్యులు ఆలయ అధికారులకు రూ.1,01,116/-లు, హైదరాబాదుకు చెందిన పెండ్యాల శ్రీనివాసులు మరియు కుటుంబ సభ్యులు రూ.1,00,000/-లు, గుంటూరుకు చెందిన ఆకుల వెంకటేశ్వరరావు మరియు బాల అనిత'లు రూ.1,21,518/-లు విరాళముగా అందచేశారు. వారికి స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, శేష వస్త్రము, ప్రసాదము అందచేశారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం ధర్మపదం కార్యక్రమంలో పెనుబర్తి కామాక్షి, నెల్లూరు వారి కూచిపూడి నృత్య ప్రదర్శనలో శాన్వి, హర్షిత, రోహిణి, వినూత్న, వినంబ్ర, సహస్ర , శ్రానిత్య, స్వాతి, జయసుకీర్తి, మమత, లావణ్య, శాంభవి'లు భక్తులను అలరించారు.

# ఇద్దరు పిల్లలు సహా తండ్రి ఆత్మహత్య

**35 యేళ్ల నాటి సొంతభూమి స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం**

**న్యాయవాది సహకారంతో కోర్టులో కేసు వేసిన గ్రామస్తులు**

**నష్టపరిహారం కింద రూ.45 లక్షలు కోర్టులో జమ చేసిన సర్కారు**

**పరిహారం డబ్బు కోర్టు నుండి న్యాయవాది ఇప్పించడం లేదని జలపతిరెడ్డి సూసైడ్ నోట్**

**న్యాయవాది దామోదర్‌రావుపై పోలీసులు కేసు నమోదు**



గడ్డం జలపతిరెడ్డి, అతడి ఇద్దరు పిల్లలు (ఫైల్)

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** తన సొంత భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోగా కోర్టులో కేసు వేస్తే ప్రభుత్వం నష్టపరిహారం కింద కోర్టులో డబ్బులు జమ చేసింది.. అయితే కేసు వాదించిన న్యాయవాది ఆ డబ్బులు కోర్టు నుండి ఇప్పించడం లేదని సూసైడ్ నోట్ రాసి ఇద్దరు పిల్లలు సహా గడ్డం జలపతిరెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన జగిత్యాల జిల్లాలో జరి గింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా నర్సింగాపూర్‌కు చెందిన గడ్డ జలపతిరెడ్డి భార్య కవితలకు ముగ్గురు సంతానం పెద్ద కూతురు జాస్మిత, రెండో కూతురు ప్రణీత, మూడో కూతురు మధుమిత ఉన్నారు. కాగా జలపతిరెడ్డికి గ్రామంలో 1.20 ఎ.గు భూమి ఉండగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. 35 యేళ్ల క్రితం టిఆర్‌నగర్‌లో జలపతిరెడ్డితోపాటు కొందరు గ్రామస్తుల 45.00 ఎకరాల భూమిని ఇండ్ల కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. 1985లో దీనికి గాను నష్టపరిహారం ఎక్కువగా ఇప్పించాలని ధరూర్‌కు చెందిన కొలుగురి దామోదర్‌రావును న్యాయవాదిగా పెట్టుకున్నారు. కాగా 2014లో ప్రభుత్వం ఎకరానికి రూ.16 వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఆదే శించగా సుమారు రూ.45 లక్షలు టిఆర్‌నగర్‌లో భూమిపోయిన రైతులకు అందజేయాలని కోర్టులో డబ్బులు జమ చేశారు. కాగా ఆ డబ్బు కోర్టు నుండి ఇప్పించాలని గడ్డం జలపతిరెడ్డి న్యాయవాది ఇంటికి అనేకసార్లు తిరిగాడని, అయితే ఎన్నిమార్లు వెళ్లి కలిసినా ఇప్పిస్తామంటూ మాట దాటవేశాడని, డబ్బులు ఇప్పించకపోవడంతో జలపతిరెడ్డి ఇబ్బందులు పడాల్సి వచ్చిందని అన్నారు. అంతేకాకుండా జలపతిరెడ్డికి ఉన్న 1.20 ఎ.గు భూమి అప్పులు కట్టడానికి అమ్మి వేశాడు. కొన్ని డబ్బులు ఇతర వ్యక్తులకు అప్పుగా ఇవ్వగా వారు ఆ డబ్బును ఇవ్వకపోవడంతో కుటుంబం ఇబ్బందులు పడుతూ మనోవేదనకు గురయ్యాడని పేర్కొన్నారు. గడ్డం జలపతిరెడ్డి వారం రోజుల క్రితమే సూసైడ్ నోట్ రాసి తన భార్య సెల్‌ఫోన్‌వాట్సప్‌కు పెట్టగా ఆమె దాన్ని భర్త, ఇద్దరు పిల్లలు మృతి చెందేవరకు చూడలేదు. జలపతిరెడ్డి శుక్రవారం జగిత్యాల శుభ కార్యానికి వెళుతున్నానని సాయంత్రం 6.00 గంటలకు ఇంటి నుండి బయలుదేరారు. పెద్ద కూతురు జాస్మితను వెంట తీసుకెళ్తాం అని తెలుపగా నాకు హోంవర్క్ ఉన్నదని ఇంటి వద్ద ఉన్నది రెండో కూతురు ప్రణీత మూడో కూతురు మధుమితను తీసుకొని జగిత్యాలలో ఫంక్షన్‌కు వెళ్లి రాత్రి నర్సింగాపూర్ వచ్చేట ప్పుడు ఊరు పక్కనే ఉన్న వ్యవసాయ బావి వద్దకు వెళ్లి ఇద్దరు కూతుళ్లను బావిలో తోసివేసి తాను విష గుళికలు తిని ఆత్మహత్య చేసుకున్నారు. రాత్రి వరకు భర్త జలపతిరెడ్డి ఇంటికి రాకపోవడంతో భార్య కవిత ఫోన్ చేయగా రింగ్ అయింది కానీ ఫోన్‌లిఫ్ట్ చేయలేదు. దీంతో రాత్రి అంతా చుట్టుప్రక్కల వెతికిన ఫలితం లేకపోవడంతో ఉదయం ఆ ప్రాంతానికి వెళ్లిన రైతులు మృతదేహం చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇద్దరు పిల్లల మృతదేహాలను బావి నుండి బయటకు తీసి జలపతిరెడ్డి దగ్గర ఉన్న సూసైడ్ నోటీసు స్వాధీనం చేసుకున్నారు. సూసైడ్ నోట్‌లో నా మృతికి కారణం న్యాయవాది దామోదర్‌రావు అని రాసి ఉండటంతో దామోదర్‌రావుపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ముగ్గురు మృతిపై పూర్తి వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు తెలిపారు.



# జాతీయస్థాయి మాస్టర్స్ ప్రీమియర్ లీగ్ ఈతల పోటీల విజేతలు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 5వ మాస్టర్స్ ప్రీమియర్ లీగ్ ఈతల పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్ స అసోసియేషన్ స్విమ్మర్లు సత్తా ప్రదర్శించి జగ్గయ్యపేట ఖ్యాతిని మరోకసారి ఇనుమడింపజేశారు. 2022 నవంబర్‌లో నేపాల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఈతల పోటీల్లో తలపడి పతకాల పంట పండించిన స్విమ్మర్లు హైదరాబాద్‌లో కూడా అదే జోరు కొనసాగించారు. ఐదుగురు మహిళలు, ఐదుగురు పురుషులు 30 పతకాలు సాధించారు. విజేతల వివరాలకు డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి వివరించారు. కోచ్ పి లక్ష్మి 100మీ.బ్రస్ట్‌స్ట్రోక్‌లో స్వర్ణం, 50మీ.బ్రస్ట్‌స్ట్రోక్‌లో స్వర్ణం, 50మీ.ఫ్రీస్టైల్‌లో స్వర్ణం, ఏ సీతరావమ్మ 100మీ.బటర్‌ఫ్లైలో స్వర్ణం, 50మీ.బటర్‌ఫ్లైలో స్వర్ణం, బ్రస్ట్‌స్ట్రోక్‌లో రజితం, ఎస్ ఆదిలక్ష్మి 100మీ.బ్యాక్ స్ట్రోక్‌లో రజితం, 50మీ.బ్యాక్‌స్ట్రోక్‌లో స్వర్ణం, పి రమాదేవి 50మీ.బ్యాక్‌స్ట్రోక్‌లో స్వర్ణం, 50మీ.బ్రస్ట్‌స్ట్రోక్‌లో స్వర్ణం, 50మీ.బటర్‌ఫ్లైలో స్వర్ణం, వై ఉషారాణి 100మీ.బ్యాక్‌స్ట్రోక్‌లో రజితం, 50మీ.బ్రస్ట్‌స్ట్రోక్‌లో స్వర్ణం, 50మీ.బటర్‌ఫ్లైలో సిల్వర్, పురుషుల విభాగంలో మోహన్‌బాబు 400మీ. ఫ్రీస్టైల్‌లో స్వర్ణం, ఐఎం 200లో రజితం, 50మీ.బటర్‌ఫ్లైలో స్వర్ణం, సిహెచ్ మోహన్‌రావు 50మీ. బ్రస్ట్‌స్ట్రోక్‌లో రజితం, 50మీ.బటర్‌ఫ్లైలో రజితం, 50మీ.ఫ్రీస్టైల్‌లో రజితం, వి రామచంద్రనాయక్ 50మీ.బ్రస్ట్‌స్ట్రోక్‌లో రజితం, 50మీ.బ్యాక్‌స్ట్రోక్‌లో కాంశ్యం, 50మీ.బటర్‌ఫ్లైలో రజితం, జి శ్రీనివాస్ 100మీ.బ్రెస్ట్‌స్ట్రోక్‌లో రజితం, 50మీ. బ్రస్ట్‌స్ట్రోక్‌లో రజితం, 50మీ.ఫ్రీస్టైల్‌లో స్వర్ణం, ఆర్ సత్యనారాయణ 100మీ.బటర్‌ఫ్లైలో స్వర్ణం, ఐఎం200మీ.లో రజితం, 400మీ.ఫ్రీస్టైల్‌లో స్వర్ణ పతకాలు సాధించారు. వీరంతా 16 స్వర్ణపతకాలు, 13 రజిత పతకాలు, 1 కాంశ్య పతకాలు సొంతంచేసుకున్నారు. విజేతలను అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, టోర్ని మేనేజర్ ఏ కళ్యాణ్, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, గౌరవాధ్యక్షులు డిఎస్‌పి మోటపోతుల కిషోర్‌బాబు, స్విమ్మర్స్ కో-కన్వీనర్, సీనియర్ పాత్రికేయులు యలదండి శ్రీనివాసరావు, కృష్ణాస్విమ్మర్స్ పూర్వ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు, పూర్వ కార్యదర్శి అల్లి శ్రీనివాసరావు, కుర్ర శ్రీనివాసరావు, అప్పన అయ్యప్ప తదితర సంఘ నాయకులు, ప్రముఖులు విజేతలను అభినందించారు.

# బీహార్ వారికే హైదరాబాద్ రేంజ్ పోస్టులు

- **డిజిపి అంజనీకుమార్‌ను తక్షణమే ఎపికి పంపించాలి**
- **బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** తెలంగాణాకు చెందిన ఐపిఎస్ అధికారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, పోస్టింగ్‌లు అన్ని బిహార్‌కు చెందిన వారికే దక్కుతున్నాయని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కీలక పోస్టుల్లో ఒక్క తెలంగాణ అధికారికి కూడా ప్రభుత్వం నియమించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపి కేడర్‌కు చెందిన డిజిపి అంజనీకుమార్‌ను తక్షణమే ఆ రాష్ట్రానికి పంపించాలన్నారు. మిగితా ఐపిఎస్‌లకు న్యాయం చేయాలని రఘునందన్ డిమాండ్‌చేశారు. ఇటీవల జరిగిన 93 మంది ఐపిఎస్‌ల బదిలీల్లో నాలుగు కీలక పోస్టులను బిహార్ అధికారులు అంజనీకుమార్, సంజయ్‌కుమార్ జైన్, షానావాజ్ ఖాసి, స్వాతిలక్రాకు కేటాయించారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ ఎంఐఎం బి టీమ్ అని రఘునందన్‌రావు ఆరోపించారు. తెలంగాణలో ఇటీవల జరిగిన ఐపిఎస్ బదిలీలపై బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు విమర్శలు చేశారు. అత్యంత ప్రాధాన్యత ఉన్న డిజిపి,అదనపు డిజిపి, ఐజి, హైదరాబాద్ రేంజ్ జోన్ పోస్టులను కూడా బిహార్‌కు చెందిన వ్యక్తులకే కట్టబెట్టారన్నారు. 93 మంది ఐపిఎస్ బదిలీలలో తెలంగాణ ఐపిఎస్ అధికారులకు ఒక్కరికి కూడా ప్రాధాన్యత పోస్టులు రాలేదన్నారు. స్టీఫెన్ రవీంద్ర తెలంగాణ ఉద్యమంలో జై తెలంగాణ అన్న వారిని రబ్బరు బుల్లెట్లత కాల్చిన వ్యక్తి అన్నారు. ఒకప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణకు చెందిన వ్యక్తి కాదని, ఆయన బీజాలన్ని బిహార్‌లోనే ఉన్నట్లు కొంత మంది ఆంధ్రాపెద్దలు ఆరోపించారన్నారు. కానీ ఇప్పుడు ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలు చేసే పనులు చూస్తుంటే నాక్కూడ అదే అనుమానం తావిస్తుందన్నారు. తెలంగాణ ఐఎఎస్ ఆఫీసర్లను పక్కకు పెట్టి చీఫ్ సెక్రటరీని చేశారో, ఒక బిహార్ చెందిన వ్యక్తిని ఆఫీసర్‌గా చేసినప్పుడే తనకు అనుమానం వచ్చిందన్నారు. కెసిఆర్ మూలం బిహార్ నుంచి ఉందని కావచ్చునన్న అనుమానం కలుగుతుందన్నారు. ఇటీవల నియమితులైన డిజిపి కూడా బిహార్‌కు చెందిన వారేనని, అందుకే తెలంగాణ బాస్ కూడా బిహార్ వాసేనన్నారు. తన పరపతి వచ్చే



ఎన్నికలలో చూపించనున్నట్లు తెలిపారు. ఎంఐఎం 50 కాదు, 119 సీట్లలో పోటీచేయాలని, 15 సీట్లు గెలిచి, బిఆర్‌ఎస్ కింద పనిచేస్తానని అక్బర్ చెప్పడం సిగ్గుచేటు అన్నారు

# కేంద్ర బడ్జెట్‌పై సిపిఎం నిరసన

## బడ్జెట్ ప్రతులు దగ్ధం

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు భారం, కార్పోరేట్ సంస్థలకు లాభంగా ఉందని ప్రజాసంఘాలు ఆద్వర్యంలో ఆదివారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. బడ్జెట్ ప్రతులను దహనం చేసారు. ఈసందర్భంగా సిపియం రంపచోడవరం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు లోతా రామరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంత వాసులకు బడ్జెట్‌లో ప్రాధాన్యత లేదని ఆరోపించారు. ధరలు నియంత్రణ, ఉపాధిహామీ కల్పన,మహిళల రక్షణ, విభజన హామీలు, ప్రత్యే హోదా, పోలవరంకు నిధులు కేటాయించకుండా ఆంధ్రప్రదేశ్ తీరని అన్యాయం జరుగుతుంటే వైసిపి యంపిలు స్పందించకపోవడం దారుణమన్నారు. బడ్జెట్ పునర్వస్థీకరించాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో సిపియం నాయకులు కోండ్ల సూరిబాబు, కె.జగన్నాధం, మేలిన రమేష్, జర్తా రాజు, పి.లోవరాజు, లోతా అర్జున్, జర్తా అబ్బాయి పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులు పెట్టొద్దు

**స్పష్టమైన సమయానికి త్రీఫేజ్ విద్యుత్ అందజేయాలి**

**24 గంటల సరఫరాపై గవర్నర్ మాటలు సత్యదూరం**

**వ్యవసాయానికి నిర్ధిష్ట సరఫరా వేళలు ప్రకటించండి**

**ఎసిడి చార్జీలు ఉపసంహరించుకున్న సిఎండికి కృతజ్ఞతలు**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ప్రభుత్వం రైతన్నలను ఇబ్బందులు పెట్టకుండా చూడాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో చట్ట సభలు పవిత్ర దేవాలయాలు, వాస్తవాలను మాట్లాడాల్సిన సభల్లో సత్య దూరమైన మాటలు మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. 24 గంటలు కరెంట్ ఇస్తున్నామని, కరెంటు తీగలు పట్టుకుంటే తెలుస్తుందని మంత్రి కెటిఆర్ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రిగా ఇదేనా మీ బాధ్యత అని నిలదీశారు. 24 గంటలు ఎక్కడ సరఫరా చేస్తున్నారో సబ్ స్టేషన్ల వారీగా శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. విద్యుత్ అధికారుల డైరీ ఆవిష్కరణ సభలో సిఎండి ప్రభాకర్ రావు మాట్లాడుతూ 24 గంటలు సింగిల్ ఫేస్ ఇస్తున్నామని చెబితే వ్యవసాయానికి 24 గంటలు 3 ఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పిన గవర్నర్ మాటలు సత్యదూరమని అన్నారు. శాసన మండలి సభ్యుల ప్రశ్నలకు చైర్మన్ అత్యుత్సాహంతో మంత్రిలాగా సమాధానాలు చెప్పడంపై విస్మయం వ్యక్తం చేశారు. ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ కేవలం రూ.2870 కోట్ల నష్టాల్లో ఉంటే, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ రూ.7400 కోట్ల నష్టాల్లో ఉందన్నారు. ఏసిడి చార్జీలు ఎన్పీడిసిఎల్ లో మాత్రమే ఎలా వసూలు చేస్తారని, ఉత్తర తెలంగాణపై వివక్ష చూపుతున్నారని సిఎండి దృష్టికి తీసుకెళ్లామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాపై సిఎండితో మాట్లాడితే, విద్యుత్ కొనుగోలు చేయడంతో భారం పడుతుందని, అవసరమైనప్పుడు సరఫరా చేస్తామని, 3 ఫేజ్ నియంత్రణ చేస్తున్నామని వివరించాలని చెప్పారు. ఫిబ్రవరిలో విద్యుత్ బిల్లుల నుండి ఎసిడి చార్జీలు తొలగించిన బిల్లులు జీవన్‌రెడ్డి విలేకరుల చూపెట్టారు. వాస్తవ దృక్పథంతో ఆలోచించి విద్యుత్ వేళలు ప్రకటించాలని, ఎసిడి చార్జీలు రద్దు చేయాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేపడితే ఎస్‌ఈ 13 గంటలు ఇస్తామని చెప్పినా ఆదివారం ఉదయం 11.15 గంటల వరకు విద్యుత్ ఇవ్వలేదని, ఏసిడి తన పరిధిలో లేదని చెప్పారని గుర్తు చేశారు.

# ధోనీకి వీరాభిమాని ముషార్రఫ్!

**పాక్‌లో భారత్ పర్యటన సందర్భంగా**

**ధోనీని కలిసేందుకు హెలికాప్టర్‌లో వచ్చారు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషార్రఫ్ ఆదివారం దుబాయ్‌లో మరణించిన విషయం తెలిసిందే. ముషార్రఫ్ కార్గిల్ యుద్ధానికి కారకుడు గానూ, పాక్‌లో నియంతగానూ, కరుడుగట్టిన భారత్ వ్యతిరేకుడుగానూ ముద్రపడినా ఒక విషయంలో మాత్రం భారత్‌తో సత్సంబంధాలు కోరుకున్నాడు. ఇది క్రికెట్ కావడం విశేషం. ముషార్రఫ్ పాక్ అధ్యక్షుడుగా వున్న సమయంలో భారత జట్టు పాక్‌లో పర్యటించింది. అప్పట్లో ఎంఎస్ ధోనీ ఓ సంచలనం. ధోని ఆటను ఆస్వాదించేందుకు మైదానంలో వేలాది మంది వచ్చేవారు. వన్‌డే మ్యాచ్ అయినా టెస్ట్‌మ్యాచ్ అయినా ధోని తనదైన శైలిలో ధనాధన్ ఆటతో అందరినీ అలరించేవాడు. జులపాలతో మైదానంలో ధోని వచ్చాడంటే మైదానంలో అభిమానులు ఈలలు వేస్తూ సందడి చేసేవారు. ముషార్రఫ్ జమానాలో భారత జట్టు పాక్‌లో పర్యటించగా.. ఆ సమయంలో ధోనీ ఆటను చూసేందుకు పాక్ అధ్యక్షుడుగావున్న ఆయన ప్రత్యేక హెలికాప్టర్‌లో కరాచి మైదానం వద్దకు వచ్చారు. ధోని ఆటను స్వయంగా తిలకించి ముగ్ధుడయ్యారు. అనంతరం ధోనితో ముషార్రఫ్ ప్రత్యేకంగా ఫొటో కూడా దిగారు. ధోని జులపాలను చూసి ముచ్చటపడిన ముషార్రఫ్.. 'నీవు ఈ జుట్టును ఇలాగే ఉంచుకోవాలి.. ఎవరికోసమో.. తొలగించరాదు.. నీ ఆటతోపాటు స్టైల్ కూడా నాకు నచ్చింది' అని ప్రశంసలు కురిపించారు. ఈ మ్యాచ్‌తోపాటు సీరిస్ కూడా పాకిస్తాన్ ఓడిపోయినా ముషార్రఫ్ బాధ పడలేదు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ధోనికి ముషార్రఫ్ స్వయంగా అందజేశారు. అనంతరం భారత ఆటగాళ్లతో కలిసి ముషార్రఫ్ విందు ఆరగించారు. ఈ సందర్భంగా భారత ఆటగాళ్లతో ఆయన ఫొటోలు దిగారు. పాక్ అధ్యక్షుడు క్రికెట్ మైదానంలో కొన్ని గంటలపాటు గడపడం, భారత జట్టుతో విందు ఆరగించడం అప్పట్లో పాక్‌తోపాటు భారత్‌లోనూ సంచ లనం రేపింది. మొత్తంమీద భారత్ పట్ల విద్వేషం పెంచుకున్న ముషార్రఫ్ భారత క్రికెట్ జట్టుపై ముఖ్యంగా ధోనీపై మాత్రం ప్రేమను చాటుకున్నాడు.




## ముంబయి ఇండియన్స్ మెంటార్‌గా దిగ్గజ మాజీ పేసర్ ఝులన్‌గోస్వామి

**ముంబయి:** టీమిండియా దిగ్గజబౌలర్ భారత మహిళల క్రికెట్‌జట్టు మాజీ పేసర్ ఝులన్‌గోస్వామి మహిళల ఐపిఎల్‌లో కాలుమోపుతోంది. క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లనుంచి తప్పుకున్న ఝులన్ వుమన్‌ప్రీమియర్‌లీగ్‌లోముంబయి ఫ్రాంచైజీ మెంటార్‌గా బౌలింగ్‌కోచ్‌గా నియమితురాలయింది. ఫ్రాంచైజీ యాజమాన్యం ఆదివారం అధికారికంగా వెల్లడించింది. ఝులన్‌తోపాటు మరో ముగ్గురుని కూడా కోచింగ్ ఇతరత్రా సిబ్బందిలో చేర్చుకుంది. చార్లెట్ ఎడ్వర్డ్స్‌ను హెడ్‌కోచ్‌గా నియమించింది. భారతజట్టు మాజీ ఆల్‌రౌండర్ దేవిక పల్షికార్‌ను బ్యాటింగ్‌కోచ్‌గాను, మహిళల క్రికెట్‌జట్టు మాజీ మేనేజర్‌తృప్తి భట్టాచార్యను టీమ్‌మేనేజర్‌గా నియమించుకుంది. ఫ్రాంచైజీ యజమాని నీతా అంబాని మాట్లాడుతూ ముంబయి ఇండియన్స్ వమిళల టీమ్ ఛార్లెట్‌నేతృత్వంలోను, ఝులన్ మెంటార్‌గాను దేవిక బ్యాటింగ్ గైడ్‌లైన్స్ ఫాలో అవుతూ తమ పురుషుల టీమ్ లెగసీని కొనసాగిస్తుందని తెలిపారు. 43ఏళ్ల ఛార్లెట్ ఎడ్వర్డ్స్ ఇంగ్లండ్ మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్‌గా రెండుదశాబ్దాలు కొనసాగింది. రిటైర్మెంట్ తర్వాత ఆమె ఇంగ్లండ్, ఆస్ట్రేలియా దేశాల్లో పలుజట్లకు కోచ్‌గా వ్యవహరించారు. 2022లో ఐసిసి హాల్‌ఆఫ్‌ఫేమర్‌గా ఎంపికైన ఎడ్వర్డ్ వమిళల బిగ్‌బాష్‌లీగ్, ది హండ్రెడ్ లీగ్‌ల్లో జట్లకు కోచ్‌గా కూడా పనిచేసారు. ఝులన్‌గోస్వామిపరంగా అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో అత్యధిక వికెట్ల ఘనత ఆమెపేరిట ఉంది. మూడు పార్మాట్లలోకలిపి ఆమె ఖాతాలో 350కిపైగా వికెట్లున్నాయి. గత ఏడాది ఇంగ్లండ్‌సిరీస్ తర్వాత ఝులన్ ఆటకు వీడ్కోలుచెప్పింది.

## టెస్టుప్రారంభానికి ముందే ఆసీస్‌కు వరుస షాకులు!



**నాగ్‌పూర్:** భారత్‌తో టెస్టుప్రారంబానికి ముందు ఆస్ట్రేలియాకు ఎదురుదెబ్బ తగిలింది. పేసర్‌జోష్ హేజిల్‌వుడ్ మొదటిరెండు టెస్టులకు దూరం అయ్యే అవకాశం ఉంది. గతనెలలో సిడ్నీ టెస్టులో బౌలింగ్‌చేస్తుండగా ఆతడి ఎడమకాలికి గాయమైంది. ఆ గాయంనుంచి ఆతడు ఇంకా కోలుకోలేదు. బెంగళూరు శివార్లలోని ఆలూరులో ఆసీస్ ఆటగాళ్ల ప్రాక్టీస్ సెషన్‌లో ఉండగా హేజిల్‌వుడ్‌తన టీమ్‌మేట్స్‌కు సహకరించాడేకానీ ప్రాక్టీస్ సెషన్‌లో చురుకుగా లేడు. దీనితో నాగ్‌పూర్‌లో జరిగే తొలిటెస్టుకు హేజిల్‌వుడ్ దూరం అవుతాడని అంచనా. అదేజరిగితే స్కాట్‌బోలాండ్‌కు తొలి ఓవర్సీస్ టెస్టు ఆడే ఛాన్స్ వస్తుంది. ఢిల్లీ వేదికగాజరిగే రెండో టెస్టులోనూ హేజిల్‌వుడ్ ఆడటం అనుమానంగానే ఉంది. బోర్డర్ గావస్కర్‌ట్రోఫీ తొలిటెస్టుకు ఇప్పటికే మిచెల్‌స్టార్క్ దూరం అయ్యాడు. ప్రధానపేసర్లు ఇద్దరు లేకుండానే ఆసీస్ తొలిటెస్టులో బరిలోకి దిగుతోంది. ఆల్‌రౌండర్ కేమరాన్‌కూడా తొలిటెస్టు ఆడే అవకాశాలు కనిపించడంలేదు. గాయాలకారణంగా హేజిల్‌వుడ్ గడచిన రెండేళ్లలో నాలుగు టెస్టులు మాత్రమే ఆడాడు. ఏసిరీస్‌లోనూ ఒక్కమ్యాచ్‌కు మించి ఆడలేదు. పెర్త్‌వేదికగా వెస్టిండీస్ మ్యాచ్‌లోకూడా హేజిల్‌వుడ్ ఆ తర్వాత సైడ్ నొప్పికారణంగా మూడు మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. సిడ్నీవేదికగా దక్షిణాఫ్రికాతోజరిగిన టెస్టులో ఆడినా వర్షం కారణంగా ఆటంకం కలిగింది. ఆయినా ఆటెస్టులో హేజిల్‌వుడ్ గాయపడ్డాడు.

## వినోద్‌కాంబ్లీపై భార్య ఫిర్యాదు

### పోలీసులు కేసు నమోదు




**ముంబయి:** సచిన్ బాల్యమిత్రుడు, టీమిండియా మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీపై కేసు నమోదుఅయింది. ఆయన భార్య ఆండ్రియా హెవిట్ ఫార్యదుమేరకు బాంద్రాపోలీసు స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్ రిజిస్టరుచేసారు. కాంబ్లీ మద్యం సేవించి తనను బూతులు తిట్టాడని, కొట్టాడని ఆండ్రియా తన ఫిర్యాదులో పేర్కొంది. ఆమె ఫిర్యాదుమేరకు ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన పోలీసులు కాంబ్లీని మాత్రం అరెస్టుచేయలేదు. మాజీ క్రికెటర్‌కు నోటీసులు పంపించినపోలీసులు ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డుచేయనున్నారు. బాంద్రాలోని ఇంట్లో కాంబ్లీ ఆండ్రియా దంపతులమధ్య గొడవకాగా వంటగిన్నె హ్యాండిల్‌ను కాంబ్లీ తనమీదకు విసిరాడని, తన తలకు బలమైన గాయం అయిందని ఆండ్రియా ఆరోపించింది. ఆదివారం ఉదయం వినోద్ కాంబ్లీ ఇంటికి వెళ్లిన పోలీసులు సిఆర్‌పిసి 41 ఎ సెక్షన్ కింద నోటీసులు ఇచ్చారు. స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు పోలీసుల ముందుకురావాలని నోటీసులో వెల్లడించారు. వినోద్‌కాంబ్లీచేసిన దాడిలో ఆండ్రియా గాయపడిందని పోలీసులు ప్రకటించారు. చెడు అలవాట్లకు బానిసగా మారిన కాంబ్లీ చివరకు బిసిసిఐ ఇచ్చే పెన్షన్ మీదే కుటుంబాన్ని నడపాల్సివచ్చింది. కోచ్‌గా పనిచేయడానికి సిద్ధపడిన కాంబ్లీకి అవకాశాలు కనించలేదు. పరిస్థితులు మారడంతో భార్యతో గొడవపడిన కారణంగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాల్సివస్తోంది.



## స్లిప్స్ ఫీల్డింగ్‌పైనే టీమ్‌ఫోకస్

### -కోచ్ రాహుల్ ద్రావిడ్

**ముంబయి:** ఆస్ట్రేలియాతో టెస్టుసిరీస్‌కోసం భారత్‌జట్టు పటిష్టం అవుతోంది. విసిఎ మైదానానికి చేరుకున్న టీమ్ ప్రాక్టీస్ ప్రారంభించింది. టీమిండియా హెడ్‌కోచ్‌రాహుల్ ద్రావిడ్ తమ ప్రాక్టీస్ విధానాలు వివరించాడు. తాము ముఖ్యంగా ఫీల్డింగ్‌పై ఫోకస్‌పెట్టామన్నాడు. స్లిప్స్‌లో పీల్డింగ్ క్యాచ్‌లు ప్రాక్టీస్‌చేస్తున్నట్లు తెలిపాడు. కొంతకాలంగా భారత్‌ను ఫీల్డింగ్ ఆందోళన కలిగిస్తోంది. టెస్టుల్లో అయితే స్లిప్స్‌లో ఫీల్డింగ్ అంతగా లేదు. దీనిపై పలువురుమాజీలు కూడా విస్తుపోయే వ్యాఖ్యలుచేసారు. స్లిప్స్‌లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న ద్రావిడ్‌కిందప్రాక్టీస్‌చేస్తూ భారత ఆటగాళ్ల ఇలా స్లిప్స్‌లో ఫెయిలవడం ఏమాత్రం బాగోలేదన్నారు. ఈనేపథ్యంలోనే ఇపుడు భారత్‌జట్టు ఫీల్డింగ్‌పై ఫోకస్‌పెట్టింది. తొలిటెస్టుమ్యాచ్‌కు ముందు భారత జట్టులో స్లిప్స్ ఫీల్డింగ్ విభాగాన్ని బలోపేతంచేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ద్రావిడ్ తెలిపాడు. అందరూ మంచి షేప్‌లో ఉన్నారని, టెస్టుటీమ్ అంతా ఒకచోటకు చేరుకోడం చాలా బాగుందని, ఎక్కువగా పరిమిత ఓవర్ల క్రికెట్‌మాత్రమే ఆడామని ద్రవిడ్ చెప్పాడు. కొంతమంది తమ ఆటతీరును మార్చుకోవాల్సి ఉందని దీనికోసం నెట్స్‌లోప్రాక్టీస్ మరింతచేయాలని ఇక్కడి పిచ్‌లు కూడా చాలా బాగున్నట్లు ద్రవిడ్ వివరించాడు. విదర్భ క్రికెట్ అసోసియేషన్‌స్టేడియంలోప్రాక్టీస్‌చేస్తోంది. విసిఎ జంథా స్టేడియంలో గురువారమే భారత్‌ఆస్ట్రేలియా మధ్య తొలిటెస్టు మొదలవుతుంది. ఆటలో ఫీల్డింగ్ కూడా చాలా ముఖ్యంకావడంతోముందు ఆవిభాగంపై దృష్టిసారించారు.

## ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు

### పాక్ మంత్రికి చుక్కలు చూపించిన ఇఫ్తికార్

**కరాచి:** పాకిస్థాన్ క్రీడా మంత్రి వాహబ్‌రియాజ్‌కు అదేదేశానికి చెందిన అంతర్జాతీయ ప్లేయర్ ఇఫ్తికార్ అహ్మద్‌చుక్కలుచూపించాడు. పాకిస్థాన్ సూపర్‌లీగ్ 2023 సీజన్ ప్రారంబానికిముందుజరిగిన ఓ ఎగ్జిబిషన్‌మ్యాచ్‌లో వాహబ్‌రియాజ్‌బౌలింగ్‌లో ఇఫ్తికార్




వరుసగా ఆరుబంతుల్లో ఆరు సిక్సర్లు బాదేశాడు. క్వెట్టా గ్లాడియేటర్స్ తరపునన ఆడిన ఇఫిఇకార్ 50 బంతుల్లో 94 నాటౌట్‌గా నిలిచాడు. పెషావర్ జల్మీ తరపున ఆడిన వహబ్ రియాజ్‌పై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడ్డాడు. దీనితో ఇఫ్తికార్‌ప్రాతినిధ్యం వహించిన క్వెట్టా గ్లాడియేటర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 184 పరుగులుచేసింది. అర్ధసెంచరీపూర్తి చేసేందుకు 42 బంతులు తీసుకున్న ఇఫ్తికార్ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో 36 పరుగులు తీసి 94 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఇఫ్తికార్ సిక్సర్ల సునామికి సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఈ విడియోపై పాక్‌క్రికెట్ ఫ్యాన్స్‌తోపాటు ఆ జట్టు క్రికెటర్ సాదాబ్‌ఖాన్ కూడా ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. మా చిన్న అన్న ఇఫ్తికార్ క్రీడామంత్రి అని కూడా చూడకుండా ఉతికి ఆరేసాడు. మినిష్టరు కూడా తిరిగి పుంజుకుంటాడు అంటూ ట్వీట్‌చేసాడు. వాహబ్‌రియాజ్ ఇటీవలే పాకిస్థాన్‌లోని పంజాబ్‌ప్రావిన్స్‌కు క్రీడామంత్రిగా నియమితులయ్యారు. ఆయన బంగ్లాప్రీమియర్‌లీగ్‌లో ఆడుతుండగానే పాక్‌ప్రభుత్వంప్రకటించింది.



## దుబాయ్‌కేపిటల్స్ కెప్టెన్‌గా యూసుఫ్ పఠాన్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ టి20 లీగ్‌లో దుబాయి క్యాపిటల్స్ తన కీలకనిర్ణయం ప్రకటించింది. తమ జట్టు కెప్టెన్సీ బాధ్యతలనుంచి వెస్టిండీస్ స్టార్ ఆటగాడు రోవ్‌మాన్ పావెల్‌ను తప్పించింది. ఆతడిస్థానంలో టీమిండియా మాజీ ఆటగాడు యూసుఫ్ పఠాన్‌ను తమ జట్టు కొత్తకెప్టెన్‌గా ప్రకటించింది. దుబాయ్ కేపిటల్స్ మేనేజ్‌మెంట్ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో ఈ సమాచారం ప్రకటించింది. ఇంటర్నేషనల్ టి20లీగ్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దుబాయ్‌కేపిటల్స్‌కు యూసుఫ్ పఠాన్ సారథ్యం వహించనున్నాడు. కేపిటల్స్ ఆదివారం తమ చివరిలీగ్‌మ్యాచ్‌లో ముంబయి ఎమిరేట్స్‌తో తలపడుతోంది. ప్రస్తుతంపాయింట్లపట్టికలో ఐదోస్థానంలో ఉన్నట్లు దుబాయ్ కేపిటల్స్ ప్రకటించింది. ఈ టోర్నీలో రోవ్‌మాన్ పావెల్ అద్భుత వ్యక్తిగత ప్రదర్శనలతోపాటు జట్టును కూడా విజయపథంలో నడిపించాడు. అయినాకూడా పావెల్‌ను జట్టుపగ్గాల నుంచి దుబాయ్ మేనేజ్‌మెంట్ ఎందుకు తప్పించిందో వెల్లడించలేదు. ఇక యూసుఫ్ పఠాన్ విషయానికి వస్తే ఈ టోర్నీలో 8 మ్యాచ్ ఆడిన పఠాన్‌కేవలం 56 పరుగులుమాత్రమేచేసాడు.

## యుపిఐ లావాదేవీలు ఆల్‌టైమ్ రికార్డ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** ఐటి సేవల విభాగంలో భారత్ ముందంజలో ఉంది. టెక్నాలజీ వినియోగంలోనూ దూసుకుపోతోంది. జియో ఎంట్రీతో సామాన్యుడికి కూడా డిజిటల్ సేవలు




అరచేతిలోకి వచ్చేశాయి. ఐదేళ్ల క్రితంతో పోలిస్తే పేమెంట్స్ విధానంలో విపరీతమైన మార్పులు వచ్చాయి. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) ప్రవేశంతో చెల్లింపుల దిశ మారి పోయింది. ఎంతగా అంటే 2021-22లో దేశంలో జరిగిన అన్ని డిజిటల్ లావాదేవీల్లో సగానికిపైగా యుపిఐ ద్వారా చేసినవే అంటే అర్థం చేసుకోవచ్చు. తీరా ఈ విధానాన్ని ప్రవేశపెట్టింది కేవలం 6యేళ్ల క్రితమే కావడం విశేషం. ఈ సారి బడ్జెట్ ముందు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేను గమనిస్తే, భారతీయుల జీవితాల్లోకి యుపిఎ ఎంతగా చొచ్చుకుపోయిందో తెలుస్తోంది. 2019లో మొత్తం 3వేల కోట్ల డిజిటల్ లావాదేవీలు జరగ్గా, యుపిఐ వాటా 17శాతం. కానీ 2022లో జరిగిన దాదాపు 9వేల కోట్ల డిజిటల్ చెల్లింపుల్లో యుపిఐ వాటా ఏకంగా 52శాతం. అంటే 126 లక్షల కోట్ల రూపాయల ట్రాన్సాక్షన్స్ ఈ పద్ధతి ద్వారా జరిగాయన్న మాట. 2019-2022 మధ్యకాలంలో జరిగిన లావాదేవీల్లో 115 శాతం పెరుగుదల నమోదైంది. ట్రాన్సాక్షన్స్ విలువ 121 శాతం పెరిగింది. డిసెంబరు 2022లో అత్యధికంగా 782 కోట్ల లావాదేవీలతో, 12.8 లక్షల కోట్ల విలువైన నగదు బదలీలు జరిగినట్లు సర్వే వెల్లడించింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలల్లోనే దాదాపు 3వేల కోట్ల లావాదేవీలు జరిగి నట్లు తెలిపింది. వీటి విలువ 21.7లక్షల కోట్ల కంటే ఎక్కువని పేర్కొంది. గతేడాది చివరి నాటికి 380 కంటే ఎక్కువ బ్యాంకులు యుపిఐలో భాగం కాగా, ఐదేళ్ల క్రితం కేవలం 35 మాత్రమే ఉన్నాయంది. ఈవై సర్వే ప్రకారం, 87 శాతం ఫిన్‌టెక్ స్వీకరణ రేటుతో భారత్ ముందంజలో ఉంది. ప్రపంచ సగటు 64తో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. ప్రభుతనం, ఆర్‌బిఐ తీసుకుంటున్న చర్యలే ఇందుకు కారణమని తెలుస్తోంది. రిటైల్ ఫ్లాట్‌ఫారంలు, ఇ-కామర్స్ లావాదేవీలతో సహా సెక్యూరిటీలలో చెల్లింపులకు యుపిఐను అనుమతిస్తున్నారు. పది దేశాలకు చెందిన ఎన్‌ఆర్‌ఐలు కూడా మొబైల్ నంబర్ లేకుండా యుపిఐ వినియోగించు కోవచ్చని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తాజాగా ప్రకటించింది.

## ఆ 3 బ్యాంకుల నుంచే అదానీకి రూ.40వేల కోట్లు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సంస్థలపై అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఇచ్చిన నివేదిక సంచలనం రేపుతున్న విషయం విదితమే. అవకతవకలు జరిగా యన్న నివేదికతో అదానీ గ్రూప్ సంస్థల షేర్లు భారీగా పతనమై గౌతమ్ అదానీ సంపద లక్షల కోట్లు కరిగి పోయింది. ప్రపంచ కుబేరుల జాబితాలోనూ పడిపోయారు. ఈ క్రమం లో అదానీ గ్రూప్ సంస్థలకు దేశీయ బ్యాంకులు ఇచ్చిన రుణాలు, పెట్టుబ డులపై చర్చ జరుగుతోంది. వేల కోట్లు నష్టపోయే ప్రమాదం ఉందన్న వార్తల నేపథ్యంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రంగంలోకి దిగింది. ఈ మేరకు ఓ ప్రకటన చేసింది. అదానీ గ్రూప్‌లోని వివిధ సంస్థలకు దేశంలోని మూడు పెద్దబ్యాంకులు కలిపి మొత్తం రూ.40వేల కోట్లు రుణాలు అందించినట్లు వెల్లడించింది. అయితే అదానీ సంక్షోభంతో సమస్య తలెత్తుతుందని అటు బ్యాంకులు, ఇటు ఆర్‌బిఐ ఎలాంటి ఆందోళన చెందక పోవడం విశేషం. అదానీ గ్రూప్ కంపెనీలకు మూడు అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులు వాటి రుణాల్లో మొత్తం 0.8 శాతం అందించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. దేశీయ అతిపెద్ద లెండర్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒక్కటే అదానీ గ్రూప్ సంస్థలకు రూ.27 వేల కోట్లు ఇచ్చినట్లు వెల్లడించింది. అలాగే బ్యాంకు ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంకు వరుసగా రూ.5,380 కోట్లు, రూ.7వేల కోట్లు అందించాయి. అయితే



ఎస్‌బిఐ, పిఎన్‌బిలు అదానీ గ్రూప్‌కు తమ ఎక్స్‌పోజర్‌ను స్పష్టంగా చెప్పగా, బ్యాంకు ఆఫ్ బరోడా దానిని వెల్లడించడానికి నిరాకరించింది. అయితే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుమతించిన గ్రూప్ ఎక్స్‌పోజర్‌లో ఇది నాలుగవదిగా పేర్కొంది.

## వాణిజ్యం

## ట్విట్టర్ బ్లూటిక్ సబ్‌స్క్రైబర్లకు ఆదాయం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 5:** ట్విట్టర్ తన బ్లూటిక్ చందాదారులకు సంతోషకర విషయం చెప్పింది. ట్విట్టర్ బ్లూ టిక్ సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వారి పేజీల నుంచి వచ్చే ప్రకటనల ఆదాయంలో వారికి కూడా కొంత పంచనుంది. ఈ విషయాన్ని ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ ప్రకటించారు. ట్విట్టర్ క్రియేటర్లకు ఆదాయాన్ని పెంచడం కోసం మస్క్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. “నేటి నుంచి ట్విట్టర్ ప్రకటనల రూపంలో వచ్చే ఆదాయాన్ని క్రియేటర్లకు, వారి రిప్లయ్ థ్రెడ్స్‌లో ప్రదర్శితమయ్యే ప్రకటనల రూపంలో పంచనున్నాం. దీనికి అర్హత పొందాలంటే సంబంధిత ట్విట్టర్ యూజర్ తప్పనిసరిగా బ్లూటిక్ వెరిఫైడ్ అయి ఉండాలి” అని మస్క్ ట్వీట్ చేశారు. ట్విట్టర్ బ్లూటిక్ అన్నది చెలినంపుల సేవ. ఈ పెయిడ్ చందా దారులకు 60 నిమిషాల దీర్ఘ నిడివి విడియోలు అప్‌లోడ్ చేసుకోవడంతో పాటు అధిక రిజల్యూషన్ ఫోటోలు, 2జిబి సైజ్ ఉన్న ఫైల్స్‌ను అప్ లోడ్ చేసుకునేందుకు అనుమతి ఉంటుంది. ట్విట్టర్ తాజా నిర్ణయాన్ని సానుకూల చర్యగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నిర్ణయం కేవలం ట్విట్టర్ క్రియేటర్లకే కాకుండా ప్లాట్ ఫామ్‌కు కూడా లాభిస్తుందని భావిస్తున్నారు. ఆదాయం పంచడం వల్ల మరింత మంది క్రియేటర్లు




ట్విట్టర్ ప్లాట్‌ఫామ్‌కు ఆకర్షితులు అవుతారని చెబుతున్నారు.

## గ్రాట్యుటీ పొందాలంటే అయిదేళ్లు పనిచేయాల్సిందే!

**ముంబై, ఫిబ్రవరి 5:** పది మంది కన్నా ఎక్కువ ఉద్యోగులు ఉన్న ప్రైవేట్ కంపెనీలో పని చేసే ఉద్యోగి, ఐదేళ్లపాటు నిరంతరం సేవలు అందించిన తర్వాత గ్రాట్యుటీ ప్రయోజనాలను క్లెయిమ్ చేసుకోవచ్చని గ్రాట్యుటీ చెల్లింపుల చట్టం 1972 చెబుతోంది. అంటే ఒక ఉద్యోగి ప్రభుత్వ లేదా ప్రైవేట్ రంగంలో అయిదేళ్ల కంటే ఎక్కువ కాలం పనిచేస్తే, అటువంటి పరిస్థితిలో అతను గ్రాట్యుటీ ప్రయోజనం పొందే అవకాశం ఉంటుంది. ఈ మొత్తాన్ని ఉద్యోగి పదవీ విరమణ లేదా ఉద్యోగాన్ని విడిచిపెట్టినప్పుడు తీసుకోవచ్చు. గ్రాట్యుటీ చట్టం 1972 ప్రకారం ఒక వ్యక్తి ఒక కంపెనీలో అయిదేళ్లు నిరంతరాయంగా పని చేయకుంటే గ్రాట్యుటీ పొందలేరు. అయితే 5 సంవత్సరాల వ్యవధిని పూర్తి చేయకుండానే, ఉద్యోగి గ్రాట్యుటీ మొత్తాన్ని పొందవచ్చు. కానీ కొన్ని నియమాలు ఉన్నాయి. ఒక ఉద్యోగి ప్రమాదం కారణంగా మరణిస్తే అలాంటి పరిస్థితుల్లో గ్రాట్యుటీ మొత్తాన్ని పొందవచ్చు. అంతేకాకుండా ఒక ఉద్యోగి ప్రమాదంలో అంగవైకల్యం పాలై, మళ్లీ పని చేయలేక పోతే అతను గ్రాట్యుటీ మొత్తాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు. ఉద్యోగంలో చేరేటప్పుడు, కంపెనీ ప్రతి ఉద్యోగికి ఫారమ్ ఎఫ్ ఇస్తుంది. దీని తర్వాత మీరు గ్రాట్యుటీని క్లెయిమ్ చేసుకోవచ్చు. మరోవైపు ఫిక్స్‌డ్ టర్మ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఒక యేడాది సర్వీస్ అందించిన తర్వాత గ్రాట్యుటీ క్లెయిమ్ చేసుకునేలా కేంద్ర ప్రభుత్వం మార్పులు చేస్తోందని తెలిసింది. ఇదే నిజమైతే ప్రైవేట్ ఉద్యోగులు ఒక యేడాది సర్వీస్ పూర్తి కాగానే గ్రాట్యుటీని క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉంటుంది.




## అదానీని వణికిస్తున్న హిండెన్‌బర్గ్

**ముంబై, ఫిబ్రవరి 5:** ఆయన ప్రపంచ కుబేరుడు, ఆసియాలోనే రిచెస్ట్ పర్సన్ అదానీ అంటూ ప్రకటనలు వచ్చిన విషయం విదితమే. అయితే కాదు అతనిది సక్రమ సంపాదన కాదు అంతా అక్రమ సంపాదనే అంటూ ఓ రిపోర్ట్ బయటకొచ్చిన విషయం విదితమే. ఓ సంస్థ రెండేళ్లపాటు రీసెర్చ్ చేసి అదానీ అక్రమ ఆస్తులకు సంబంధించి రిపోర్టును బయటపెట్టింది. దీంతో అదానీ షేర్లు భారీగా పడిపోయాయి. దీంతో ఇప్పుడు ఆ సంస్థ, ఆ సంస్థను స్థాపించిన వ్యక్తి పేరు ప్రపంచవ్యాప్తంగా వినబడుతోంది. అదానీ గత 30యేళ్లుగా అనేక దేశాల్లో మనీలాండరింగ్‌కు పాల్పడుతూ సెల్ కంపెనీలను సృష్టించి తప్పుడు డాక్యుమెంట్లతో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ వచ్చాడంటూ హిడెన్‌బర్గ్ రీసెర్చ్ వివరాలతో పాటు బయటపెట్టింది. దీంతో ఒక్కసారిగా అదానీ షేర్లు భారీగా పడిపోయాయి. భారీగా నష్టం వాటిల్లింది. దీంతో హిడెన్‌బర్గ్ రిపోర్టు పేరు ప్రపంచవ్యాప్తంగా వినబడుతోంది. అంతేకాకుండా, తప్పుడు పత్రాలు సృష్టించి ఇన్వెస్టర్లను మోసం చేసి షేర్ విలువను పెంచుకునే లిస్టెడ్ కంపెనీలకు హిడెన్‌బర్గ్ రిపోర్ట్ అనేది ఒక డెత్ వారెంట్ లాగా మారింది. అమెరికాలోని న్యూయార్క్‌కు చెందిన నాదర్ అండెర్ సన్ అనే 37 యేళ్ల వ్యక్తి హిడెన్‌బర్గ్‌ను స్టార్ట్ చేశాడు. స్టాక్ మార్కెట్లో జరిగే మోసాలను బయటపెట్టి ఇన్వెస్టర్లను కాపాడడమే ఈ హిడెన్‌బర్గ్ లక్ష్యం. నికోలా, క్లోవర్ హెల్త్, కండి, లార్డ్ స్టాన్ మోటార్స్, టెక్నో గ్లాస్ కంపెనీల మోసాలను కూడా బయటపెట్టి ఇన్వెస్టర్లను కాపాడింది ఈ హిడెన్ బర్గ్. అదానీ గ్రూప్‌పైన కూడా ఈ హిడెన్‌బర్గ్ రీసెర్చ్ చేసింది. మొత్తం రెండేళ్లపాటు రీసెర్చ్ ఆధారాలతో సహా మొత్తం 106 పేజీల రిపోర్ట్‌ను జనవరి 24న బయటపెట్టింది. దీంతో అదానీ గ్రూప్ షేర్లు క్షీణిస్తూ వస్తున్నాయి. కేవలం 3 రోజుల్లోనే అదానీ గ్రూప్ షేర్లు రూ.5 లక్షల కోట్లు నష్టపోయాయి. దీంతో హిడెన్‌బర్గ్ పేరు, దానిని స్థాపించిన నాదన్ పేరు కూడా ప్రపంచ వ్యాప్తంగా వినబడుతోంది. నాదర్ అండెర్ సన్ కనెక్టికట్ యూనివర్సిటీ నుంచి ఇంటర్నేషనల్ బిజినెస్‌లో చదివాడు. ఫాక్ట్ సెట్ రీసెర్చ్ సంస్థలో అండెర్ పనిచేశారు. నాదర్ అండెర్ సన్ అంబులెన్స్ డ్రైవర్‌గా కూడా పనిచేశాడు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.